A-660351

Vol. I

Book No. (1)

9th July, 1982

Friday

18 Ashadh, 1904 SE

# THE ANDHRA PRADESH
# Legislature Assembly Debates
## OFFICIAL REPORT

PAGES

CONTENTS


| | | |
|---|---|---|
| 1. | Oral Answers to Questions | ... 1 |
| 2. | Short Notice Questions and Answers | ... 23 |
| 3. | Condolence Motion : | ... 26 |
| | Re : Sri M. Habibulla, Former M.L.A. | ... 26 |
| 4. | Announcements : | ... 26 |
| | Re : 1) Resignation of Dr. M. Chenna Reddy and | ... 26 |
| | Sri N. Bhaskara Rao | ... 27 |
| | 2) Panel of Chairmen | ... 27 |
| 5. | Notice for Adjournment motion : Grabbing of Land in | ... 27 |
| | Hyderabad city (consent refused) | ... 27 |
| 6. | Calling attention matters : | ... 47 |
| | 1) Indiscriminate police firing at Garbham Village in Srikakulam District on 1.7.1982. | ... 47 |
| | 2) Non-release of sufficient water to ayacut canals for the functioning of the Vijayawada Thermal Station. | ... 54 |
| 7. | Point of Order : | ... 63 |
| | Re : Placing of Ordinance on the Table | ... 63 |
| 8. | Papers Laid on the Table | ... 69 |
| 9. | Government Bill : | |
| | The Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1982. | ... 70 |
| 10. | Business of the House. | ... 70 |
| 11. | Non-Official Resolution . | ... 72 |
| | Re : Streamlining the Police machinery to meet the objectives of Welfare State. | ... 92 |

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | |
| Deputy Speaker | : | Sri A. Eswara Reddv |
| Panel of Chairmen | : | 1. Smt. D Indira<br>2. Sri D. K. Samarasimha Reddy<br>3. Sri B. Niranjana Rao<br>4. Sri V. Sobhanadreswara Rao<br>5. Sri K. Govinda Rao<br>6. Sri C. N. Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Reddy |
| Joint Secretary | : | Sri D. L. Narasimham |
| Deputy Secretary | : | Sri M. Ramanadha Sastry |
| Assistant Secretaries | : | 1. Sri S. Purnananda Sastry<br>2. Sri M. Viswanatham<br>3. Sri J. V. Ramana Murthy<br>4. Sri P. Bashaiah<br>5. Sri A.V.G. Krishna Murthy<br>6. Sri M. V. Hanumantha Rao<br>7. Sri N. Pattabhirama Rao<br>8. Sri Habeeb Abdur Rahman |
| Chief Reporter | : | Smt. M. V. S. Jayalakshmi |

PRINTED AT : Mahalakshmi Sreenatha Forms and Systems Pvt. Ltd.
Kachiguda, Hyderabad.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

First Day of the Twelth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday The 9th July 1982

The House met at Three of the Clock in the Evening

(Mr. Deputy SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

### MISAPPROPRIATION OF LAKHS OF RUPEES BY EXECUTIVE ENGINEER K.C. CANAL DIVISION AT NANDYAL

1—

* 9081-Q.—Sarvasri M. Omkar, (Narsampet), A. Lakshmi-narayana, Miryalaguda) and Smt. M. Swarajyam (Thunghurthy) Will the Chief Minister be pleased to state :

(a) whether the Government received representation from Sri M. Omkar, MLA in the 1st week of January 1982, regarding the large scale misappropriation amounting to lakhs of rupees committed by the Executive Engieeer, K. C. Canal Division at Nandyal in Kurnool District: and

(b) If so, the action taken thereon?

* An astersik before the name Indicates confirmation by the Member.

1· He split up the sanctions and estimates of work to fit in within his powers.

ఆయన నెక్యూసరి జూరిన్‌డిక్షన్ క్రిందకు వచ్చేటట్లుగా, తనకుతానై కాంట్రాక్టులు యిచ్చేట్లుగా మొత్తం ఎస్టిమేటెడ్ వర్కుల్సను స్ప్లిటప్ చెయ్యడం? అది కూడా, లక్ష రూపాయలకు తక్కువగా వుండేట్లు— తన పవర్ లోపల వుండేట్లుగా స్ప్లిట్ చెయ్యటం జరిగింది. 2. నామినేషన్ పైన దాదాపు 16.47 లక్షల రూపాయలు ఎస్టిమేట్ వుంటే వర్క్సు నన్నింటికి జస్టిఫికేషన్ లేకుండా, అర్జెన్సీ లేకుండానే నామినేట్ చేసి యివ్వడం జరిగింది. అది ఒక తప్పుగా భావించడం జరిగింది. తరువాత, ఆయన యీ వర్క్సును యిచ్చేటప్పుడు ఎస్టిమేటెడ్ ఎమౌంటుకు మించి చాలా ఎక్సెసివ్ ఎస్టిమేట్సు వేయడం జరిగింది. ఆయన రు. 76.30 లక్షలు 54.50 లక్షలు ఖర్చు పెట్టవలసి వుండగా — ఖర్చు పెట్టటం జరిగింది, అట్లాగే 96.90 లక్షలు— 54.50 లక్షలు ఖర్చుపెట్టవలసి వుండగా — ఖర్చుపెట్టడం జరిగింది. ఆయన ప్రతీదీ కూడా ఇన్ యాంటిసిపేషన్ ఆఫ్ శాంక్షన్ ప్రొసీడ్ అవుతూవచ్చారు ఆలాగే, నాన్—అబ్జర్వెన్స్ ఆఫ్ గైడ్‌లైన్స్‌కూడా వుంది, జి.ఓ.ఎం.ఎస్ నం. 29 (రెవిన్యూ ( కౌట్! తే. 8.1.82న యిచ్చిన దానిలో చెప్పిన గైడ్‌లైన్సుకు భిన్నంగా వర్క్సు యివ్వడం జరిగింది. ఇవి గాక, మిగతా వర్క్సు విషయంలో కూడా ఆయన ఇర్రెగ్యులారిటీస్ కమిట్ చేశాడని జనరల్‌గా అబ్జర్వ్ చెయ్యడం జరిగింది. అందువలన 28.1.82న యీ చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ యిచ్చిన ప్రెలిమినరి రిపోర్టును ఆధారం చేసుకొని దీనిని యాంటి—కరప్షన్ బ్యూరోకు రిఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (ఉదయగిరి) సస్పెండ్ చేయబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మహాశయుని పేరు ఏమిటి ? ఆయన ఇంతకు ముందున్న స్థలాల్లో కూడా ఇటువంటి చర్యలకు పాల్పడిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

శ్రీ బి. వెంకట్రాం :— ఆయన పేరు కె. బి. మునిరెడ్డి. 27.1.1982 న ఆయనను సస్పెండ్ చేయడం జరిగింది. ఇంతకు మునుపు ఇలాంటి విషయాలలో సస్పెండ్ ఐనది లేనిది తక్షణ సమాచారం ఇక్కడలేదు.

శ్రీ గౌతులచ్చన్న (సోంపేట) ;— ఆయన తన అధికారాలను అధిగమించి చేస్తున్న ఈ చర్యలు అతనిపై అధికారులకు తెలియకుండానే, వారి దృష్టికి రాకుండానే, జరిగాయంటారా ? దృష్టిలో వచ్చిన సంగతి ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ బి. వెంకట్రాం .— ఆయన ఆయన విధి నిర్వహణలో ఉండే విషయాలకు సంబంధించి విచారణ జరుగుతోంది. జరిగింది. పై అధికారులు కాని క్రింది

అధికారులు కాని ఇందులో సంబంధం కలిగి ఉన్నారా అనే విషయం ఎ.సి.బి. ఇంక్వైరీ లో వివరంగా తెలుస్తుంది.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి (కల్వకుర్తి):— ఓంకార్ గారు జనవరి 1982లో రిప్రెజెంటేషను ఇచ్చారు. సస్పెన్షన్ జూనులో జరిగింది. రిప్రెజెంటేషను వల్ల జరుగ లేదు. ప్రశ్న వేసిన తరువాత సమాధానం ఇవ్వవలసి వచ్చినప్పుడు సస్పెండ్ చేసారు. ఇంత ఆలస్యం ఎందుకు జరిగింది ?

శ్రీ బి. వెంకట్రాం ;— రిప్రెజెంటేషను కంటె ముందే ఇంక్వైరీ చేయడం జరిగింది. బహుశః ఇంక్వైరీ చేస్తున్న సమయంలోనే ఓంకార్ గారికి సమాచారం అందిందేమో, ఏది ఏమైనప్పటికి, సస్పెన్షన్ చేయవలసిన సమయంలోనే చేయడం జరిగింది.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి ;— జూనులో సస్పెండ్ చేశారు. ప్రశ్న వేసిన తరువాత అన్నమాట. రిప్రజెంటేషను జనవరిలో ఇచ్చారు. అంతకుముందే ఇంక్వైరీ జరిపిస్తున్నాం అంటున్నారు. ఇటువంటి గ్రేట్ అఫెన్సెస్ చేసిన వ్యక్తిని ఎప్పుడో సస్పెండ్ చేయకుండా ఇటీవలనే ఎందుకు చేశారు ?

శ్రీ బి. వెంకట్రాం :— నేను జయపాల్‌రెడ్డికి గార్కి ఇంతకు ముందే సమాధానం చెప్పి ఉన్నాను. మరల జ్ఞాపకం చేస్తున్నాను. ఓంకార్‌గారి పిటిషను, లెటర్ 14.1.1982వ తేదీన ప్రిన్సిపాల్ సెక్రటరీ టు ది గవర్నమెంటుకు అందింది. చీఫ్ టెక్నికల్ ఎగ్జామినరు రిపోర్టు 22.12.81కే అందింది. 14.1.82. 22.12.81 వీటిలో ఏది ముందు, ఏది వెనుక అంటారో.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి ;— సస్పెన్షను ఎప్పుడు ?

శ్రీ బి. వెంకట్రాం ;— నన్ను కంప్లీట్ చేయనివ్వండి. అతనిపై ఆరో పణలు ఉన్నాయని ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత చీఫ్ టెక్నికల్ ఎగ్జామినరు విచారణచేసి రిపోర్టు పంపాలని చెప్పడం 14.1.82న ఓంకార్ గారి రిప్రెజెంటేషను వస్తుందని యాంటిసిపేషనుతో జరుగలేదు. ఆ రిపోర్టు 22.12.81 నాటికే వచ్చింది. ఓంకార్ గారు వ్రాసినందుకు సంతోషం కాని 23.12.82న సస్పెన్షన్ జరిగింది. అర్థమైనది కదా, సంతోషం.

శ్రీ ఎం. ఓంకార్ ;— బాగా అర్థమైనది. శాసన సభలో చర్చకు రాక ముందే సస్పెన్షనులో పెట్టి చల్లపరచడానికి చేశారు, ఫరవాలేదు. ఈయనపై విచారణ

జరుపుతున్న సమయంలో ఈయన లోపాలు బైటపెట్టిన సూపరింటెండింగ్ ఇంజనీరును క్షణాలమీద అక్కడ నుంచి మార్చిన మాట వాస్తవమేనా ? విచారణలో ఇంత ఆలస్యం జరిగిన తరువాత మాత్రమే ఈయనపై ఈ కొద్దిపాటి చర్య తీసుకున్నందుకు సంతోషమే కాని ఈయన చేసిన లక్షల దుర్వినియోగంతో పైన పలుకుబడి కలిగి ఉన్నత స్థానాలలో ఉన్న వారికి ఉన్న సంబంధాల దృష్ట్యా దీనిని రూపుమాపడానికి చేస్తున్న ప్రయత్నాలు ఏ విధంగా అరికట్టదలచుకున్నారు ?

శ్రీ బి. వెంకట్రాం ;- ఈయనపై ఆరోపణలు చేసిన సూపరింటెండింగు ఇంజనీరును నిమిషాలమీద బదిలి చేసారా లేదా అనే విషయం నా దగ్గర ఉండే సమాచారంలో లేదు. ఎందువల్లనంటే అది ప్రశ్నలో లేదు కనుక. ఈ విషయంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం క్లీన్స్ చేయడానికి నిర్దుష్టమైన చర్యలు తీసుకుంటున్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. అలాంటి ఇంజనీర్లు ఎవరైనా తప్పుచేస్తే, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే, వారిని క్షమించేఉద్దేశం ప్రభుత్వానికిలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఇలాంటిపద్దతిని నడచిన వారిపై చర్య తీసుకున్న విషయం గౌరవ సభ్యులకు తెలిసిన విషయమే. ఇందులో ఏ రకమైన అశ్రద్ధ ఉండదనే మాట సభ వారికి మనవి చేస్తున్నాను.

## ATTACK BY DACOITS ON THE PASSENGERS OF BUS ON CHITTOOR MADRAS BORDER

2—

*9002—Q.—Sri Ch. Vithal Reddy (Narasapur):—
Will the Cheif Minister be pleased to state :

(a) Whether it is a fact that dacoits armed with lethal weapons have attacked the passengers of a bus on a road on Chittor-Madras borders between 2.00 p.m, and 10.00 p.m. on 15-11-1981 and looted properties worth more than a lakh of rupees:

(b) If so; whether these decoits have been apprehended: and

(c) The steps to be taken in future to protect bus passengers from the attacks of decoits with lethal weapons?

శ్రీ బి. వెంకట్రాం ;-

(ఎ) అవునండీ, దొంగతనం కట్‌పాడి - చిత్తూరు రోడ్డుపై జరిగింది.

ఆ ప్రాంతం తమిళనాడు రాష్ట్రంలోని కటిపాడి పోలీసు స్టేషను పరిధిలో వుంది.

(బి) దొంగతనం తమిళనాడు రాష్ట్రంలో జరిగింది. బందిపోటు దొంగలను పట్టుకొనడానికి తమిళనాడు ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

(సి) బందిపోటు దొంగతనాలను నివారించటానికివీలుగా తమ పరిధిలోగల ప్రాంతంలో రోడ్డు గస్తీలను, బీట్లను ఎక్కువ చేయవలసిందిగా 17.11.1981 తేదీన జిల్లాలోని సర్కిలు ఇన్‌స్పెక్టర్లందరిని హెచ్చరించడం జరిగింది.

శ్రీ ఎస్. పి వెంకటేశ్వర చౌదరి :— (చిత్తూరు) ఇలాంటివే మరికొన్ని దొంగతనాలు ఇటీవల మన బోర్డర్లలో జరుగుతూ వస్తున్నాయి. దీనిపై చర్య తీసుకొనకపోతే చాలా కష్టం. చిత్తూరు నుంచి నెల్లూరు పోయే బోర్డరు రోడ్డు అడవి ప్రాంతం, కాంత ఘాట్ కూడా ఉంది. మన ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రాం :- మన ప్రభుత్వం తరపున పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. పెట్రోలింగ్ చాలా పటిష్టం చేయడం జరిగింది. మనం పోల్చి చూస్తే ఇటీవల బోర్డరు ప్రాంతంలో బందిపోటు దొంగతనాలు తగ్గాయని చెప్పవచ్చు. అయితే ఇంకా చేయవలసింది చాలా ఉంది. పోలీసు కానిస్టేబిల్సు సంఖ్య, ఇనస్పెక్టర్ల సంఖ్య పెంచి వీరందరు సరైన మోటివేషనుతో పని చేసేటట్లు చూడవలసి ఉంది. ప్రభుత్వం తప్పకుండా సరైన చర్య తీసుకుంటున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :— గట్టి చర్యలు తీసుకుంటున్నాం అంటున్నారు ముఖ్యమంత్రిగారు. రాజధాని నగరానికి దగ్గరలోనే 20 రోజుల క్రితం జరిగింది. మరునటి రోజున మేము విజయవాడ వెడుతుంటే బస్సులో సాయుధ పోలీసులు ఎక్కారు ఏమిటంటే నిన్నరాత్రి ఫలానా చోట దొంగతనం జరిగింది అన్నారు. రాజధాని నగరం ప్రక్కనే ఈ విధంగా జరుగుతుంటే ఏమనాలి, ప్రభుత్వ అసమర్థత తప్ప, ఇది షేమువుల్ విషయం కనుక ప్రభుత్వం ఇప్పటికైనా మాటలు కాక క్రియ ద్వారా పౌరులకు తగిన రక్షణ కల్పిస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం :- అక్కడ కూర్చున్నాడు కాబట్టి శోభనాద్రీశ్వరరావు అట్లా మాట్లాడక తప్పదు. జరగడములేదని ఎవ్వరూ అనడములేదు. కంపేరిటివ్‌గా తగ్గేటట్టుగా చేశామని గట్టిగా చెప్పగలను. ఇంకా తగిన శ్రద్ధ తీసుకొంటున్నామనే మాట చెప్పగలను. అయితే వారు ప్రభుత్వములోకి వస్తే తప్ప వారికి తృప్తి జరగదు. మేము ఎంత బాగా చేసినా వారికి బాగుగా కన్పించదు.

శ్రీ సి. హెచ్. విఠలరెడ్డి ;- ఆర్.టి.సి. బస్ మన రాష్ట్రానిది. తమిళ నాడు సరిహద్దులలో ఈ బందిపోటు దొంగతనము జరిగింది. 15.1.1981 నాడు జరిగింది. ఇప్పటికైనా ఆ బందిపోటు దొంగలను పట్టుకొనడము జరిగినదా అని ఆ ప్రభుత్వమును అడిగారా ? అసలు వారు ఆ బందిపోటు దొంగలను పట్టుకొనడం జరిగినదా లేదా ?

శ్రీ బి. వెంకట్రాం ;- తమిళనాడు గవర్నమెంటును అడగలేదని గౌరవ సభ్యులు అనుకొంటున్నారు. కాని, మేము అడుగుతున్నాము. వారు ఇప్పుడు చెబుతున్నారు కాబట్టి మరల రేపే అడుగుతాము.

శ్రీ సి. హెచ్. విఠలరెడ్డి ;- ఇప్పటికే అడిగితే సమాచారము తెలిసేది. రేపు అడిగిన తరువాత వచ్చిన ఇన్ఫర్మేషన్‌ని సభకు తెలియజేస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం ;- ఇప్పటికి తెలిసినది తెలియచేశాను. అదనముగా ఎప్పుడు ఇన్ఫర్మేషన్ వచ్చినా తప్పక తెలియచేస్తాను.

శ్రీ గౌతులచ్చన్న ;- రాష్ట్ర సరిహద్దులలో బందోబస్తు చేశామన్నారు. అందువల్ల రాజధాని సరిహద్దులలో బందిపోటు దొంగతనాలు ఎక్కువయినాయా ? శోభనాద్రీశ్వరరావుగారు ప్రభుత్వములోకి వస్తే అప్పు తగ్గవంటారా ?

శ్రీ బి. వెంకట్రాం ;- వారు చెప్పేది అబ్జర్వేషన్, ప్రశ్న కాదు. ఆయన ఎప్పుడూ ఇట్లాగే అబ్జర్వేషన్ చేస్తూ వుంటారు.

## ASSIGNMENT OF LAND TO THE FAMILY OF FLT. LT. ANDRE COSTA KILLED IN INDO-PAKISTAN WAR, 1971

*8273 Q.—Sri G. Vedantha Rao (Duggirala) : Will the Minister for Revenue and Power be pleased to state ,

(a) Whether Flt. Lt. Andre Rudalph Da Costa, resident of Hyderabad was killed in action in the Indo-Pakistan War of 1971 ,

(b) if so, whether on the recommendations of the Andhra Pradesh State People's Defence Council, Hyderabad the

Andhra Pranesh Housing Board, allotted 26/A at Sanjeeva Reddy Nagar to the dependants of the deceased ,

(c) whether the possession of the house was given, if not the reason therefor,

(d) whether in 1972 itself, the Collector addressed the Tahasildar Tanduru taluk for assignment of lands to the dependants of the deceased; if so, whether the land is assigned, and

(e) if not, the reasons, for not assigning the land to the dependants of patriot of the highest order who was posthumously awarded Veer Chakra since last 9 years?

శ్రీ యన్. జనార్థనరెడ్డి, రెవిన్యూ మరియు విద్యుచ్ఛక్తిశాఖ,

(ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి) లేదండి, స్వర్గీయ ఫ్లైట్ లెఫ్టినెంటు ఎ. ఆర్. డి కాస్టా భార్య శ్రీమతి డి. కాస్టా కెనడాకు వలస వెళ్లింది.

(డి), ఇ. ఆంధ్రప్రదేశ్ సైనిక బోర్డు కార్యదర్శి నుండి ఇతర అర్జీలతో పాటు అందిన శ్రీమతీ డి. కాస్టా అర్జిని కలెక్టరు, తాండూరు తహసిల్దారుకు పంపించారు. ఆమె కెనడాకు వలస వెళ్లి నందున భూమి కేటాయించలేదు.

శ్రీ జి వేదాంతరావు ;— భారతీయ నాగరికత, సంప్రదాయాలు మన రెవెన్యూశాఖామాత్యులకు తెలియని విషయం కాదు. భార్య వలస వెళ్లినా అతని ముసలి తల్లిదండ్రులు జీవన్మరణాలమధ్య వుండి ఎంతో బాధ పడుతున్నారనేది ఈ ప్రభుత్వానికి తెలుసునా ? సోషలిస్ట్ సమాజము అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వము భార్య వలస పోయినపుడు అతని ముసలి తల్లి దండ్రులకు పొలము గాని, ఇల్లుగాని ఎందుకు ఇవ్వలేదు ? ఎప్పుడైనా సోషలిస్టు సిద్ధాంతముపైన నమ్మకంవున్న రెవెన్యూ మంత్రి గారు ఆ వృద్ధ తల్లిదండ్రులకు ఇల్లుగాని, పొలముగాని యిప్పిస్తారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి ;— లేకల్ హెయిర్ భార్య కాబట్టి ఆమెకు రికమెండ్ చేశారు. ఆయన భార్య యిక్కడ వుంటే ఆమెకు దక్కుతుంది, లేకపోతేలేదు.

శ్రీ జి. వేదాంతరావు :— హిందూ లా ప్రకారము, హిందూ సక్సెషన్ యాక్టు ప్రకారం భార్య తరువాత వారసులు ఎవరో ప్రభుత్వానికి తెలుసా ? భార్య లేనప్పుడు తల్లిదండ్రులకు వస్తుందని ప్రభుత్వం గుర్తిస్తుందా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి ;— భార్యకు యివ్వాలని సైనిక బోర్డు రికమెండ్ చేసింది. తల్లిదండ్రులకు యివ్వాలని రికమెండేషన్ రాలేదు. అటువంటిది ఏమైనా వుంటే ఆలోచిస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ;— ఇటువంటి సమరయోధుల విషయంలో భార్య చలసిపోయిందని, తల్లితండ్రులు అప్లికేషన్ పెట్టలేదని యివ్వకుండా వూరుకొంటారా ? ఆ ముసలి తల్లిదండ్రులు వున్నారా లేదా అనేది తెలుసుకొని తక్షణమే వారిని ఆదుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వముపైన వుంది, ఆ విధంగా తెలుసుకొని సహాయం చేస్తారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి ;— రాజేశ్వరరావుగారు చెప్పిన సలహాను పాటిస్తాము.

## PENSION CASES PENDING IN ELECTRICITY DEPT IN ANANTAPUR CIRCLE

4—

*8265—Q.— Sarvasri V. Sivarama Krishna Rao (Badvel) : and D. China Mallaiah (Indurty) :— Will the Minister for Revenue and Power be pleased to state,

(a) Whether it is a fact that there are a number of Pension Cases Pending without Payment since 1975 in the Electricity Department in Anantapur Circle, and

(b) if so, the no. of such cases pending and reasons thereof ?

(శ్రీ యన్. జనార్ధనరెడ్డి)

(ఎ) లేదండి, .

(బి) 1976వ సంవత్సరానికి సంబంధించి ఒక కేసు మాత్రం పెండింగులో వుంది. ఈ కేసులో ఉద్యోగి విద్యుచ్ఛక్తి శాఖ సూపర్‌వైజరు. అవినీతి నిరోధక

శాఖవారు ఆయనపై అవినీతి ఆరోపణల మీద కేసు పెట్టగా ప్రత్యేక పోలీసు సంస్థకు సంబంధించిన ప్రత్యేక న్యాయమూర్తి ఆయనకు శిక్ష విధించారు. దాని మీద ఆయన హైకోర్టులో అపీలు దాఖలు చేయగా అది ఇంకా పరిష్కారం కాలేదు. హైకోర్టులోని కేసు పరిష్కరింప బడనందున ఆయనకు తాత్కాలిక పింఛను చెల్లింపబడుతున్నది

శ్రీ డి. చినమల్లయ్య :- ఒకే ఒక కేసు అన్నారు. వారికి చెల్లించవలసిన మొత్తము చెల్లించడానికి చర్య తీసుకొంటారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :- బి. సత్యమూర్తి అనే ఆయన ఒక ట్రాప్ కేసులో ఇన్‌వాల్వ్ అయినారు. కేసు పెండింగ్‌లో వుంది. ఆయన అప్పీలు చేసుకొన్నారు. హైకోర్టులో పెండింగ్‌లో వుంది. ఇప్పుడు 135-27-152 రూపాయలు మినిమమ్ పెన్షన్ యిస్తున్నారు. కోర్టు తీర్పును అనుసరించి పూర్తి పెన్షన్ యివ్వవలసివస్తే యివ్వడం జరుగుతుంది. కనుక కోర్టు తీర్పునుబట్టి చేస్తాము.

## LOCATION OF BRANCH OFFICES OF CENTRAL FINANCE INSTITUTIONS IN THE STATE

* 9315 Q.—Smt. Mallu Swarajyam (Thungathurthi):- Sri M. Omkar, Smt. G. Dhana Suryavathi (Nidumolu) :- and Sri. M. Yarraiah Reddy :- will the Minister for Finance be pleased to state ;

(a) whether the State Government have taken any steps to move the G.O. I to locate the Branch Offices of Central Finance Institutions like Unit Trust etc. in our State as they have been located in Bombay and Madras etc. :

(b) if so, when will they be located, and

(c) if not, the reesons therefor ;

ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రి (శ్రీ కోన ప్రభాకరరావు) :-

(ఎ) వ్యవసాయ రీఫైనాన్స్, అభివృద్ధి సంస్థ (ఎఆర్‌డిసి), భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడిబిఐ), భారతీయ పారిశ్రామిక ఆర్థిక సంస్థ (ఐఎఫ్‌సిఐ), గ్రామీణ విద్యుదీకరణ సంస్థ లిమిటెడ్ (ఆర్‌ఇసి) భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్‌ఐసి) వంటి కేంద్ర ఆర్థిక సంస్థలు ఇదివరకే హైదరాబాదులో తమ బ్రాంచి కార్యాలయాలు కలిగివున్నాయి.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా 7-5-1982న ఆంధ్ర ప్రదేశ్‌లో విజయవాడలో తమ ఉప కార్యాలయాన్ని తెరిచింది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. ఓంకార్ ;- కేంద్ర ఆర్థిక సంస్థల కార్యాలయాలు ఇతర రాష్ట్రాలలో వుండి మన రాష్ట్రంలో లేనివి ఏవి ? వారిని కూడా మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి మన ప్రభుత్వం చేస్తున్న కృషి ఏమిటి ? 3-30 p.m

శ్రీ కోన ప్రభాకరరావు ;- స్పెసిఫిక్‌గా పలానా కార్యాలయాలు మన రాష్ట్రంలో లేవు అని చెబితే వారి గురించి తెలుసుకుంటాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి ;- కేంద్ర ఆర్థిక సంస్థలకు సంబంధించిన కార్యాలయాలు మన రాష్ట్రంలో లేనివి ఏవి, వాటిని ఇక్కడ పెట్టటానికి చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి ?

శ్రీ కోనప్రభాకరరావు ;- మన రాష్ట్రంలో వున్న కార్యాలయాలు చెప్పాను. ఎక్కడ ఉన్నయో కూడా చేప్పాను. వుండవలసిన సంస్థలు లేవని, వాటి సంస్థలు ఏమిటో చెబితే సమాచారం వుంటే చెబుతాను, లేకపోతే తెప్పిస్తాను.

## LAYING OF NEW BROAD-GAUGE RAILWAY LINE BETWEEN DRONACHALAM JUNCTION AND GOOTY

6-

* 9091 Q.- Sri Mohd. Ibrahim Khan (Kurnool) :- Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether the Government proposed to lay a new broad-gauge Railway line between Dronachalem Junction (Kurnool District) aud Gooty (Anantapur District) : and

(b) if so, whether any survey has been conducted in this regard ?

Minister for Roads & Buildings

(M. Manik Rao)

a) No Sir,

b) Does not arise.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) ;- మంత్రిగారి సమాధానం ఆశ్చర్యంగానూ, విచారంగానూ వుంది. ఇదివరకు చాలాసార్లు ద్రోణాచలం నుండి గుత్తి, గుత్తి నుండి బెంగుళూరుకు బ్రాడ్‌గేజ్ లైన్ వేయాలనే విషయం శాసనసభలో చర్చకు వచ్చింది మంత్రిగారు దీ ని చెకప్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడది లేదని చెప్పటం ఆశ్చర్యంగా వుంది. ఇచ్చిన హామీని తిరిగి పరిశీలించి తెలియచేస్తారా ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు ;- గౌరవసభ్యుల కున్న బాధ కంటే మాకు ఎక్కువగా వుంది..... ..

శ్రీ పూలసుబ్బయ్య ;- బాధను ఆచరణ రూపంలో వ్యక్తం చేయాలి కాని మాటలలో కాదు.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు ;— ద్రోణాచలంనుండి గుత్తికి లైన్ కావాలని కోరడం జరిగింది. అది కొత్త లైన్ తీసుకోవడము కంటే మీటర్ గేజ్‌ను బ్రాడ్ గేజ్‌గా చేయడం బాగుంటుందనుకున్నారు. నేను ఈ మధ్య రైల్వే మంత్రిగారితో మాట్లాడినప్పుడు వారు సర్వే చేయడానికి పర్మిషన్ ఇచ్చారు. సర్వే జరుగుతున్నది.

Guntakal to Guntur, via Dronachalam. This is the first time we are getting double line getting surveyed completely.

శ్రీ కె. వెంకట్రామయ్య (గుత్తి) ;— ఇది చాలా ముఖ్యమైన సమస్య. గుత్తి నుండి బెంగుళూరుకు బ్రాడ్‌గేజ్ వేశారు. గుత్తి నుండి ద్రోణాచలంకు 200 మైళ్ల దూరం. ఇది కూడా వేస్తే చాలా సౌకర్యంగా వుంటుంది. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, పోవటానికి వీలుగా వుంటుంది. రైల్వే వారు తీసుకోవాలంటే ముందు మనం ప్రపోజల్ పంపాలి, ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు కనుక.

this may be taken up immediately, so that it will be economical both from the point of view of distance as well as from the monetary aspect.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు ;— గౌరవ సభ్యులు చెప్పింది మేము వ్రాశాము. నేను రైల్వేమంత్రిగారితో మాట్లాడాను.

This is one of the achievements if we get broad gauge from Guntakal to Guntur and that has been ordered for survey completely.

శ్రీ పూల సుబ్బయ్య ;- మంత్రిగారు ఇంతవరకూ సర్వే జరగనట్లు చెబుతున్నారు గతంలో సర్వే జరిగింది. మరల సర్వే చేయడంలో అర్థములేదు. కేంద్రం ఇది శాంక్షన్ చేయకుండా మనలను చిన్నచూపు చూస్తున్నది. మరల సర్వే జరపాలని చెప్పడం న్యాయంకాదు. కనుక పునః సర్వే జరపకుండా దీనిని కేంద్రం నుండి తొందరగా రాబట్టటానికి పూనుకుంటారా ?

SRI M. MANIK RAO : South Central Railway, Secunderabad, General Manager has written a letter that there is no proposal for Dronachalam to Gooty for broad guage.

శ్రీ పూలసుబ్బయ్య ;- ఇది ఇదివరకు సర్వే జరిగింది. అక్కడ బోధన పల్లి అనే ప్రాజెక్టువుంది. దానివల్ల అక్కడ డబుల్ లైన్‌కు సాంకేతికమైన ఇబ్బంది వచ్చింది. కాని తరువాత దానిని తొలగించారు. కేంద్రంనుండి రాబట్టలేని అశక్తితో మనం వున్నాము. దీనిని తిరిగి సర్వే చేయవలసిన అవసరం లేదు కనుక త్వరగా రాబట్టటానికి కృషి చేస్తారా ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు ;- గౌరవసభ్యులు చెప్పిన దానిని

again I will write to the Board and I will convey the sentiments expressed by the Hon. Members.

## DEATHS DUE TO CONSUMPTION OF TODDY IN THE STATE

7—

*9481 Q.—Sri M. Jayaramulu (wanaparthy) :- Will the Minister for Excise be pleased to state :

(a) the number of persons died due to the consumption of toddy, during 1980-81 in our State, and

(b) the reasons for their death ?

ఆబ్కారి శాఖా మంత్రి శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి

ఎ) 1980-81లో మెదక్ జిల్లాలోని ఓట్టాల్, రాయలపల్లి గ్రామాలలోను, మహబూబ్‌నగర్ జిల్లాలోని కిష్టారం గ్రామం, నిజామాబాద్ జిల్లాలోని మధారు గ్రామాలలోను కల్లు త్రాగటం వల్ల నలుగురు చనిపోయినట్లుగా తెలిసింది.

(ఓ) వీరి మరణాలకు గల కారణాలు వైద్య అధికార్ల, పోలీసు శాఖ వారి వద్ద ఇంకా పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి ;- వారు చనిపోయి సంవత్సరం అయింది. కల్తీ చేసిన వారిపై, దుకాణం యజమానిపై ఏమి చర్య తీసుకున్నారు ? దుకాణం లైసెన్సు రద్దు చేశారా ?

డా. వై రాజశేఖరరెడ్డి :— సమాధానం ఈ మధ్యనే వచ్చింది, వెంటనే చర్య తీసుకుంటున్నాము. వారం, పదిరోజుల్లో తీసుకున్న చర్య ఏమిటో తెలియ చేస్తాను.

శ్రీ జయరాములు ;E అధ్యక్షా, పనపర్తిలో 15మంది యువకులు మందు కలపడం వల్ల చనిపోయారు. మందు కలిపినవారి మీద ఏమైనా యాక్షను తీసుకు న్నారా ? ఇకముందు కలపకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా?

డా. ఎస్. రాజశేఖరరెడ్డి :- వనపర్తిలో 15 మంది చనిపోయారని గౌరవ సభ్యులు చెబుతున్న విషయం వాస్తవంకాదు. అది సత్యదూరము. కాని యీ మధ్యన మెదక్ జిల్లాలో అయిదుగురు క్లోరల్ హైడ్రేటు పాయిజినింగు వల్ల చనిపోయారు. జరిగినదానిమీద సమర్థవంతమైన చర్య తీసుకొని యిటువంటివి మళ్లీ రిపీటు కాకుండా కావలసిన విధంగా చర్య తీసుకుంటాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు . మంత్రిగారు అంగీకరించారు. క్లోరల్ హైడ్రేటు కలపడంవల్ల చనిపోయారని, యాక్షను తీసుకుంటామన్నారు. ముఖ్యమైన పాయింటు, ప్రభుత్వం యొక్క ఎక్సయిజు విధానముతో ఇది ప్రత్యక్షంగా ముడిపడి వుంది. మీరు ఆక్షను పెడుతున్నారు ఎక్కువ రేట్సుతో, చౌకగా కల్లు తయారు చేయా లంటే క్లోరల్ హైడ్రేటు కలుపుతున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ చేసుకోడానికి అవకాశం వుంది. అసలు కల్లు అమ్మడానికి లేకుండా పోయింది. అందుకని యీ విధా నం మార్చివేసి ఎక్కువ డబ్బుకు ఆక్షను అనేది గాకుండా త్రాగేవారికి మంచి కల్లు సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా ?

డా. వై రాజశేఖరరెడ్డి : గౌరవసభ్యులు చెప్పినట్లు కల్లు ధర విపరీతంగా పెరగడంవల్ల క్లోరల్ హైడ్రేట్‌తో పాయిజన్ చేయడం, అడల్టరేషనుకు కారణమనే విషయం నిజమే. దానిగురించి ఎక్కడైనా క్లోరల్ హైడ్రేటు కలపకుండా చాలా చోట్ల

మంచి కల్లు కావలసిన విధంగా చెట్లు పెంచడంతోపాటు ధరలు విపరీతంగా పెంచకుండా చెక్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ శ్రీనివాసరావు (నాగరకర్నూలు) :- నేను స్వయంగా మంత్రిగారికి లేఖ వ్రాశాను. నాగర్ కర్నూలు లో 81-82లో సారాపు పడి ... ఈ అడల్టరేటెడ్ సారా త్రాగడంవల్ల చనిపోయినారు, దాని మీద చర్య తీసుకోవలసిందని, ఏమి చర్య తీసుకున్నారు అది ఒకటి, రెండవది ఆటువంటివి మీ నోటీసుకు వచ్చిన తరువాత ఏమి చర్య తీసుకుంటారు ? పాలసీ గైడులైన్సు ఏమిటి, చర్య ఏమి తీసుకుంటారు ? లైసెన్సు క్యాన్సలు చేస్తారా ? రుజువు అయిన తరువాత ఆ పని చేయలేదు.

డా. వైరాజశేఖరరెడ్డి ; మేము తీసుకున్న చర్య గురించి అడుగుతున్నారు రైడ్సు కండక్ట్ చేయడమే గాకుండా తరువాత ఎక్కడెక్కడైతే అటువంటి ఇన్సిడెంట్సు జరిగినవో అక్కడ లైసెన్సులు సస్పెండు చేయడం, క్యాన్సిలు చేయడం అడల్టరేషను ఎక్కువ గాకుండా చెట్ల పెంపకం కార్యక్రమం తీసుకోవడం, కో ఆపరేటివ్ సొసైటీస్‌లో దొంగ మెంబర్‌షిప్ వుంటే సమర్ధవంతంగా చూచి ఆ దొంగ మెంబరుషిప్‌ను తీసివేయటంలాంటి చర్య తీసుకుంటున్నాము,

చాలా మంది గౌరవసభ్యులు ప్రశ్నలువేయడానికి లేచిరి.

మిస్టరు డిప్యూటి స్పీకరు ; కావాలంటే అరగంట డిస్కషను పెట్టుకోండి

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు ; దీనిని పోస్టు పోన్ చేయండి.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి ; అరగంట డిస్కషన్ పెట్టండి.

మిస్టరు డిప్యూటి స్పీకరు ; మీరు నోటీసు ఇవ్వండి, ఐ విల్ కన్సిడర్.

## SUSPENSION OF B. D. O. OF BANAGANIPALLY PANCHAYATH SAMITHI

8—

*8042- (E)—Q.—Sri S. Jaipal Reddy :— Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the District Collector of Kurnool has recommended the suspension of B. D. O. of Banaganipally Panchayat Samithi for being involved in illicit transportation of rice, and

(b) if so, the action taken thereon ?

The Minister For Panchayat Raj (Sri Ch. Ram Bhupal Reddy):

(a) No sir,

(b) Does not arise.

శ్రీ ఎస్ జయపాల్‌రెడ్డి :— నో, అని వారు బ్లంట్‌గా సమాధానం చెప్పారు అసలు కలక్టరుగారు ప్రభుత్వానికి బి.డి.ఓ. గురించి ఏమైనా నివేదిక సమర్పించారా ? సమర్పిస్తే ఏమి చెప్పారు ?

శ్రీ సి హెచ్. రామభూపాలరెడ్డి ;— బ్లంట్‌గా చెప్పాను, అంటే వున్నది చెప్పాను. కలక్టరుగారి నుంచి ఎటువంటి సమాచారం అందలేదు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— కలక్టరు గారు యీ బిడిఒ గురించి ఏదైనా నివేదిక సమర్పించారా ? సమర్పిస్తే ఆ నివేదికలో ఏమి చెప్పారుఆ బిడి ఒ గురించి.

శ్రీ సి. హెచ్. రామభూపాలరెడ్డి ; అలాంటిది ఏది సమర్పించలేదు

శ్రీ ఎస్. జయపాలురెడ్డి : గజం మిథ్యా పలాయనం మిథ్యా అంటే ఎట్లా?

SRI CH. RAM BHUPAL REDDY : You are getting confused. There is nothing about this B. D. O.

SRI S. JAIPAL REDDY Then which B. D. O. ?

SRI CH.RAM BHUPAL REDDY : As far as this B. D. O. only I have got the information. (Looking to Sri Jaipal Reddy) Your question is about Banagana pally B. D. O. is it not ?

SRI S JAIPAL REDDY : The point is whether that B. D. O. is changed ? I do not know whether the same B. D. O. was there on that date.

SRI CH. RAMA BUPAL REDDY : No B. D. O. is changd' Sir.

శ్రీ గౌతులచ్చన్న :— ఈ ప్రశ్న ఏ తేదీన వచ్చింది? ఆ తేదీన వున్న బి.డి.ఓ. యీ బి.డి.ఓ. ఒకరేనా? యిద్దరా ?

శ్రీ సి. హెచ్. రామభూపాలరెడ్డి ;— బిడిఒ గురించి చెప్పాను, బనగానిపల్లి బి.డి.ఒ. గురించి.

శ్రీ గౌతులచ్చన్న :— గౌరవసభ్యులు జయపాల్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్న ఏ తేదీనాడు ? ఆ తేదీనాటికి వున్న బి.డి.ఒ. యిప్పుడున్న బి.డి.ఒ. ఒకరేనా ? బనగాన పల్లిలో జరిగిందా ?

శ్రీ సి. హెచ్. రామభూపాలరెడ్డి :— అక్కడ మాత్రం జరగలేదు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— కర్నూలు డిస్ట్రిక్టు కలక్టరు కర్నూలు జిల్లా లోని ఏ బి.డి.ఒ. పైన గాని యీ ఆరోపణలతో నివేదిక పంపారా ?

SRI CH. RAM BHUPAL REDDY : Separate question may be put, Sir. This is only concerning Banaganpalle, B. D .O.

## ESTABLISHMENT OF SLUM CLEARANCE BOARDS

9—

*9363—Q.— Sri B. Machender Rao (Secunderabad Contonment):— Will the Minister for Muncipal Administration be pleased to state:

(a) whether there is any proposal to establish Slum Clearance Boards; and

(b) if so, when will they be started ?

మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి (శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి)

(ఎ) అవునండీ.

(బి) సాధ్యమైనంత త్వరలో ఆరంభిస్తారు.

శ్రీ బి. మచ్చేందర్‌రావు :- దిగువ ప్రాంతాలలోని మురికి వాడల్లో వర్షం నీరు వెళ్లి గుడిశెలవాసులకు యిబ్బంది కలిగిస్తున్నది. పకడ్బందిగా ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది ?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :- వారు స్లమ్‌యింప్రూవ్‌మెంటు బోర్డు చేస్తారా అని అడిగారు. వర్షం పడిన నీరు గురించి చర్య తీసుకుంటారా అంటే

It is altogether a different thing. Already we have been taking action and the Hon. Member is aware.

శ్రీ వి. శ్రీరామమూర్తి (ఆమదాలవలస) :- మురికి వాడలగురించి బోర్డు వేస్తామన్నారు. మురికి వాడలు రూరల్ ఏరియాస్‌లో కూడ వున్నవి. వాటికి కూడ వేసే ప్రతిపాదన వుందా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి ; అవకాశమునుబట్టి

Various factors have to be considered-whether it should be State-wise or region-wise or for tiwn cities only. Everything will be taken into consideration before we put up this Board.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ-పశ్చిమం) ;- మురికి వాదలకు సంబంధించి దీనిని జంటనగరాలకే వేస్తున్నారా? ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి జిల్లాలకు జిల్లావారీగా వేస్తున్నారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి ; ఇదివరకే సమాధానం చెప్పాను, అవసరమునుబట్టి స్టేటువైజు వుంటుందని.

All these points will be examined.

శ్రీ పోతిన చిన్న ; ఆంధ్రప్రదేశ్ కంతటికి మురికివాడల నిర్మూలన మండలి కావాలని మా అభిప్రాయము. మన రాష్ట్రంలో ఎన్నో మునిసిపాలిటీలు ఉన్నాయి. అక్కడ ఎన్నో మురికి వాడలు ఉన్నాయి. అందుచేత అటువంటి మండలిని ఎప్పటికి ఏర్పాటు చేస్తారు ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి ; ఆ బిల్లు ఈ సెషనులో ప్రవేశ పెడుతున్నాము.

Before the end of this Session we will.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) ; దీనికి కాన్‌స్టిట్యూట్ చేస్తున్నటువంటి స్లం బోర్డులో అఫిషియల్సునే వేస్తున్నారా, నాన్ అఫిషియల్సు కూడా ఉంటారా?

SMT. B. SOROJINI PULLA REDDY: Sir, even that will be examined.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి ; మురికివాడల నిర్మూలన మండలి ఏర్పాటు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. దానికి ఛైర్మన్‌గా మంత్రిగారు ఉంటారా, లేకపోతే ఎవరు ఉంటారు ?

శ్రీమతి ఎ. సరోజిని పుల్లారెడ్డి : అది కూడా ఏం చెప్పాము.

శ్రీ వడ్డె రంగారావు (బందరు) ; మురికివాడల నిర్మూలనకు మండలిని ఏర్పాటు చేయడం అనేది సంతోషమైన విషయం. దీనిలో ఎవరికి బేదాభిప్రాయం ఉండదు కాని జిల్లాకు ఒక మండలిని ఏర్పాటు చేస్తారా? లేక రాష్ట్రం అంతా ఒకే మండలిగా చేస్తారో స్పష్టంగా అయినా చెప్పండి.

శ్రీమతి ఎ. సరోజిని పుల్లారెడ్డి ; అవసరమైతే మొత్తం రాష్ట్రానికి ఒకటి వేస్తాము లేకపోతే రీజియన్ వైజు వేస్తాము జిల్లావారి వేయడం సాధ్యం కాదు.

All this will be taken into consideration,

అని చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న ; మురికివాడల నిర్మూలన మండలాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందని అన్నారు. అసలు మురికివాడల నిర్మూలనా విధానం ఏమిటో కన పెట్టారా?

శ్రీమతి ఎ. సరోజిని పుల్లారెడ్డి ; మురికివాడల నిర్మూలనమనికాదు.

As a matter of fact, it is Slum Improvement Board, Development Board.

ఆ స్లమ్సులో ఎవరైనా ఉంటే వారిని ఎన్విరోన్‌మెంటల్‌గా డెవలప్‌చేయాలి. వారికి లైట్సు ఇవ్వాలి, ప్రొటెక్టెడ్ వాటర్ ఇవ్వాలి, ప్లాట్సు డెవలప్ చేయాలి. అవసరమైతే హడ్కోను, బ్యాంకింగు ఇన్‌స్టిట్యూషన్సును ఇన్‌వాల్వుచేసి వారికి ఇళ్ళు కట్టించాలనే వారి ప్లాను.

All this will be taken into consideration We have a proper master-plan for all these things and it will be considered.

## EXPENDITURE INCURRED FOR MAINTENANCE OF STATE OWNED HELICOPTER

10—

* 8989—Q — Dr S. Chandramouli (Chirala):— Will the Minister for Tourism be pleased to state;

(a) the cost and the expenditure incurred for the maintenance of State owned helicopter.

(b) whether it would be given on hire to others on rental basis: and

(c) whether it is a new one or a second hand one ?

ముఖ్యమంత్రి ; ఏ. వెంకట్రామ్ ;

(ఎ) హెలికాప్టరు ధర రూ. 68,89,789-82 పైసలు. 1982 జనవరి ఏకు హెలికాప్టరుకు అయిన ఖర్చు రు. 9,27,182/- లు.

(బి) లేదండీ,

(సి) కొత్తది.

డా. ఎస్.చంద్రమౌళి ; సోషలిస్టు సమాజానికి అంకితమైనామని చెప్పే ప్రభుత్వం ఈ విధంగా హెలికాప్టరును కొనడం, ఉపయోగించడం మంచిదా? అనవసరంగా ఎయిర్ కండిషన్డు బస్‌ను 8 లక్షలు పెట్టి కొన్నారని ప్రజలలో ఒక అభిప్రాయం ఉండి, హెలికాప్టరును ఎన్నికలలో ప్రభుత్వ పక్షం ఉపయోగించకుండా దుర్వినియోగం చేయకుండా ఉండుటకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది ?

శ్రీ టి. వెంకట్రాం : ఎన్నికలలో ఈ హెలికాప్టరును వినియోగించవలసిన, దుర్వినియోగం చేయవలసిన అవసరం ఏమిలేదు. తరువాత ఎయిర్ కండిషన్డు బస్ గురించి అడిగారు. దీనిని గురించి వేరే ప్రశ్న వేస్తే సరైన సమాధానం చెప్పడానికి వీలౌతుంది. సోషలిస్టు సమాజంలో మనం ప్రగతి మార్గంలో పోవాలంటే కాలానుగుణంగా పోవాలి. దానికి తగినటువంటి వేగంతో పోతే కాని అందుకోలేము. సరైన టైములో కార్యక్రమం చేయాలంటే అవసరమైతే విమానం ఉపయోగించవలసివస్తుంది. సోషలిస్టు రాజ్యాలలో మనకన్నా జోరుగా హెలికాప్టరును ఉపయోగిస్తున్నారు. మనం చాలా జాగ్రత్తగా ఉపయోగిస్తున్నాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ; ఈ హెలికాప్టరు కొనడంలో రాష్ట్రప్రభుత్వం యొక్క మంచి ఉద్దేశం ఎమిటి? ఏ ఏ కార్యక్రమాల కోసం దీనిని ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించింది. ఈ హెలికాప్టరు ద్వారా గత ముఖ్యమంత్రిగారు పార్టి కార్యక్రమాలలో పాల్గొనలేదని ఈ ముఖ్యమంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ టి. వెంకట్రామ్ ; హెలికాప్టరు అనేది ప్రభుత్వం కొనడంలో తప్పేమో లేదు. కొన్ని కొన్ని చోట్లకు తక్షణం పోవలసిన అవసరం ఉన్నప్పుడు, కాలాన్ని సరైన పద్ధతిలో వినియోగించవలసి వచ్చినప్పుడు, టైము సేవ్ చేసుకోవాలని అన్న

ప్పుడు దీనిని ఉపయోగించవలసిన అవసరం ఉండవచ్చు కొన్ని రాష్ట్రాలు విమానాలను కొన్నాయి. ఉపయోగిస్తున్నాయి, వారితో పోటీపడాలని కాదు, ఉదాహరణకు చెబుతున్నాను. ఒకవేళ ముఖ్యమంత్రి హెలికాప్టరులో పోతే 10 అధికారిక కార్యక్రమాలు జరిగిన తరువాత అక్కడ కాంగ్రెసు కార్యకర్తలో, ఇంకొక పార్టీ కార్యకర్తలో కలిస్తే నేను హెలికాప్టరులో వచ్చాను కనుక మీతో మాట్లాడను అని చెప్పడం మంచిది కాదు. పార్టీ కార్యక్రమాల కోసం పోయారా, లేదా అనేది కాదు. నాకు తెలిసినంత వరకు అటువంటిది జరుగలేదు. వారు అలాగ జరిగిందని నిరూపిస్తే నాకు అభ్యంతరం లేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :- ఆ హెలికాప్టరుకు పైలెట్ లేనపోవడంవల్ల ఉపయోగించలేకపోతున్నారని పేపర్లలో చూశాము. అందుచేత దానికి త్వరతో పైలెట్‌ను నియమించే ప్రయత్నం చేస్తారా ? ఇంతకుముందు ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు దీనివల్ల రోజూ ఎన్నో కార్యక్రమాలలో పాల్గొనడంవల్ల ఎన్నో పనులు జరిగాయి. ఇప్పుడు వెంటనే దానికి పైలెట్‌ను ఏర్పాటు చేస్తారా ?

శ్రీ బి వెంకట్రామ్ : దానికి ఇద్దరు పైలెట్లు ఉన్నారు. ఒకవేళ లక్ష్మీకాంతమ్మగారు చెప్పిన రోజుకు పైలెట్ ఊరికిపోయి ఉండవచ్చు లేక సెలవులో ఉండి ఉండవచ్చు. అంతకుముందు ఉన్న ముఖ్యమంత్రిగారు హెలికాప్టరులో పోయి చాలా తొందరగా పనులు జరిగేట్లు చేసారని అన్నారు, సంతోషం. కొంతమంది కొన్నికొన్ని పద్ధతులు అవలంభిస్తూ ఉంటారు. అవసరమైనప్పుడు దానిని ఉపయోగించడం జరుగుతుంది. కారులో పోతే దారిలో ఉన్నటువంటివారిని కలుసుకునే అవకాశం దొరుకుతుందని, ప్రజలు కష్టసుఖాలు తెలుసుకొనడానికి అవకాశం కలుగుతుందని భావించవచ్చు ఆ హెలికాప్టరును ఎంతవరకు ఉపయోగించాలో అంతవరకు ఉపయోగించడం జరుగుతుంది. హెలికాప్టరువల్లె పనులు సత్వరం అవుతాయని అనుకోవడం పొరబాటు, అదిలేకపోతే పనులు కావని అనుకోవడం కూడా పొరపాటు. కారును కాని హెలికాప్టరును కాని సక్రమంగా వినియోగిస్తున్నామా లేదా అనేది మీమాంసకాదు.

సి. హెచ్. రాజేశ్వరరావు : దానిని రు. 60 లక్షలు పెట్టి కొన్నారు, 9 లక్షలు మెయిన్‌టెనెన్సుకు అయింది. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను, సాంఘిక పరిస్థితులను బట్టి చూస్తే ఎట్టి పరిస్థితులలోను ప్రభుత్వమే కాని ముఖ్యమంత్రి కాని హెలికాప్టరును ఉపయోగించవలసిన అవసరం ఉందని నేను అనుకోవడంలేదు.

ముఖ్యమంత్రిగారు హెలికాప్టరునుగురించి చెప్పారు. 'సోషలిస్టు దేశాలలో బాగా వాడుతూ ఉండవచ్చు. కాని అక్కడ మానవ సమాజాభివృద్ధికి పనికివచ్చే కార్య

క్రమాలు కూడా బాగానే చేస్తున్నారు, మరి వాటిని కూడా అవలంభించాలిగాని మరి అవి వదులుకుంటారా ?

1-00 p.m. శ్రీ భవనం వెంకట్రామ్ ; వదులుకోవడం మీరు మేము కోరుకునే అభ్యుదయానికి ప్రతీక కాదు. కాని హెలికాప్టరును ఎందుకు వాడాలో అందుకే వాడతాము. పరిస్థితులను బట్టి హెలికాప్టరు వాడవలసిన చోట హెలికాప్టరును, కారు వాడవలసివస్తే కారును, రైలు వాడవలసివస్తే రైలును వాడతాము. అవి అన్ని కూడా ప్రయాణానికి సాధనాలు అనే విషయం ఆలోచన చేయాలి, ఇంకా ఇంకా హెలికాప్టరులు కాని ప్రజలకు ఇంకా బాగా సేవచేయగలిగే పరిస్థితి రావాలని మనం అందరము కోరుకుందాము, కాని హెలికాప్టరు మీద మోజుతోమాత్రంకాదు.

శ్రీ జి. వేదాంతరావు : ఇది సెక్యులర్ స్టేటుకదా, అటువంటి సెక్యులర్ స్టేటులో హెలికాప్టరుకి యాదగిరి అని దేవుడి పేరు పెట్టడం రాజ్యాంగ సమ్మతమా?

శ్రీ భవనం వెంకట్రామ్ ; యాదగిరి అంటే దేవుడిపేరు ఎందుకు అనుకోవాలి? అది కొండపేరు అని కూడా అనుకోవచ్చు. మరి కొండ సెక్యులర్ కాకపోతే ఏమి ఉంటుంది ?

SRI S. JAIPAL REDDY : Sir, I have two questions to put. One is its cost is said to be Rs. 68 lakhs which could earn an interest of Rs. 1 lakh per month at the lending rate of banks. Secondly, its depreciation cost would be Rs. 50,000 per month. Bearing in mind the expenditure already incurred the Government spent Rs. 1 lakh per month. So the total cost being incurred for its maintenance is Rs. 2,50,000 per month. Whether the activity conducted through helicopter warrents such a huge expenditure, with regard to its best use, abuse or misuse ? I, therefore draw the attention of the Minister that it was purchased for the use of Rojiv Gondhi. Was this purchased for this activity ) Will the Chief Minister clarify ?

శ్రీ భవనం వెంకట్రాం ; ఏమో అధ్యక్షా, నాకు తెలిసి మాత్రం హెలికాప్టరు మీద పార్టీ లీడరుని ఎవరిని మేము తీసుకు వెళ్లలేదు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి ; అంజయ్యగారు రాజీవ్ గాంధిని కామారెడ్డికి తీసుకు వెళ్ళారు.

శ్రీ భవనం వెంకట్రాం ; దానిలో ఆంజయ్యగారు కూడా ఉండి తీసుకువెళ్లి కుంటారు మీరు వస్తే మీరుకూడా రావచ్చు. మిమ్మల్ని కూడా తీసుకు వెడతాము. ఒక సారి లచ్చన్నగారిని తీసుకుపోయాము.

శ్రీ గౌతులచ్చన్న ; ఎకరాడికి తీసుకుపోతారు ?

శ్రీ భవనం వెంకట్రాం ; మా వెంబడి తీసుకుపోతాము. ఖర్చు అవసర మైనట్లుగానే అవసరమైన మేరకే చేస్తున్నాము.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— నేను రెండులక్షల 50 వేలు అని చెప్పాను. దానిని గురించి ఏమీ చెప్పలేదు.

శ్రీ భవనం వెంకట్రాం ;- దానికి అయ్యే వడ్డీకి లోపలనే దానిని ఉప యోగించుకోవడం జరుగుతుందని చెబుతున్నాను.

## SHORT NOTICE QUESTION AND ANSWER

**10—A**

### RABIES (DOGBITE) IN TWIN CITIES

S N Q No. 9957-H: Sri P. JANARDHANA REDDY (Kamalapur):— Will the Minister for Municipal Administration be pleased to State:

a) Whether it is a fact that Rabies (Dog bites) is on the increase in the Twin cities; and

b) if so, the measures taken to control it ?

(ఎ) శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి ; రాబీస్ విషయంలో పెరుగుదల లేదు. కాని కుక్క కాట్లకు సంబంధించిన కేసులు స్వల్పంగా పెరిగాయి.

(బి) విచ్చలవిడిగా తిరిగే కుక్కలను పట్టుకోవడం కోసం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ప్రత్యేక దళం రెండు వ్యాన్లతో రోజూ రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నది. మరో రెండు వ్యాన్లు తయారవుతున్నాయి. వాటినికూడా త్వర లోనే, విచ్చలవిడిగా తిరిగే కుక్కలను పట్టుకోవడానికి ఉపయోగిస్తారు.

(ii) పెంపుడు కుక్కలకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ టోకెన్లు (లైసెన్సు) ఇచ్చేముందు వాటికి రాబీ నిరోధక వాక్సిన్ ఇస్తున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి ;– మంత్రిగారు రెండు సమాధానాలు చెప్పారు. రేబీసులో పెరుగుదలలేదు అని చెప్పారు. కుక్కకాటులలో పెరుగుదల ఉన్నది అని అన్నారు. కుక్కకాటు వలననే రేబీసు వస్తుంది. అందుచేత కుక్కకాటు పెరుగుదల ఉంటే రేబీసులో కూడా పెరుగుదల ఉంటుంది. మంత్రివర్యులు మెము స్క్వాడ్స్ అన్నారు. అవి కుక్కలను పట్టుకుంటాయి అన్నారు, కాని ఆర్డినరీ కుక్క కరిచినా అది పిచ్చి కుక్కా లేక మంచి కుక్క అనే టెస్టు చేయడానికి కూడా కూనూరు పోవలసి వస్తున్నది. ఇంత పెద్ద సైంటిఫిక్ డెవలప్మెంటు అయిన ఈ ఏజిలో కూడా మన రాష్ట్రంలో కుక్కకాటువల్ల రేబిసు ఉన్నది లేదా అని పరీక్ష చేసే లేబరేటరీ లేకపోవడం చాల శోచనీయం. ఈ విషయం హెల్తు మినిష్టరుగారికి కూడా సంబంధించినది. రాబీస్ ని టెస్టు చేసే లేబరెటరి ఒకటి హైదరాబాదులో పెడతారా ?

SMT. B. SAROJINI PULLA REDDY : As far as this question is concerned, I answer the points and give information that he wanted.

All dog bitings do not lead to rabies. The percentage of Rabies is only 0.1./'. The success of treatment is Anti-rabi It all depends on several factors. You have to see the site of bite and how close it is to head, depth of the wound i.e., how deep it is, whether the wound is cleansed, whether it was treated with Anti-septic immediately and vaccination is done in time.

నేను రెండు సమధానాలు చెప్పాను. అన్ని కుక్క కాటులు రాబీసు కావు. అన్ని కుక్కలు రాబిసు కుక్కలు కావు.

I am not very sure.

శ్రీ పి. జనార్ధనరెడ్డి ;- టెస్టు చేయడానికి లేబరెటరి హైదరాబాదులోలేదు. దాని కొరకు కూనురుకు పోతున్నారు. హైదరాబాదులో ఒక లేబరెటరీ పెట్టేదానికి ప్రయత్నం చేస్తారా ?

SMT. B. SAROJINI PULLA REDDY : I will elicit the answer and tell. Vaccine is available in coonoor.

SRI P. JANARDHAN REDDY : Because we have no laboratories we are sending for testing also.

SMT. B SAROJINI PULLA REDDY : I discuss with the hon. Minister and colleague Mr. Madan Mohon It is a very pertinent question.

డా. ఎన్. చంద్రమౌళి ;— ఇప్పుడు జనార్ధన రెడ్డిగారు అడిగినవి రెండు. పిచ్చి కుక్క అవునా, కాదా, అని చెప్పేదానికి లేబరేటరీ లేదు అని, రెండవది ట్రీట్ మెంటుకి ఏంటి రేబిట్ వేక్సిన్ సమృద్ధిగా సప్లయి అవుతున్నదా లేదా అని, మంత్రి వర్యులు బాగానే చెప్పారు. లేటెస్టు నాలెడ్జి ప్రకారం కుక్క నాకినా సరే ఆ కుక్కకి పిచ్చి ఉన్నా లేకపోయినా ఎ.ఆర్.వి. ఇవ్వాలి అని ఉన్నది. అందుచేత ప్రతి కేసు లోను ఏంటి రేబిస్ ఇన్‌జెక్షను ఇవ్వవలసిన అవసరం ఉంది.

MR. DEPUTY SPEAKER : All the suggestions are noted.

అందువల్ల దీనిని సమృద్ధిగా తయారుచేయవలసిన అవసరం ఉంది. రెండవది అది పిచ్చి కుక్క అవునా కాదా అని తెలుసుకోవాలంటే దానిని చంపి దాని మెదడు లేబరెటరీసుకు పరీక్షకు పంపిస్తే అది పిచ్చికుక్క అవునో కాదో తెలుస్తుంది. కనుక అటువంటి లేబరెటరీసు కూడా పెట్టవలసిన అవసరం ఉంది.

SMT. B. SAROJINI PULLA REDDY : That is exactly what the hon. Member said. It is a very important thing. We will certainly consider The hon. Minister is also here. The public cooperation is absolutely necessary.

అని చెప్పినాను. అంతే కాకుండా యీ కుక్కలను పట్టుకోవడానికి పోయి నప్పుడు

It is a peculiar sense the dogs have.

రోజుకు ఒక్కొక్క బస్తీలో 2, 3, కుక్కలను పట్టుకోవడానికి, 3, 4, వేన్‌లు పోయినా పట్టుకోలేవు.

They have a terrific sense and they run away. They have a peculiar noise.

కనుక వేరే కుక్కలన్ని పరిగెత్తుకుపోయాయి. రెండవది ఆ కుక్కలను పట్టుకోవడానికి పోతే అవి కరుస్తాయని భయం ఒకటి, రెండవది అక్కడ మనుష్యులు కొడతారు.

That is why I ask the hon. members to request the public to give cooperation. We are doing our best. I am grateful to the hon. members to put this question.

శ్రీ పి. శ్రీరామమూర్తి ; అధ్యక్షా, అసంబ్లీ, యెన్నిరోజులు ఉంటుందో మాకు బి.ఎ.సి. తాలూకు ఫలితం తెలియలేదు. ఎందుచేతనంటే మా శ్రీకాకుళం,

విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలో వర్షాలు లేక విత్తనాలు పాడైపోయి రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది......,

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ; ఇప్పుడు సంతాప తీర్మానం ఉంది. అది అయిన తర్వాత జీరో అవర్ మాట్లాడవచ్చును,

శ్రీ పి. శ్రీరామమూర్తి : సంతాప తీర్మానం అయిన తర్వాత అయినా తమరు పర్మిషన్ ఇవ్వండి.

## CONDOLENCE MOTION.

### re : Sri M. Habibulla, Former M. L. A.

MR. DEPUTY SPEAKER :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Habibulla, former member of the Andhra Pradesh legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri M, Habibullae was born on June 1, 1936 in Rayachoti, Cuddapah District. He served as ............ .. ............

Secretary, Hindi Association, Besant Theosophical College, Madhanapalli from 1956 to 1958 Secretary Rayachoti Taluk Cooperative Marketing Society from 1965 to 1967. Vice-President, Rayachoti Taluk Cooperative Land Mortgage Bank from 1964 to 1967. Director Rayachoti Taluk Cooperative Land Mortgage Bank from 1971. President, Rayachoti Panchayat from 1959 to 1964. Sarpanch, Rayachoti Panchayat from 1971. Member, Cuddapah District Local Library Authority from 1963 to 1965 Member in Cuddapah District Congress Ad-hoc Committee for some time.

He represented the Rayachoti Assembly Constituency from 1972 to 1978. He breathed his lost on 4th July, 1982.

The motion was adopted NEM CON

(The members stood observing silence for two minutes)

## ANNOUNCEMENTS.

MR. DEFUTY SPEAKER : I am to announce to the House that Dr. M. Chenna Reddy elected from Medchal Assembly

Constituency and Sri N Bhaskar Rao elected from Vijayawada-East Constituency have resigned their seats in the Assembly from the afternoon of 20th April, 1982 and I have accepted their resignations.

MR. DEPUTY SPEAKER : I am to announee to the House that I nave nominated the following members to the panel of the Chairmen for the Twelth Session.

1. Smt. D. Indira
2. Sri D. K. Samarasimha Reddy
3. Sri B. Niranjan Rao
4. Sri V. Sobhanadreeswara Rao
5. Sri K Govinda Rao
6. Sri C. N. Reddy.

## ADJOURNMEN MOTION

Ref: Notice For grabing of Land in Hyderabad city and in other parts of the State.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) ; అన్ని ప్రతిపక్షాల తరపున మేము ఒక అడర్నమెంటు మోషన్ యిచ్చినాము. అదేమిటంటే గత శాసన సమావేశంలో ఇబ్రాహింఖాన్ అరెస్టుకు సంబంధించి, హైదరాబాదు నగరంలో భూములను, ఇళ్ల స్థలాలను చట్ట వ్యతిరేకంగా కొంతమంది ఆక్రమించుకొని స్వాధీనం చేసుకోవడం, దానిమీద ప్రజాందోళనతో, అసంబ్లీ ఆందోళనతో ఇబ్రహింఖాన్‌ను డిటైన్ చేసినప్పుడు ఆ వివరాలన్నీ వివరించవలసిందని అడిగినాము. మంత్రిగారు వాటినన్నిటినీ టేబుల్ మీద పెడతామని అన్నారు. కాని పెట్టలేదు. పెట్టకపోవడమే కాకుండా హైకోర్టు వారు ఇబ్రహింఖాన్‌ను వదలిన తర్వాత ఆయన ఒక స్టేట్‌మెంటు చేసినారు. అదేమిటంటే ఇది నా ఒకరికే సంబంధం ఉందనీ కాకుండా మాజీ ముఖ్యమంత్రులు అంజయ్యగారు, చెన్నారెడ్డిగారు, ఇంకా చాలామంది ప్రముఖులు కూడా భాగస్వాములు, నన్ను ఒక్కరినే ఆ విధంగా పెట్టడంలో అర్థం యేమిటి ? నాకు తగిన రక్షణ ఇస్తే ఆ వివరాలు, లిస్ట్‌లు ఇస్తాను" అని అన్నారు. దానికి ప్రస్తుత ముఖ్యమంత్రి భవనం వెంకట్రాంగారు అప్పను దానిని గురించి విచారణ చేస్తాము అని అన్నారు. 11 వేల యకరముల దాకా ఆక్రమించుకున్నారని ప్రకటన చేశారు. శాసన సభ ఒక వారం రోజుల్లో సమావేశం అవుతుంది అనగా 29వ తారీఖున ఆర్డినెన్స్ ఇస్యూ చేశారు. ఇటువంటి పద్ధతులలో దీనిని చర్చించడానికి మిగిలిన శాసనసభా కార్యక్రమాల్ని వాయిదావేస్తూ దీనిని చర్చించాలని మా ప్రతిపాదన. దీనిని తమరు ఆమోదించాలి. ఎందుచేతనంటే పదవులలో ఉన్నటు

ప్రజా మంత్రివర్గాన్ని భూములను ఆక్రమించుకున్నారని చెప్పినప్పుడు, పత్రికల ఒకరి నొకరు విమర్శించుకోవడం మొదలు పెట్టినప్పుడు అటువంటి మంత్రివర్గంలో ప వలో ఉండేవానికి అర్హులా అని ప్రజలు చర్చిస్తున్నప్పుడు యీ సమస్యను ముంద చర్చించకుండా యింకొక సమస్యను చర్చించడంలో అర్థం ఏమిటి ? కనుక దీని చర్చించడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ గౌతులచ్చన్న ; అధ్యక్షా, గౌరవ సభ్యులు సుందరయ్యగారు చెపి నట్లుగా ఇది యీ నాడు రాష్ట్రంలో ఒక పెద్ద సంచలనం కల్గించినదనేది తమకు తెలిసి విషయమే. అధికారంలో ఉన్నవారే యీ లేండ్ గ్రేబ్ గురించి ఒకరిమీద ఒకరు ఆర పణలు చేసుకోవడం, పత్రికా ప్రకటనలు చేసుకోవడం అందరికీ తెలిసిన విషయం ఇటువంటి ప్రధాన విషయం ముందు చర్చించకుండా మన శాసన సభా కార్యక్రమాన్ని సాగించుకోవడం ప్రజలతో కల్గిన ఆవేదనను మనము ఉపేక్షించినవారమే అవుతామ మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సుందరరామయ్యగారు పాయింటాఫ్ ఆర్డ రెయిజ్ చేశారు,

Let us hear him.

SRI G. SUNDARA RAMAIAH (Alluru):— We want to know unPer what rule this discussion or initiation or presentation to the House is taking place, so that we will also be in a position to follow the discussion. Let the Hon'ble Dy. Speaker announce the rule.

MR. DEPUTY SPEAKER : It is under Rules of Procedure and Conduct of Business in the A. P. Legislative Assembly.

శ్రీ పి జనార్ధనరెడ్డి ; ఎం ఎల్ ఎ. ల కొరకు క్లాసెస్ కండక్ట్ చేస్తే బాగ టుంది.

SRI S. JAIPAL REDDY : Sir, Mr. Janardhana Reddy the Revenue Minister is trying to speak We are anxious to hear the objection of the Revenue Minister. Let him be given a chance, Sir.

MR. DEPUTY SPEAKER : Mr. Sundarayya and others tabled a Motion. Let me think whether it is relevant or not.

SRI G. SUNDARA RAMAIAH : Sir, Let me make my Point clear...................................

(Many Members rose)

MR. DEPUTY SPEAKER : Please resume in your seats.

వారి అభిప్రాయములు వారు చెబుతున్నారు. దానిమీద మీ వ్యూస్ కూడా చెప్పవచ్చుకదా?

SRI M. VENKAIAH NAIDU : We are speaking as per rules.

SRI G. SUNDARA RAMAIAH . Sir, what I say is...........

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; కాస్త ఓపికతో వినంటె, సుందరరామయ్యగారు వారు రూలు 68 క్రింద మాట్లాడుతున్నారు.

SRI B. VENKATRAM : So far as what Mr. Sundarayya has raised is concerned, our Government has taken all the necessary steps in this regard.

(OPPOSITION MEMBERS shouted "No. No. No.")

SRI B. VENKATRAM : Yes. We have done. What happened to you all these years to raise this question? it is this Government which has taken up the issue.

It is this Government which brought Ordinance on the land grabbing. It is this Government which is going to appoint a Tribunal on this issue. So, why do you need all these adjournment motions.

SRI M. VENKAIAH NAIDU : Sir, Mr. Sundaraiah and other opposition leaders have given notice and raised the issue.

మేము అడ్జర్న్‌మెంట్ కొరకు నోటీసు యిచ్చి మీ ద్వారా వారి దృష్టికి తీసుకొని వచ్చి, అడ్మిట్ కొరకు అడుగుతున్నాము. సి.ఎం. గారు వినకుండానే సబ్జెక్టులోకి వెళ్లి నా ప్రభుత్వము ఇది చేసింది, అది చేసింది, ఎవరు కూడా ఈ విధంగా చేయలేదని చెప్పడం, వారు ఏ రూలు క్రింద చెబుతున్నారు ?

We have raised the issue under the adjournment motion. It is for the Speaker to decide about its admissibility.

అది లేకుండా 'నేను సి ఎం.ను కాబట్టి నా ప్రభుత్వము ఇది చేసింది, అది చేసింది' అని చెప్పేదానికి వీలుందని చెబుతున్నారా ? ఇంతవరకు ఏమి చేశారు? అది ప్రభుత్వ అసమర్థత కాదా ? ఇబ్రహీంఖాన్ ఒకరు పెట్టిన తరువాత ఇది చేశాము అది చేశామని అంటున్నారు. అది గొప్పనా ?

శ్రీ పి. వెంకట్రాం ; మీరు ఇంతవరకు ఏమి చేశారు ? నిద్ర పోయారా ఇంతవరకు ? ఏమి చేశారు ?

What have you done about this ?
It is we who raised the issue.

SRI M. VENKAIAH NAIDU : He was also a Minister all these years. What is that he has done.

MR. DEPUTY SPEAKER : Please resume your seat.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు ; సభా దృష్టికి తీసుకొని రావాలనే ఉద్దేశ తో మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ప్రతిపాదించడం జరిగింది. సుందరరామయ్యగారు మాట్లాడడం ప్రారంభించారు మాట్లాడుతున్నారు. ఇంకా మాట్లాడేవారున్నారు. కాని ఒకరిక ప్రసంగం మధ్యలో తమ ద్వారా జోక్యము కలుగజేసుకొని, సభ్యులలోకి వె చర్చించడం వక్రమార్గం పట్టించినట్లవుతుంది. సభా కార్యక్రమానికి ఆటంకం చేయడం సభా సాంప్రదాయానికి విరుద్ధము అవుతుంది.

(బెల్)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; ఎవరు మాట్లాడాలి,ఎవరు మాటలాడకూడదనేది

I will decide. Whether I am admitting it or not, it is at the discretion of the Chair.

శ్రీ సి,హెచ్. రాజేశ్వరరావు ; మేము నోటీసు ఇచ్చి మాటాడుతున్నప్పుడు, మధ్యలో జోక్యము కలగచేసుకొని మాట్లాడడం వక్ర మార్గం పట్టించి నట్లవుతుంది. ఇది మంచిదికాదు.

శ్రీ జి. లచ్చన్న ; అన్ఎంప్లాయిమెంటు గురించి మాటాడేందుకు అవకాశము ఇచ్చినప్పుడు, పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేయడంపై రూలింగ్.... ..

SRI N. JANARDHANA REDDY : You have heard the point of order of Mr. Sundararamaiah.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి ; ఏ సెక్షన్ ప్రకారం వారు మాటాడుతున్నారు ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; సారాంశము చెప్పడానికి వారికి హక్కు ఉందా లేదా ?

SRI N. JANARDHANA REDDY : Mr. Sundararamaiah wants some clarification He may be heard.

శ్రీ గౌతు లచ్చన్న ; సుందరరామయ్యగారు రెయిజ్ చేసిన పాయింటాఫ్ ఆర్డరుపై తమరు రూలు చెప్పారు. నా పాయింటాఫ్ ఆర్డరు ఏమిటంటే మేము ప్రవేశ

పెట్టిన నోటీసుపై మాట్లాడేందుకు తమరు అవకాశము ఇచ్చినప్పుడు, ఏ విధంగా అడ్మిట్ చేస్తారన్నది అది వేరు విషయం. కాని ముఖ్యమంత్రిగారు మధ్యలో లేచి మాట్లాడడం సభా సాంప్రదాయానికి విరుద్ధమవుతుంది. ఇప్పుడు ఇస్యూ ఏమిటంటే ఉద్రేకముతో ముఖ్యమంత్రిగారు ఇంత కాలము ఏమి చేశారని అన్నారు ? ఈ సంగతి ఎప్పుడు బయట పడింది ? ఇబ్రహింఖాన్ బయట పెట్టిన తరువాత మాకు తెలిసింది. ఒకరు చెప్పిన తరువాతనే ప్రభుత్వానికి తెలుస్తుందా అంతకు ముందు ఏమి తెలియదా ? మరి ఏమి చేస్తున్నారు ఇంతవరకు ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; డిస్ట్రైఇల్స్ నేను సీట్‌కు వచ్చినప్పుడు నా నోటీసుకు వచ్చింది. పూర్వాపరాలు నేను ఆలోచన చేయాలి.

శ్రీ గౌతులచ్చన్న ; ఇంతకాలము ఏమి చేశారని సి ఎం. గారు అన్నారు. ఇబ్రహింఖాన్ చెప్పేవరకు దాచి పెట్టింది మీరే.

MR. DEPUTY SPEAKER : It was brougot to my notice and let me consider that.

SRI G. SUNDARA RAMAIAH : Sir, Rule 63 is clarified by the Rule 65. I am quoting (vi) of Rule 65 which reads as follows : "(vi) the motion shall not anticipate a matter which has been previously posted for consideration. In determining whether a discussion is out of order on the ground of anticipation regard shall be had by the Speaker to the probability of the matters anticipated being brought before the Assembly within a reasonable time;"

There is no reasonable time

MR. DEPUTY SPEAKER : There is no relevancy in your point of order.

SHRI G. SUNDARARAMAIAH : Even they cannot participate in the discussion of the motion.

SMT. T. LAKSHMIKANTHAMMA ; Sir, nobody is denying the right of the opposition to speak At the same time, they cannot object the Chief Minister to say what he felt. The Chair has to protect both the sides. The Chief Minister has also got the right to say in this connection.

MR. DEPUTY SPEAKER : You are not allowing me to protect your rights. At one time, number people are raising of point of orders and asking for chance to speak How many point of orders I can hear at a time ?

శ్రీ పి. శ్రీరామమూర్తి ; రూలు 63 ప్రకారంగా యీ అడ్జర్నమెం మోషన్ ఎలౌవ్ చేయమని మెంబర్సు రిక్వెస్టు చేసిన తరువాత ఎలౌవ్ చేశామని తప్ అన్నారు. అందుచేత

What is the issue, Sir ? Let the Motion be read.

MR. DEPUTY SPEAKER : Under Rule 63 of the A.P. Legislative Assembly Rules, Sarvasri P. Sundaraiah, G. Latchanna, Ch. Rajeswara Rao, S. Jaipal Reddy, M. Venkaiah Naidu and M. Omkar have given a notice as follows :

"We are proposing that the business of the House be adjourned to discuss the following issue which is of urgent public importance :

"The grabbing of land in Hyderabad City and other parts of the State running in thousands of acres by persons occupying in high positions."

This is the Motion.

Sri K. Venkataramaiah : Sir, point of order.

Sri Ch. Rajeswara Rao : Sir, Mr. Baquer Aga has also signed the Motion, Sir.

Mr. Deputy Speaker : Yes.

Sri K. Venkatramaiah : Sir, everybody has got a right to give an adjournment motion. The Speaker has got the right to admit or reject the motion. There is no question of discussion on this. Nobody can speak over the merits of the motion. otherwise, it is a bad precedent.

Mr. Deputy Speaker : Under what rule you are speaking )

Sri S. Jaipal Reddy : There is no legal light in his point.

Sri M. Venkaiah Naidu : I take objection to his point of order, Sir,

Mr. Deputy Speaker : Let him finish the point.

Sri M. Venkaiah Naidu : We are objecting to his point of order. When once the Speaker has given his ruling, he cannot speak. Let the Chair not make any precedent.

Mr. Deputy Speaker : Let Mr. Venkataramaiah complete his speech. I will give my ruling.

శ్రీ కె. వెంకట్రామయ్య ; పైడి శ్రీరామమూర్తిగారు చెప్పిన తరువాత తమరు అడ్జరన్‌మెంటు మోషన్ చదివినారు. తరువాత దనిమీద రూలింగ్ యిచ్చే డిస్క్రెషన్ పవర్ డిప్యూటి స్పీకరుగారికి ఉంది. ఇపుడు యీ అడ్జర్నమెంటు మోషన్ ఎడ్మిట్ చేయడం జరిగింది. అట్లా ఎడ్మిట్ చేయకపోతే డిస్కషన్ పవర్ అన్నది ఉత్పన్నం కాదు.

It is s healthy precedent and practice also. Whether the motion is admitted or not, the discretion is with the Speaker. The Speaker has to exercise his discretion in this regard.

Mr. Deputy Speaker : On the merits of this, I can decide it now.

Sri M. Venkaiah Naidu : Sir, I am not going into the merits of the case.

హవుస్‌లో ఎడ్జర్నమెంటు నోటీసు ఇచ్చిన తరువాత దానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది, తరువాత చర్చ జరిగిన తర్వాత జరుగుతున్న సందర్భంలో స్పీకర్ అధారిటీని క్వశ్చన్ చేస్తూ ఉంటే ఇక్కడ మేము ఊరికే కూర్చోేము.

They are questioning the right of the Speaker.

Mr. Speaker. My stand is quite clear.

Sri M. Venkaiah Naidu : I also agree with your stand, Sir,

Sri K. Keseva Rao (Minister for Education) : Sir, I wish to enlighten the House on this issue, Sir. Rule 63 speaks about the adjournment motion We have got a right to speak. It is protected by Rule 65 which says about the right to move the Motion. Rule 63 only says what exactly the adjournment is The restrictions on the right to make motion is defined in Rule 65 in detail. Any issue that has just come before the Speaker cannot be taken up. Rule 65 (vi) Speaks in detail about it.

MR. DEPUTY SPEAKER : Let me tell you the procedure in Lok Sabha.

SRI K. KESHAVA RAO : If you want to cut me short and give me Lok Sabha practice, please do it aud I am prepared to sit down.

(INTERRUPTIONS)

SRI S. JAIPAL REDDY : I request you to give your opinion after hearing me.

MR. DEPUTY SPEAKAR : You are telling like that and other member are objecting that I did not give them any chance.

(INTERRUPTION)

SRI S. JAIPAL REDDY : I am going to answer that. Let me answer in terms of rules.

(ఇంటరప్షన్స్)

SRI S. JAIPAL REDDY : I am not over estimating the Education Minister. Please hear my submission.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) ; అధ్యక్షా, కౌన్సిల్ మెంబర్ పాయింటు ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చెయ్యవచ్చునా ? మినిస్టర్ కెపాసిటీలో ఆయన మాట్లాడవచ్చును. జవాబులు చెప్పవచ్చును. కాని పాయింటు ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చెయ్యవచ్చునా ?

**SRI P. JANARDHAN REDDY** : He cannot.

**SRI K. KESHAVA RAO** : If Omkar wants to know, the rule position I would say that a Minister is accountable to the House.

MR. DEPUTY SPEAKER : he has got every right. He can raise the point of order, but in the matter of voting alone he can refrain.

SRI K. KESHAVA RAO : I totally agree that the opposition Members can certainly join in the issue. You wanted to cut short and tell us that there is a practice in Lok Sabha. There is a very thin difference here.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ; అక్కడ కూడా దానిగుణగణాలలోకి వెళ్లరు,

Sri. K Keshava Rao : It arises out of Rule 65. This has been discussed in the presiding officers meeting as to what had happend in the Lok Sabha. Whether it is a matter of public importanance or not ? The Speaker does not have all the freedom to say that it is attached by that rule, There is no sanctity attached to the debate that you are going to have. The Speaker also is not within his own right to allow an adjournment motion sue moto at a time when he knew that a particular ordinance is coming before.

Dr. R.M. Manohar (Achampet) : You have to take a decision first.

(Interruptions)

Mr Deputy Speaker : I will take a decison independently. I don't want you or the opposition to guide me

Sri S. Jaipal Reddy : I would like to submit that the point of order was raised by the Hon'ble Members in the ruling party including the Education Minister. I regret to note the Education Minister is educated upto rule 65 only. He did not continue his education upto 67. I am also sorry to note that he has been appresiding member of the Upper House.

Sri B. Venkatram : I request him to look at Rule 66 also,

Sri S. Jaipal Reddy: That only means Venkatram is one step above. I am one step above Venkatram.

SRI B. VENKATRAM : Venkatram will always be forward.

Sri S: Jaipal Reddy : It depends on the angle which you view.

Sri B. Venkatram : It is foreward and it is background. You will look at the devil's angle, I will look at the angle's view.

Sri S. Jaipal Reddy : I don't believe in devils. I will look at human angle.

(Interruptions)

Sri R. M. Manohar I appeal to the Speaker to take a decision.

Sri S. Jaipal Reddy : Rule 65 relates to limitations upon

the question of allowing the adjournment motion. Now we are at the point of admisibility. I hope our learned members would understand the distincton between allowing and admitting. Under Rule 67 Sub Rule (i) see the first provise provided that the Speaker may if necessary hear the member concerned before refusing his consent under Rule 63 or holiding the motion as not being in order:" You have not expressed the opinion in regard to the admissibility. In regatd to the right of the Speaker to hear the Member before he gives ruling on the question of admissibility, his right is absolute, unqualitied and unquestioned. I hope our rulling members stands enilightened.

Sri K. Keshava Rao : Unfortunately Jaipal Reddy has been a student of literature only. Let me clear about Rule 67. It is about the mode of asking for leave to move an adjournment motion. After the right is decided it is open 'to interpretation, whether it is in public interest. Under Rule 67 if the Speaker so chooses it to be necessary 'Provided that the Speaker may if necessary hear the members concerned before refusing his consent under Rule 63 or holding the motion as not being in order.

Sri S. Jaipal Reddy : Speaker found it neccessary.

Sri K. Keshava Rao : You have a riget under 65. It is restricted by point 6.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మీరు రూలింగ్ ఇచ్చినప్పుడు గౌ. విద్యాశాఖామంత్రిగారు హౌస్‌లో లేరు. మేము చెప్పేది వినాలని తమరు రూలింగు ఇచ్చారు, అప్పుడు మంత్రిగారు సభలో లేరు.

Mr. Deputy Speakar : You would have been sitting in the lobbies.

Sri M. Venkaiah Naidu : He says ruling has been given.

శ్రీ కె. కేశవరావు ; రూలింగ్ ఇవ్వలేదు,

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ప్రాముఖ్యత కలిగిన విషయం. దాని ఔచిత్యం గురించి ప్రతిపాదకులు మాట్లడేందుకు మీరు అనుమతి ఇచ్చారు. ఎడ్మిసిబిలిటీ మీ నిర్ణయం క్రిందకే వస్తుంది.

MR. DEPUTY SPEAKER : I now allow the leaders who have given notice to say just two sentences each. I will take a decision as to whether I should admit or not.

SRI M. VENKAIAH NAIDU : It is in order. That is what we are asking all the time.

(interruptions)

SRI R.M. MANOHAR : We will not allow any discussion on this point.

MR. DEPUTY SPEAKER : I have got a discretionary power.

SRI R.M. MANOHAR : We want you should give ruling. you don't allow the discussion.

MR. DEPUTY SPEAKER : You cannot dictate terms to the Speaker like this. I have got my descretionary power.

ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేదు. లచ్చన్న గారు రెండు వాక్యాలు చెప్పండి.

శ్రీ గౌతు లచ్చన్న :- రెండూ కాంపౌండ్ సెంటెన్సులా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వ్యవహారం చేసుకోవడానికి ఎడ్జస్ట్‌మెంట్ ఉండాలి కదా. క్లుప్తంగా చెపితే బాగుంటుంది. చదివాము కాని సాటిస్‌ఫై కాలేదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి :- ప్రభుత్వం తరపునుంచి ఇనీషియేటివ్ తీసుకుని ప్రోబ్ చేయడానికి ఆర్డినెన్సు ఇస్యూ చేస్తే, ఈ మోషన్‌కు అవసరం ఏమి అనేది ఆలోచించాలని కోరుతున్నాను.

SRI V SOBHANADREESWARA RAO : What about my point of order?

MR. DEPUTY SPEAKER : I have allowed them to speak two sentences each, about the admissibility part of it. I have got the discretionary power. No ruling is necessary for that.

SMT. T. LAKSHMIKANTHAMMA : As a Speaker you should be impartial to both sides of the House, The impression should not go that somebody is supporting land grabbing and somebody is not. Everyone in this House is anxious, more anxious than the Opposition.

శ్రీ గౌతు లచ్చన్న :- అధ్యక్షా, శాసన సభ తొందరలో జరుగుతుంది అనగా ఆతృతగా హడావుడిగా ఆర్డినెన్సులు జారీ చేయడంలోనే సమస్య తీవ్రతను తమరు అర్థం చెసుకొవచ్చు. వారం పది రోజులలో శాసన సభ సమావేశము అవుతుందని ప్రకటనలో వచ్చింది. అయినప్పటికి హడవుడిగా ఈ ఆర్డినెన్సును జారీ చెసారంటే సమస్య తీవ్రతను గమనించే ఉంటారు. శాసన సభను కాన్ఫిడెన్సులోనికి తీసుకుని ఏదైన చేసి ఉన్నట్లయితే ఈ రోజున, ఈ ఆరడ్జన్మమెంటు తీర్మానం ప్రతిపాదించ వలసిన అవసరం ఉండేది కాదు. మీ పార్టిని ఏదో విధంగా మోరల్‌గా పొలిటికల్‌గా బందించాలని ఆర్డినెన్సు ఇస్యూ చేయడంలో తప్పు జరిగింది ఆరున్నర కోట్ల ప్రజలకు ఆందోళన సంచలనం కలిగించిన ఈ సమస్యను చర్చించడానికి తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు :- అధ్యక్షా, సభా కార్యక్రమాన్ని వాయిదా వేసి అత్యవసర సమస్య అయిన భూముల దురాక్రమణ గురించి ఈ సభ వారు చర్చించాలని మేము ప్రవేశపెట్టిన తీర్మాన ప్రాధాన్యత గురించి తమద్వారా సభకు మనవి చేస్తున్నాను. ఇదివల గత కొన్ని మాసాలుగా గత శాసన సభ సమావేశంలో వచ్చిన విశేషాలే కాకుండ, పత్రికలలో వచ్చిన విశేషాలే కాకుండా, అనేక మంది పెద్దలు, రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం ఉన్న వ్యక్తులు, మాజీ మంత్రులు రంగంలో ప్రవేశించి ముఖ్యంగా హైదరాబాద్ పట్టణానికి సంబంధించి భూముల దురాక్రమణ జరిగిందని జరుగలేదని రకరకాల చర్చలు జరగడంతో ఈ సమస్య మొత్తం రాష్ట్రానికే తలవంపు తెచ్చేదిగా అవమానకరంగా తయారైనది. రాష్ట్రంలో పట్టణాల్లో అనేక మంది ప్రబుద్ధులు ప్రముఖులు దుష్టమైన, దిగజారిన కార్యక్రమాలకు పాల్పడుతున్నారు, అవినీతికి పాల్పడుతున్నారు. రాష్ట్రనికి అపఖ్యాతి కలిగిస్తున్నారు. దీనికి కారకులు ఎవరు అనే దానిలోకి నేను పోవడంలేదు. రేపుబిల్లు చట్టం కావచ్చు, నివారణ జరుగవచ్చు. కాని ఈ నాడు బజారులోనికి వెళ్ళి ఎటుచూచినప్పటికి శాసనసభ సమావేశం అవుతుంది. ఈ సమస్య పరిష్కారం చేస్తుందని వెయ్యి కళ్ళతో చూస్తున్నారు. దీనిని ప్రధానమైన చర్చనీయాంశంగా తీసుకుని శాసన సభ చేయడానికి వీలుగా ముఖ్యమంత్రి తగిన వివరాలతో మాకు నోట్ అందించి తోడుపడాలని కోరుతున్నాను. ప్రత్యేకమైన ఈ సమస్య చర్చించే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- అధ్యక్షా గత నాలుగు మాసాలుగా ఈ సమస్య ఆంధ్ర దేశంలో ఉండే ఆరుకోట్ల ప్రజానీకాన్ని మాత్రమే కాక భారతదేశంలో ఉండే 60 కోట్ల ప్రజానీకాన్ని వేధిస్తున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :– ఇవన్నీ కాకుండ నేను ఏ విధంగా ఎడ్మిట్ చేయాలనేది చెప్పండి.

SRI S. JAIPAL REDDY : This is the biggest scandal in the history of Andhra Pradesh. This is our major contribution to the selected list of national scandals.

MR. DEPUTY SPEAKER : You can say that on the day when you are asked to speak on the Demands.

SRI S. JAIPAL REDDY : Sir, this is the biggest scandal in the history of Andhra Pradesh: It is a major contribution to the selected list of scandles at the national level......

(INTERRUPTIONS)

MR. DEPUTY SPEAKER :– You please come to the point, you should have told then and there itself.

SRI S. JAIPAL REDDY :– Sir, each man has his own style. I say on the very first day of my choice – on the very first occasion......

ముఖ్యమంత్రి గారు రెయిజ్ చేయలేదు. నేను చేశాను. ఇబ్రహింఖాన్‌పైన ప్రశ్న వేసినది మేము. హోమ్ మినిష్టరుగారు డిల్లీకి పలాయనం చిత్తగించారు వారు వచ్చేవరకు మేము ఊరుకొనలేదు. అంతా కదిలించినది మేము.

The credit should go to us.

SRI B. VENKATRAM:– Then, the credit of arresting should go to us also. We have also acted. My dear friend, if you have based upon only on the press reports, don't forget that there are reports against your friends also.

SRI S. JAIPAL REDDY :– O.K., Sir, welcome ! Let the C.M., come out with cotegorical declaration of the name...

SRI S VENKATSAM :– Leaders of Opposition are also involved. Don't forget about it.

(Interruptions).,

MR. DEPUTY SPEAKER :– I want to give my Ruling on this all this will not go into the records.

SRI S. JAIPAL REDDY :– Sir, if the Chief Minister's words are allowed into the records, what all I have said should also go on records. If you don't allow, we ourselves go to the Press.

(Interruption) by Sri Jaipal Reddy)

MR. Deputy Speaker :— This will not go into records. When I resctricted the time, you have to sit down please. you obey the chair

Sri S. Jaipal Reddy :— I have not come to the conclusion. I must also obey my conscious. The question which has been dominated the attention of the public, cannot be allowed to go caught free, on the very first day of the Session. I am not disobeying I cannot be allowed to go against my concious Sri T. Anjaiah the former Chief Minister said at his regieme that a list was prepared. Where is that list? Will the Hon'ble Chief Minister come out with that ?... . .... ... ...........

Mr. Deputy Speaker :— I have resticted your time.. Please sit down.

Sri Venkaiah Naidu :— Sir, I want to put a question to you. Who is interested in covering up this aspect ?

Mr. Deputy Speaker :— You please tell me the urgency part of it.

Sri S. Jaipal Reddy :— I am coming to the point Sir-the Hon'ble Chief Minister referred to the Opposition Members. Does he got the moral courage to come with the names of the Opposition Members ? I am challenging on the floor of this House.................................. ......................

Sri B. Venkatram :— I will tell you when adjourment motion's decision is given by the Hon'ble Speaker and when the discussion comes. I told you that' upon the information which is mentioned in certain newspapers you are basing. We have appointed a Tribunal. We have given an Ordinance, wherein the truth will come out whether it is opposition people or our party people. And in the same newspaper on which you have been mentioning - it is written obout opposition leaders also, whoever it is. That is what I said Why do you refer to only one side You must look to the other side also. You look to your own face.

Sri S. Jaipal Reddy :— I know how beautiful my face is is and you know how ugly your face is.

(INTERRUPTIONS)

As a person, Mr. Venkatram is beautiful - but as a Chief Minister, he is ugly.

శ్రీ పి. సుందరయ్య ; మీరు తమ డిస్క్రెషన్ ఉపయోగించి రూలింగ్‌ని యివ్వడానికి ముందు మా అభిప్రాయాలను తెలుసుకొనడానికి మాటలాడే అవకాశం మాకు ఇచ్చారు. ఏ కారణము చేతనో అధికారపక్ష సభ్యులు పాయింట్స్ ఆఫ్ ఆర్డర్‌ని రెయిజ్ చేయడం మొదలు పెట్టారు. ఆ విషయంలోకి నేను పోవదలచను. పాయింటు ఆఫ్ ఆర్డర్‌ని రెయిజ్ చేసే హక్కు అందరికివుంది. ముఖ్యమంత్రిగారు లేచి దీనిని గురించి వెంటనే చర్చించాలని అని వుంటే ఈ హౌస్‌కి, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుండేది. చర్చించడానికి అంగీకరించి వుంటే మీ పని తేలిక అయ్యేది. రూల్స్ ప్రకారము మీకు అధికారము వున్నప్పుడు ఇప్పటి వాతావరణములో అలా చేసి వుండ వుండవలసినది. ఆర్డినెన్సును జారి చేశామని ముఖ్యమంత్రిగారు అన్నారు, సంతోషము. ఇక్కడ అది వచ్చినప్పుడు చెప్పవచ్చును అంటున్నారు. వారం రోజులలో అసెంబ్లీ సమావేశము అవుతున్నపుడు ఆర్డినెన్స్‌ని జారి చేయవలసిన అవసరం వుందనుకొన్న ప్పుడు, ప్రజలను ఆందోళన పరుస్తున్న విషయం అనుకొన్నపుడు మొదట దీనిపైన చర్చను అలా చేసి వుంటే సమస్య తేలిక అయ్యేది. పదవులలో వున్నవారి గురించి, ప్రతిపక్షములో వున్నవారిగురించి పత్రికలలో వచ్చాయి అంటున్నారు. మాకు ఏ రాయి తగులుతుందో అదే వారికి కూడ తగులుతుంది. అందువల్ల ఇటువంటి సమస్యలు వచ్చి నప్పుడు మిగతా కార్యక్రమాలను వాయిదా వేసి చర్చించడము అవసరము. అందువల్ల దీనిపైన చర్చించడానికి అవకాశము ఇవ్వాలని మనవిచేస్తున్నాను. చర్చించకుండా వాయిదా వేస్తూ పోవడము మంచిదికాదు. అనేది దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి ; ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినట్లు మేము ఈ మోషన్ తీసుకురాకముందే ఇది ప్రధానమైన సమస్య కనుక ముందుగా ముఖ్యమంత్రి గారే ఒక స్టేటుమెంటు ఇచ్చి తరువాత చర్చ ప్రారంభించి వుంటే బాగుండేది. మాజి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు, తాను ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఈ ల్యాండ్ గ్రాబర్స్‌యొక్క లిస్టు తయారు అయినదని చెప్పారు. ఆ లిస్టు వుండగా ఇప్పుడు ఈ ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తున్నారు ? ఎసంబ్లీ వారం రోజులలో సమావేశం అవుతుందనగా ఆర్డినెన్సు ఇస్యూ చేశాడు అలా ఇస్యూ చేయడం లీగలా ?

Technically speaking it is . ....... .. quite clear that he was guilty of terrible impropriety.

వారిని ఆర్డినెన్సు తెచ్చే ముందు ప్రతిపక్ష నాయకులలో సంప్రదించండి అని చెప్పా.

If he is honest and earnest about this land grabbing racket he should consult. Why did he not consult ?

మనకు ప్రజాభిప్రాయం పట్ల లవలేశమంత గౌరవం వున్నా ఈ బిజినెసును ఎడ్జరన్ చేసి అతి ప్రధానమైన ఈ విషయమును చర్చించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు ; బిజినెసును ఎడ్జరన్ చేసి ఈ విషయాన్ని ఎందుకు అత్యవసరంగా చర్చించవలసివున్నదో ముందు పరిశీలించాలి. ఒకటి ఈ ఆరోపణలు మంత్రుల మీద వున్నాయి. రెండు అధికారులమీద కూడా ఆరోపణలు వున్నాయి. కొంతమంది వ్యక్తులు, ఐ.పి.ఎస్. అధికారులు కూడా వున్నారు మూడవది ఒక వ్యక్తి నన్ను మంత్రి బ్లాక్‌మెయిల్ చేశారని స్పష్టంగా ప్రకటించారు. ఒక మాజీ మంత్రి ఒక వ్యక్తిని అరెస్టు చేయడానికి ఒక మంత్రి అడ్డం వచ్చారని చెప్పారు. ముఖ్యమైన వ్యక్తులు, ప్రస్తుతం అధికారంలో వున్నవారు, అధికారం నుండి దిగిన వారు ఇన్‌వాల్వ్ అయిన కుంభకోణం విషయం ఇది. ఈ విషయంలో శాసనసభ ఏమి చేయబోతున్నది అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. అందుకు వున్న సాక్షాధారాలను వమ్ము చేయడానికి, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వమ్ము చేయటానికి మేము ఈ మోషన్ తీసుకువచ్చాము, ఎవరైనా సరే, వారి భరతం పడతానని ముఖ్యమంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. నాకూ నా మాదిరి పెద్ద స్టేటుమెంట్సు ఇవ్వడం లో ఘనుడు. వారు సిన్సియర్ అయితే ప్రతిపక్ష నాయకులను పిల్చి ఏ ఏ యాస్పెక్ట్స్ కవర్ చేయవలసి వుందని ఆర్డినెన్స్ జారి చేయకముందె సంప్రదించి వుండవలసింది. పలానా వ్యక్తిని అరెస్టు చేయవలసిందని కేంద్ర మంత్రి ఒకరు చెప్పారని మాజీ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారంటే.......

MR. DEPUTY SPEAKER :— Don't attribute motives. Will you please resume ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇంకా ఎవరెవరు వున్నారో బయట పెడతామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి వుంటే దీనిని వెంటనే చర్చకు తీసుకోవాలి. కాని వారికి ఆ దమ్ము లేదు.

I am not making any allegations. If he is serious and sincere, let him publish the names of the people who are involved.

కేవలం మాటలుచెప్పి కాలక్షేపం చేస్తే బాగుండదు. ప్రజాభిప్రాయంపై కొంచమైనా గౌరవముంటే ఈ మోషన్‌ను ఎడ్మిట్ చేయవలసిన అవసరంవుంది. ముఖ్యమంత్రిగారు దీనిని సీరియసుగా తీసుకొని దీనికి అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : ఇదివరకు వారు స్వాధీనం చేసుకున్న భూమిలో ఈ మధ్య 200 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. దానిని ల్యాండ్ గ్రాబర్స్ అమ్మిన దానిని రెగ్యులేటు చేయడానికి పెద్ద కుట్ర జరుగుతున్నది. అందువల్ల ఆ 200 ఎకరాలు కూడా పోయే ప్రమాదం వుంది. కనుకనే ఇప్పుడు ఈ అర్జెన్సీ వచ్చిందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం ; అధ్యక్షా, నన్ను ఎడ్మిజిబిలిటి గురించి మాట్లాడ మంటారా లేక సభ్యులు లేవదీసిన విషయాలకు సమాధానం చెప్పమంటారా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; ఎడ్మిజిబిలిటి గురించి చెప్పండి.

శ్రీ బి. వెంకట్రాం ;- ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దురాక్రమణ దారులను తొలగించటానికి కృత నిశ్చయంతో వుంది, ఆ విషయం గతంలో కూడా చెప్పివున్నాము. నాలుగు సంవత్సరాలనుండి తాము పట్టుపడుతున్నట్లు ఒక సభ్యులు చెప్పారు, కాని నేనైతే వినలేదు. మేము పూర్తిగా ఈ విషయంలో పట్టుదలగా వుంది. ఇబ్రహింఖాన్‌ను అరెస్టు చేసే విషయంలోని పట్టుదలగా వున్నాము మిగిలిన వారిపై చర్యలు తీసుకునే విషయంలో పట్టుదలగా వున్నాము. ఒక వ్యక్తి భూమిని తీసుకుని రాత్రికి రాత్రి ప్రహరిగోడ కడితె దానిని పగలగొట్టించి ఆ భూమిని గవర్నమెంటుకు అప్పగించాము. ఈ విషయంలో నిర్దుష్టమైన చర్యలు తీసుకుంటామని మనవిచేశాము. కేవలం పత్రికలలో వచ్చే వార్తలను బట్టి ప్రొసీడ్ కావాలంటే ఒక్కొక్కసారి సరైన అభిప్రాయం వుండవచ్చు. ఒక్కొక్కసారి సరైన అభిప్రాయం లేకపోవచ్చు. ఒక్కొక్క సారి సరైన ఇన్ఫర్మేషన్ వుండవచ్చు. ఒక్కొక్కసారి వుండకపోవచ్చు. ఆరోపణలు ఉభయ పార్టీల వారి మీద కూడా రావచ్చు. నేను మనవిచేసేదేమంటే ఈ ఈ విషయాన్ని పార్టీ రీత్యా ఆలోచించే అవకాశమూ, అవసరమూ లేదు. దురాక్రమణ దారు ఎవరైనా దురాక్రమణదారునే అనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది. న్యాయమైన విచారణ జరగడం కోసమే ఒక ట్రిబ్యునల్‌ను ఎప్పాయింట్ చేయడం జరిగింది. రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఆల్లాడి కుప్పుస్వామి. రామిరెడ్డిగార్లతో ట్రిబ్యునల్ ఏర్పాటుచేశాము. ఆర్డినెన్స్ ఇష్యూ చేయడానికి ఎందుకు తొందర పడ్డారని సభ్యులు అడిగారు. ఆర్డినెన్స్ విషయం ఇంతకుముందే ప్రొసెస్‌లో వుంది. ఆలస్యం చేయకూడదు. లాస్ అవుతుంది

అని సభ్యులంతా అంటున్నారు. ఒక రాత్రిలో చేతులు మార్చవచ్చు. మీ అందరకూ ఎంత ఆసక్తి వున్నదో అంతా ఆదుర్దా మాకూ వున్నది కనకనే మేము ఆర్డినెన్సు ఇష్యూ చేశాము. మంచి కోసమే చేశాము.

to err on the right side is always preferable for the sake of people.

ఆక్షేపి మా ఉద్దేశ్యం. అసంబ్లీ సమావేశానికి నోటీసు బహుశా ఇవ్వవచ్చు అనే ఉద్దేశం వుండి కాని అప్పటి నోటిఫికేషన్ ఇవ్వ కాలేదని మనవిచేస్తున్నాను.

Not to loose time in this matter, we have passed an Ordinance.

మంచి కోసం చేసిన ఈ ఆర్డినెన్సు గురించి అపొజిషన్‌లోని పెద్దలు ఎందుకు ఇలా అంటున్నారో నాకు అర్థం కావడంలేదు. రేపు ఎలాగు బిల్లు పెట్టబోతున్నాము, విపులంగా చర్చించబోతున్నాము కనుక ఈ ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను తిరస్కరించవలసిందిగా లేదా వారే ఉపసంహరించుకోవలసిందిగా మనవిచేస్తున్నాము.

శ్రీ గౌతు లచ్చన్న : అధ్యక్షా, తమరు ఆలోచించి రూలింగ్ ఇవ్వండి, అవసరమైతే కొంత టైము తీసుకుని ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మంచి పెద్దలు విచారించి రూలింగ్ ఇవ్వాలంటే సోమవారం ఇస్తాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి : ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. వారి సమాధానం అసంతృప్తికరంగా అక్రమంగా కొంతవరకు అసంగతంగా వుందని సవినయముగా మనవి చేస్తున్నాను.

MR. Deputy Speaker : I will make a detailed study and give my ruling on Monday.

శ్రీ గౌతు లచ్చన్న : ఈ సమస్య ప్రధానమైనది. ఈ రోజే చర్చకు తీసుకోవాలని చెప్పాము. మీరు సోమవారమున రూలింగు వాయిదా అంటే చర్చ ఎలా వుంటుంది ? ఈ రోజు చర్చ జరిగితే యీ రోజే రూలింగు ఇవ్వండి.

RULING Mr. Deputy Speaker : I give the ruling.

Sarvasri P. Sundarayya, Lachanna, Jaipal Reddy, Ch. Rajeshwar Rao, Venkayya Naidu and Omkar have given notice under Rule 63 proposing that the business of the House be adjourned to discuss "grabbing of land in Hyderabad city and in other parts of the State running into thousands of acres by persons occupying high positions.

It may be stated that the Adjournment Motion to be admitted must be urgent, it must have arisen suddenly in the nature of emergency. A matter which has been continuing for some time cannot be raised through an Adjournment Motion. The matter raised by the Members has not occurred suddenly in the nature of emergency.

No doubt the matter raised by the Members has come into light as alleged by the Members only recently and as such an opportunity for its discussion should be taken up at an early time. But according to the conventions a matter even if it is of very recent occurrence cannot be admitted if an opportunity is given to raise it in the ordinary course of business within a reasonable short time. According to Rule 65 (vi) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the motion shall not anticipate a matter which has been previously posted for consideration. In determining whether a discussion is out of order on the ground of anticipation, regard shall be had by the Speaker to the probability of the matters anticipated being brought by the Assembly within a reasonable time. As already mentioned in the agenda dated 9.7.82 Sri N. Janardana Reddy, Minister for Revenue and Power will be laying on the Table a copy of the Andhra Pradesh Land Grabbing (Prohibition) Ordinance, 1982 as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India and as such the matter is seized by the House and when the Bill and the Bill replaced by the Ordidance will be taken up within a reasonable time. the matter raised by the Members attracts Rule 65 (6) of the Rules of Procedure and as such I refuse to give consent under Rule 63.

శ్రీ పి. సుందరయ్య ; అధ్యక్షా, మీ రూలింగుకు గౌరవం ఇస్తూ క్వశ్చన్ చేయడం లేదు, కాని ఒక ప్రక్క అత్యవసర పరిస్థితి లేదని ప్రభుత్వమే చెబుతూ మరొకవైపు అత్యవసర పరిస్థితి వుందని ఆర్డినెన్సు ఇచ్చారు. దానిని వెనువెంటనే చర్చకు తీసుకోకుండా రేపు టేబులు మీద పెడుతామంటే, — అప్పుడు దెబ్బలాడేది దెబ్బలాడుతాము అది వేరే సంగతి ప్రజలను ఆందోళన పరిచే యీ సమస్యపై వెను వెంటనే చర్చ చేయడానికి అవకాశం ఇవ్వనందున ప్రభుత్వం యొక్క చర్యకు నిరసన తెలుపుతూ యీ సభ నుండి తాత్కాలికంగా కొన్ని నిమిషాల కొరకు వాకౌటు చేస్తున్నాము.

శ్రీ గౌతు లచ్చన్న : ఇటువంటి అత్యవసర విషయముపై చర్చకు అవకాశం లేకపోవడం విచారకరము. మీ రూలింగు మీద వుంచవలసిన గౌరవం వుంచుతూ మా అసమ్మతిని తెలియజేస్తూ వాకౌటు చేస్తున్నాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : అధికార పక్షమువారు ప్రధాన సమస్య పట్ల బాధ్యతాయుతంగా ప్రతిపక్షాలతో సహకరించి చర్చించే బదలు ప్రక్కదారులను పట్టించే వక్ర మార్గాలను అనుసరించిన విధానాన్ని ఖండిస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి ; మేము మోషను తీసుకురాకముందే ప్రభుత్వము వారు స్వయంగా యీ విషయాన్ని మొట్టమొదట ప్రస్తావనకు తీసుకురావలసిన మాట. అలా గాకుండా మేము చెప్పినా కూడ చర్చకు అవకాశం ఇవ్వనందున నిరసన తెలుపుతూ వాకౌటు చేస్తున్నాము.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు : అధ్యక్షా, మీరు రూలింగు ఇస్తూ, హౌసులో రేపు చర్చకు వస్తుంది కాబట్టి ఈ ఎడ్జర్న్‌మెంటు మోషనును త్రోసివేస్తున్నామన్నారు. ఈ హౌసులో ఆర్డినెన్సును తీసుకువచ్చే వారిపైని వారి పార్టీ సభ్యులే తీవ్రమైన ఆరోపణలు చేసివున్నారు ల్యాండు గ్రాబింగ్‌కు సంబంధించి మంత్రిగారి మీద ముఖ్యమంత్రి గారి మీద ఆరోపణలు చేస్తున్నారు. వారు న్యాయంగా విచారణ జరుపుతారనే నమ్మకం మీకు ఏమైనా కలిగిందేమో నాకు మాత్రం అర్థం కాలేదు. ఈ ల్యాండు గ్రాబింగ్ జరిగిన కేబినేటులో యీ ముఖ్యమంత్రిగారు మంత్రిగా వున్నారు. ఈ ప్రభుత్వం ఇంతకుముందే దీనిని కవరప్ చెయడానికి ప్రయత్నం చేసింది. ఇక్కడ యీ హౌసులో కనీసం చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాలరాచి ముఖ్యమంత్రిగారు తమ సహచరులను కాపాడడానికి, యీ విషయాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నము చేస్తున్నది యీ ప్రభుత్వం. ముఖ్యమంత్రిగారి వైఖరికి నిరసన తెలుపుతూ యీ సభ నుండి వాకౌటు చేస్తున్నాము,

(Interruption by Sri P. Janardhana Reddy)

**Mr. Deputy Speaker :** What you said will not go into record. You are disobeying the Chair.

శ్రీ పి. జనార్ధనరెడ్డి ; నో సర్, మీకు వ్యతిరేకం కాదు.

You are not a land grabber.

ఇ మిమ్ములను వ్యతిరెకించడం లేదు, మీరు మా అధ్యక్షులు, ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసిరి)

(Inturruption)

Mr. Deputy Speaker : I am not allowing, they should have some decency

శ్రీ గౌతు లచ్చన్న ; అది కొంచెం అధికార పక్షంవారు ఆలోచించుకుంటే మంచిది.

శ్రీ బి. వెంకట్రాం ; అధికార పక్షం బాగా ఆలోచిస్తుంది. మీ పబ్లిసిటి కొరకు మీరు చెబుతున్నారు. మేము చేసే పనులకు మీకు పబ్లిసిటి కావాలి అని ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న ; పబ్లిసిటి కోరిక అధికార పక్షానికి ఏమీ లేదా ?

శ్రీ బి. వెంకట్రాం ; లేదు.

శ్రీ గౌతులచ్చన్న ; రామ రామ, ఏమి లేదా ?

శ్రీ యం. ఓంకార్ ; ముఖ్యమంత్రిగారు సభ్యులను ఎందుకు అలా చేస్తున్నారని చెప్పిన మాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను, స్పీకరుగారి పైన వత్తిడి తెచ్చే పద్ధతిలో చేబుతున్నారు.

SRI B. VENKATRAM : I have got a right to submit, you cannot command.

SRI M. OMKAR : You are commanding.

SRI B. VENKATRAM : I am not commanding, I have not commanded.

## CALLING ATTENTION MATTERS

re.: Indiscriminate Police Firing at Garbham Village in Srikakulam District on 1.7.1982.

శ్రీ వి. వెంకట్రాం ; అధ్యక్షా, గర్భాంలో 1.7.82వ తేదీన జరుపనున్న బంద్‌లో పాల్గొన వలసిందిగా కోరుతూ ప్రచురించిన 29.6.1982వ తేదీల ముద్రిత కరపత్రాలను విజయనగరం జిల్లా, చీపురుపల్లి తాలూకా, గర్భాం గ్రామస్థులు, యువ జన సంఘం వారు 30.6.1982వ తేదీన పంచిపెట్టారు. ఆ కరపత్రంలో టి.ఎన్.వై. 8649 నెంబరు పదివేలు బస్సువారు 9.6.82 వ తేదీ రాత్రి 8.00 గంటలప్పుడు ఆ బస్సులో ప్రయాణం చేస్తుండిన ఒక చంటి పిల్ల తల్లిని గర్భాం బస్సు స్టాండులో కాకుండా శ్మశానవాటిక దగ్గరలో దించిపోయారు, అందుమీదట 10.6.1982 వ తేదీన గ్రామస్తులు ఈ విషయమై బస్సువారిని అడిగారు. అయితే 9.6.82వ తేదీన బస్సు స్టాండులో బస్సును నిలుపనందువల్ల ఎద్దుల బండ్లను అడ్డంగా పెట్టి బస్సును అ గించి కండక్టర్‌ను దుర్భాషలాడినట్లు బూదరాయవలస పోలీసు స్టేషనులో బస్సు డ్రైవర్ చేసిన ఫిర్యాదు మీద భారత శిక్షాస్మృతి 147, 341 వ విభాగాల క్రింద నెం. 1/82 నేరంగా కేసు నమోదు చేశారు. నిందితులలో ఇద్దరిని ఆ రోజున, మిగిలిన నిందితులను ఆ మరునటి రోజు అరెస్టు చేశారు.

1.7.82వ తేదీన గర్భాం గ్రామంలో బంద్ ఉన్నందున ప్రైవేట్ బస్సు టి.ఎన్.వై. 8049 ని. 1.7.82వ తేదీన నడుపలేదు. 30.6.1982 వ తేదీన చీపురుపల్లి పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గారు 1.7.82వ తేదీన గర్భాం గ్రామానికి వె అక్కడ శాంతి భద్రతల పరిస్థితి చూడవలసియున్నందున ఆ రోజు ఉదయం 6.0 గంటలకు సిద్ధంగా యుండవలసిందిగా చీపురుపల్లి తహసిల్దారును, ఎక్సిక్యూటివ్ మెజిస్ట్రేటును, కోరారు. ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుపకుండా బంద్ ప్రశాంతంగా జరిగిపోవాలనే ధ్యేయంతో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టరు, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు, ఇద్దరు సబ్ ఇన్స్‌పెక్టర్లు సాయుధ రిజర్వు పోలీసు దళం ఒకటి, స్థాని పోలీసులు ఆ గ్రామంలో ఉండినారు. గర్భాంకు పోయే కాలిదారి కూడలి వద్ద సుమా ఒక వేయి మంది గుమికూడి అక్కడ తిష్ట వేసుకొని కూర్చున్నారు. చీపురుప తహసిల్దారు, పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టరు రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కల్గిం వద్దని వారిని కోరారు. అయితే, అచ్చట గుమికూడిన ప్రజలు అక్కడ నుండి వె డానికి తిరస్కరించారు. అప్పుడు బైర్లపురంవైపు నుండి వస్తుండిన నెం. ఎ.డి. 8217 లారీని ఆ గుంపులోనివారు ఆపారు. సర్కిల్ ఇన్స్‌పెక్టరు, తాహసిల్దారు ఎం చెప్పినప్పటికి గుంపు ఆ లారీని పోనివ్వలేదు, దానిమీదట తహసిల్దారు, ఎగ్జిక్యూటి మెజిస్ట్రేటు ఆ గుంపు చట్ట విరుద్ధంగా గుమికూడినట్లు ప్రకటించి లాఠీ చార్జి చేయవ సిందిగా ఉత్తర్వు చేశారు. తగు హెచ్చరిక చేసిన మీదట లాఠీ చార్జీ జరిపారు. ఇ నిష్ప్రయోజనమైంది. ఆ తరువాత తాహసిల్దారు తగువిధంగా హెచ్చరికలు చేసిన మీద

తుపాకులను గాలిలోకి పేల్చవలసిందిగా ఆదేశించారు. అప్పుడామూక పోలీసు వారి మీదికి రాళ్లు రువ్వడమే కాకుండా ఇతర ఆయుధాలు విసిరారు. 5 సార్లు గుండ్లు గాలిలోకి పేల్చినా లాభంలేకపోయింది. ఆ తరువాత 410 మస్కెట్ల గుండ్లు యింకో నాలుగు మార్లు గాలిలోకి పేల్చినప్పటికీ ప్రయోజనం లేక పోయింది. గుంపు రాళ్లు రువ్వడం తీవ్రతరం చేయడంతో తాహసిల్దారు, సర్కిల్ ఇన్స్పెక్టరు సబ్ ఇన్స్పెక్టరు మరి కొంతమంది పోలీసువారు గాయపడ్డారు. అప్పుడు పోలీసులు ఆత్మరక్షణ కోసం వారిపై కాల్పులు జరిపారు. ఫలితంగా నలుగురు క్రింద పడిపోయారు. గుంపు చెల్లాచెదురై వెళ్లిపోయే సూచనలు కన్పించాయి. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వెంటనే కాల్పులు ఆపమని ఉత్తర్వులిచ్చారు. గాలిలో 5 సార్లు, 4 మస్కెటు రౌండ్లతో సహా మొత్తం 19 రౌండ్లు కాల్పులు జరిగాయి. కాల్పుల్లో శ్రీ బూతు పరాసీ శ్రీ తద్ది నారాయణ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. శ్రీ బర్మల అప్పలస్వామి, శ్రీ చందక అప్పలస్వామి అనే వారు ఇద్దరు చీపురుపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోతూ వెళ్లుతుండగా చనిపోయారు. గాయపడిన 7గురు వ్యక్తులకు చికిత్స జరుగుచున్నది. వారిలో ఇద్దరు విజయనగరంలోను యిరువురు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోను, ముగ్గురు విశాఖపట్నంలోని కె జి. ఆసుపత్రిలోను చికిత్సపొందుతున్నారు. స్వల్పంగా గాయపడిన మరో 5గురిని ఔట్ పేషెంట్లుగా చికిత్స చేసిన అనంతరం డిశ్చార్జిచేశారు. విజయనగరం కలెక్టరు ఆ సంఘటనపై మెజిస్టీరియలు విచారణ జరుపవలసిందని విజయనగరం సబ్‌డివిజనల్ మెజిస్ట్రేటును ఆదేశించారు. 68 మంది వ్యక్తులను అరెస్టు చేసి, ఆ పిదప బెయిలుపై విడుదలచేశారు. కేసు దర్యాప్తుజరుగుతున్నది. కలెక్టరు, జాయింట్ కలెక్టరు సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు 1982 జనవరి 1వ తేదీన గ్రామాన్ని సందర్శించి గాయపడినవారి చికిత్సకు ఏర్పాట్లు గావించారు, ఎప్పటివలె బస్సులు నడుస్తున్నాయి. వారపుసంత జరిగింది. మామూలు పరిస్థితినెలకొన్నది. తొలుత 1.7.82 చీపురుపల్లి, కొండపాలెం, గర్భాం గ్రామాల్లో విధించిన 144వ సెక్షనును 4 7.82 ఉపసంహరించారు. గ్రామములో యిప్పుడు ఎలాంటి తీవ్ర పరిస్థితిగాని లేదు.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి ; అధ్యక్షా, చిన్న చంటిపిల్ల తల్లి బస్‌లో ప్రయాణం చేస్తూ ఉండగా స్టేజిలో దించకుండా దూరంలో దించడం జరిగింది. ఆ విధంగా దించిన తరువాత గ్రామ ప్రజలు వెళ్లి ఎందుకు దూరంగా దించారని రిప్రజంటు చేయడం జరిగింది. అప్పుడే వెంటనే అది పరిష్కారం చేస్తే బాగుండేది. పరిష్కారం చేయని కారణంగా 6వ తేదీన బంద్‌కు పిలిచారు. శాంతియుతం బంద్ జరుగుతున్నది. గొడవ ఏమి లేదు. కాని ఆ గుంపుపైన నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరపడం జరిగింది. మొదట లాఠి చార్జికి ఆర్డరు ఇవ్వకుండా ఈ విధంగా కాల్పులు జరుపడం జరిగింది.

ఎలో ఆరుగురు మరణించారు. ఏడుగురుకు గాయాలు తగిలాయి. ఇది పరిష్కారం ష్యే మార్గం ఆలోచించకుండా ఈ విధంగా నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరపడం రైనది కాదని మనవిచేస్తున్నాను. తహశీల్దారుగారు, సర్కిల్ ఇన్స్పెక్టరుగారు ఉద్దేశ -ర్వకంగా కాల్పులు జరపడం జరిగింది. కాబట్టి వారిని వెంటనే సస్పెండు చేయ లసిన అవసరం ఉంది. ఈ సంఘటనమీద న్యాయ విచారణ చేయ వలసిన అవసరం ది. ఈ సంఘటనమీద న్యాయ విచారణ చేయవలసిన అవసరం ఉంది. మెజిస్ట్రీరియల క్వయిరి ప్రారంభించారని చీఫ్ మినిష్టరుగారు చెప్పారు దానివల్ల ప్రయోజన ండదు. కాబట్టి న్యాయ విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను. ఈ బంద్ శాంతి తంగా జరుగతూ ఉంటే కాల్పులు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు యడానికి ఒక ప్లాను ప్రకారం ఇవన్నీ జరుగుతున్నాయి. అది చీఫ్ మినిష్టరు రు గమనించాలి. మన రాష్ట్రం పోలీసు రాజ్యంగా మారిపోతున్నదనే విషయం చీఫ్ నిష్టరుగారు గమనించాలి. మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియో ప్రకటించలేదు వారికి పె మినిష్టరుగారు ఆర్థిక సహాయం ప్రకటించాలని మనవిచేస్తున్నాను. ఇందులో గాయ డినవారికి కూడా ఆర్థిక సహాయంచేయాలి. చీఫ్ మినిష్టరుగారు పునరాలోచించి న్యాయ చారణ జరిపించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ ; గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటు గాస్తె ఇంక వేరే ఆధారాలు అవసరంలేదు. స్టాప్ ప్రయివేటు బస్ యజమానుల ఒక్క అహంకార పూరితమైన చర్యలను ఎదిరించకుండా, వారు సాగించే అక్రమ ర్యలకు తోడ్పడే విధంగా, ప్రజలు లొంగి ఉండడానికి చేసినటువంటి దుర్మార్గపు ల్పులు తప్ప మరొకటి కాదు. ఇందులో శాంతిభద్రతల సమస్య కాని పోలీసుమీద ర్జన్యం చేశారని చెప్పే ఆరోపణలు కాని సత్యదూరము అని చెప్పవలసి ఉంటుంది. జక్టు టు కరక్షను — ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 19 తూటాలు పేల్చారు. అందులో ముందు పేల్చారు. తరువాత జనం పారిపోతే చనిపోయినవారు, గాయపడినవారు కింద పడిపోయిన తరువాత ఇంకొక 5 పేల్చారు. అంటే 10 తూటాలు గాలిలో ల్చారు జనం మీద 9 తూటాలు పేల్చారు. నలుగురు మరణించారు, ఎడుగురు గాయ డ్డారు. 9 తూటాలతో 11 మందికి దెబ్బలు తగిలాయి. దీనిని ఏ రకంగా నమ్మ ంటారు ? ఎంతో ఉన్నతమైన పోలీసు అధికారులు ఉన్నచోటనే, జిల్లా మెజిస్ట్రేటు ంటి వారు ఉన్నచోటనే ఫైరింగుకు ముందు అనుసరించవలసిన కనీస ప్రొసీజరు నుసరించలేదని పెద్దపెద్ద నగరాలలో జరిగినటువంటి సంఘటనల గురించి ఇక్కడ ర్చకు వచ్చాయి, గర్భం గ్రామంలో తాలూకా మెజిస్ట్రేటుగారు మొట్టమొదట లాఠీ ర్జికి అనుమతి ఇచ్చారా ? తరువాత గాలిలో కాల్పులకు అనుమతి ఇచ్చారా ? తరువాత

గుంపులమీద కాల్పులకు అనుమతించారా ? అసలు ఈ రకంగా విచక్షణారహితంగా కాల్పులు జరపడంవల్ల 11 మందికి దెబ్బలు తగిలాయి, నలుగురు చనిపోయారు. ఇది ఈ రాక్షసత్వాన్ని సమర్ధించుకొనడానికి చెప్పే కుంటు సాకు తప్ప ఇంకొకటి కాదని మనవిచేస్తున్నాను.

ఇటువంటి తీవ్రమైన విషయం ఉన్నప్పుడు మనకు ఒక సాంప్రదాయము ఉంటూ వచ్చింది. అది న్యాయవిచారణ జరపడం అనేది. ఇక్కడ పోలీసువారు ధనికులకు ప్రయివేటు బస్సు యజమానులకు వత్తాసుగా నిలబడి ప్రజలను పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపారు. బస్సు ఆపవలసినచోట ఆపకుండా ఎక్కడో స్మశానం వరకు తీసుకు వెళ్లి చంటిపిల్ల తల్లిని, ఒక ఆడపడుచుని అక్కడ వదలి పోయినందుకు ఆ నేరానికి బస్సు యజమాని మీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పలేదు. అక్కడకు తాసీల్‌దారుని గాని, మెజిస్ట్రేటునిగాని ముందుగానే రమ్మనిపిలవడంలో అసలు ఉద్దేశమేమిటి ? ప్రజలను భయపెట్టి కాల్చి చంపాలని ముందుగానే వేసుకున్న ఒక పథకం మాత్రమే అనేది ముఖ్యమంత్రిగారు చదివిన స్టేటుమెంటువల్లనే స్పష్టమవుతున్నది. ఆ చంటి బిడ్డ తల్లిని ఎక్కడో విడిచిపెట్టి పోయినందుకు అతనిమీద ఏమీ విచారణ జరగలేదు. ప్రజలను భయపెట్టాలి అనే దురుద్దేశంతోనే ఇది అంతా జరిగింది. నలుగురి ప్రాణాలు పోయాయి. మనుషుల ప్రాణాలు పోయిన తరువాత కూడా జుడిషియల్ ఎంక్వయిరీ వేయకపోతే అసలు ఆ జుడిషియల్ ఎంక్వయిరీ ప్రొవిజన్ ఎందుకు ఉన్నట్లు ? నలుగురు ప్రాణాలు పోయినా జుడిషియల్ ఎంక్వయిరీ వేయరా ? వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. శాస్మన వాటికలో ఒక ఆడబిడ్డను వదిలిపోయినందుకు ఏమి చర్య తీసుకున్నారో యి ఎంక్వైరీ చేయించాలి. దీనిలో సరి అయిన న్యాయం జరిగేందుకు జుడిషియలు యి ఎంక్వైరీ వేయించమని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి (టెక్కలి ; అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చదివిన స్టేటుమెంటు కేవలం మానవ హంతకులు నరరూప రాక్షసులు పోలీసు వారు తాహసీలుదారుగారు వారి తాలూకు నిర్దోషిత్వాన్ని ఇందులో దోషులము గాము అని నిరూపించుకోడానికి తయారు చేసి ఇచ్చిన తప్పుడు రిపోర్టుగా ఉన్నది. శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన ప్రాంతం. ఆ ప్రాంతంలో అమాయకులు చాల ఎక్కువ మంది ఉన్నారు. ఆ బస్సు ఓనరు శ్రీరామమూర్తిగారు ఒక భూస్వామి. దొంగ వ్యాపారి తాహసీలుదారుగాని పోలీసువారు గాని వారి చేతులలో ఉన్నారు. వారికి ఎదురు చెప్పే ఆస్థత ప్రజానీకానికి లేదు ఇది అంతా వీరు కావాలని చేసిన దారుణ కాండ. నేను రెండవ తేదీన ముఖ్యమంత్రిగారికి ఒక మెమొరాండం పంపించాను. అక్కడ తాసీలుదారుని పోలీసులను అందరిని సస్పెన్షన్‌తో పెట్టి వెంటనే న్యాయవిచారణ జరిపితేగాని అసలు

విషయం బయటపడదు అని ప్రజల ఉద్దేశం అని మనవి చేస్తున్నాను. ఇంత దారుణమైన సంఘటన, మూగ జీవాలపైన కాల్పులు భవనంగా మామూలులోనే జరగడం వారు చని పోయి వారి కుటుంబాలకు ఏ విధమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించక పోవడమే కాకుండా వారు ఇచ్చిన రిపోర్టుని ఈ నిండు సభలో చదవడం మంచిదికాదు. ప్రజలలోని భయ ఆందోళనలను తొలగించి శాంతి భద్రతలు కాపాడడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ భవనం వెంకట్రాం : అధ్యక్షా, నేను ఇందాక సవినయముగా అన్ని విషయాలు మనవిచేశాను. ఈ విషయంలో తగిన విచారణ జరుగుతూ ఉన్నది. అది కాకుండా ప్రభుత్వము వైపు నుంచి కూడా డిస్ట్రిక్ట్ విచారణలు జరుపుతూ ఉన్నాము. ఇందులో ఆ ఇన్‌ఫర్మేషను వచ్చిన తరువాత ఏమి చర్య తీసుకోవాలో ఆ చర్య తీసు కుంటామని మనవి చేస్తున్నాను, గౌరవ సభ్యులు ఓంకార్‌గారు పది తూటాలలో 11 మంది ఎలా మరణించారు అని అన్నా . 303 తో చేసినప్పుడు ఒకేసారి ఎక్కువ మందికి గాయాలు తగిలే అవకాశం ఉంటుంది అని బహుశః వారికి తెలిసే వుండవచ్చు. రౌండ్సుని బట్టి ఇంజురుడు ఉండదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : ఇక్కడ 410 గాలిలో పేల్చారు అన్నారు. 410 అనేది రైఫిలు కాదు. అది బర్మాలు లాంటిది.

**Sri B. Venkatram : Iknow he has more knowledge about it.**

**Sri G. Latchanna (Rose up)**

**Sri B. Venkatram : I have not completed my sentence.**

ఎక్స్‌గ్రేషియా రు. 2000 చొప్పున చనిపోయినవారికి వెయ్యి రూపాయలు గాయపడిన వారికి ఇవ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది. అది కాకుండా వారికి మనం ఏ రకమైన రిల్ఫ్‌మెజర్సు ఇవ్వడానికి అవకాశం వుంటుందో విచారణ చేసి వ్రాయవలసిందిగా ఆదే శించడం జరిగినది. అతని దగ్గర నుంచి రిపోర్టు రాగానే నర్షి అయి న. చర్య తీసుకుంటా మని మనవి చేస్తున్నాను. అది కాకుండా ఇతరత్రా ఆచూకి తీయించడం కూడా జరుగు తున్నది ప్రయివేటు బస్సు ఆపరేటరు పైన గూడా తీసుకోవలసిన చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి ; ఆ తాపీత్ దారుని. ఆ సి.ఐ. ని అక్కడనే ఉంచి మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరిపితే ఏమి జరుగుతుంది ? వారిని బదిలీ చేసి ఎంక్వయి రీ జరిపితే న్యాయంగా ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఇది ఆలోచిస్తారా ?

శ్రీ భవనం వెంకట్రాం ; అక్కడ ఇందుకు సంబంధించిన అధికారులను ఎవరు ఉన్నా వారిని చేయవలసిన బదిలీలు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి ; పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్. ఇదివరకు ముఖ్యమంత్రిగారు యెక్కడఐతే ఓదవారు ఫైరింగ్‌లో చనిపోతారో అక్కడ తప్పకుండా జుడిషియల్ ఎంక్వైరీ పెడతామని కేటగారికల్ ఎస్యూరెన్స్ ఇచ్చినారు. అది జరుగుతూ ఉంది. కాని ఇప్పుడు మెజిస్ట్రీరియలు ఎంక్వైరీ అంటే అది చాలా పొరపాటు. ప్రజలను పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపి వారికి రూ. 2,000 లు ఇస్తామని అంటే ఇదేమిటి ? వెంకట్రాంగారు వచ్చి 6 నెలలు కూడా కాలేదు. ఇంతమందిని చంపుతున్నారు మంచిదికాదు. అందుకని జుడిషియలు ఎంక్వయిరీ పెడితే అక్కడ పోలీసు ఆఫసరుకు భయం ఉంటుంది. ఇంకొకసారి చంపకుండా ఉంటారు. ప్రభుత్వ ఖజానా కూడా ఖాళీ కాదు. ఈ విధంగా కాంపెన్‌సేషన్ ఇస్తే రేపు అభివృద్ధి కార్యక్రమాలు యెట్లా చేస్తారు.

శ్రీ బి. వెంకట్రాం : సగటున లెక్కవేసుకుంటే నేను చాలా వెనుకబడి ఉంటాను కాని నేను ప్రశాంతంగానే ప్రభుత్వాన్ని నడుపుతున్నానని మనవి చేస్తున్నాను. మరొక చిన్న విషయం ఏమిటంటే చీపురుపల్లి సబ్ ఇన్స్‌పెక్టరు జయపాలను కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందని విఠలురెడ్డిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శోభనాదేశ్వరరావు ; ఇందాక ముఖ్యమంత్రిగారు రిప్లయి చదివినప్పుడు ఇంతకుముందు కాల్పులు జరిపేటప్పుడు వీలైన తవరకు అక్కడ ఉన్నటువంటి క్రౌడ్‌ను డిస్‌పర్స్ చేయడం కోసం జనరలుగా టియర్‌గేస్ సెల్సును వాడుతూ ఉన్నారు. అట్లాగే ఏలూరులో విద్యార్థుల ఆందోళన అణచడం కోసం అదే పని చేశారు, కాని ఇక్కడ టియర్‌గేస్‌సెల్సు వాడకుండా డైరెక్టుగా కాల్పులు జరపడం చాలా అక్రమం. మెజిస్ట్రీరియలు హోదాలో ఉండి ఇక్కడ కాల్పులకు ఉత్తర్వులు యెట్లా ఇచ్చినారో అన్నది అర్థం కాకుండా ఉంది. ఈ కాల్పులు జరిపి నలుగురు మృతికి కారకులయిన అధికారులు యెవరో వారి మీద మెజిస్ట్రీరియలు ఎంక్వయిరీ ఇప్పుడు జరుపుతూ వారిని లోగడ ఉన్నటువంటి పొజీషన్ నుంచి తప్పించి ఆ ఎంక్వయిరీ సక్రమంగా జరగడానికి తగిన అవకాశాన్ని కల్పించాలని, రెండవది అనవసరంగా వారు చేయనటువంటి పాపానికి చచ్చిపోయిన పరిస్థితిలో రూ. 5,000 లు రూ. 10,000 లు నష్టపరిహారం ఇచ్చిన పరిస్థితులు ఉన్నాయి. కనుక ముఖ్యమంత్రిగారు మరొకసారి ఆలోచించి రూ. 5,000 లు నష్టపరిహారం ఇచ్చేదానికి పునః పరిశీలన చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రాం ; అధ్యక్షా, ఇందాక దీనిలో ఇన్‌వాల్వు అయిన ఆఫీసర్స్‌కు సంబంధించి ఎంక్వయిరీ న్యాయంగా జరిగేదానికి తప్పకుండా బదిలీ చేయడం జరుగుతుందని చెప్పినాను, ఇకపోతే టియర్‌గేస్ సెల్సు కాకపోయినా ఇప్పుడు ఇచ్చిన స్టేటుమెంటునుబట్టి వచ్చిన సమాచారం బట్టి, లాఠీ చార్జి జరిగిందని, 10 రౌండ్లు గాలిలో పేల్చడం చెప్పడం జరిగింది. అది సఫిషియంట్ నోటీసు అనే విషయం గౌరవ సభ్యులు అంగీకరిస్తారు. టియర్‌గేస్ సెల్సు విషయం ఇందులో ఇన్ఫర్మేషన్ లేదు.

This is a subject matter of enquiry. Let us see what the Magistrate gives the report. After the report comes, we will see what to do.

Sri V. Sobhanadreswara Rao : Let it be conducted in a healthy atmosphere. Those people who are responsible should not vitiate that enquiry.

Sri B. Venkatram : I have already answered that.

శ్రీ జి. లచ్చన్న ; ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానంబట్టి అవసరం అయితే జుడిషియల్ ఎంక్వయిరీని జరపడం అన్న సమస్య ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉన్నట్లుగా భావించవచ్చునా అని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకట్రాం ; వుండవచ్చు. ఉండకపోవచ్చును.

శ్రీ జి. లచ్చన్న ; ఈ గోడమీద పిల్లివాట సమాధానాలు చెప్పడం మానుకుంటే మర్యాదగా ఉంటుంది.

2\. Re : the non-release of sufficient water to Ayacut canals for the functioning of the Vijayawada Thermal Station.

శ్రీ బి. వెంకట్రాం ; అధ్యక్షా,

కృష్ణా డెల్టా క్రింద 1982, ఖరీఫ్ సీజనులో 13,37,958 ఎకరాల విస్తీర్ణానికి నీటి పారుదల చేయాలని ప్రతిపాదించారు. ఆ వివరాలు ఇలా వున్నాయి.

1. కృష్ణా తూర్పు డెల్టా – 4,80,000 ఎకరాలు
2. కృష్ణా మధ్య డెల్టా – 2,86,577 ,,
3. కృష్ణా పశ్చిమ డెల్టా – 5,71,331 ,,

13,37,958 ఎకరాలు

పై ఆయకట్టుకుగాను, 1,7,82 నాటికి 56,566 ఎకరాలతో నాట్లు వేశారు 1981లో 1.7.81 వరకు నాట్లు వేసిన ప్రాంతం 62,540 ఎకరాలు, వివరాలు ఇలా వున్నాయి.

| తేది | కృష్ణా తూర్పు డెల్టా | కృష్ణా మధ్య డెల్టా | కృష్ణా పశ్చిమ డెల్టా | మొత్తం |
|---|---|---|---|---|
| 1.7.81 | 61,059 | 1,481 | — | 62,540 |
| 1.7 82 | 36,285 | 10,281 | 1,000 | 56,566 |

మొత్తం 13,37,958 ఎకరాలకు నాట్లకు కావలసిన నీరు పూర్తిగా సరఫరా చేయాలంటే, ముమ్మరంగా పనులు జరిగే కాలంలో 13,300 క్యూసెక్కుల నీరు నిర్విరామంగా సరఫరా చేయవలసి వుంటుంది. కాగా, మామూలు సరఫరా 13,000 క్యూసెక్కులకు లోపుగా వుంటుంది, గడచిన సంవత్సరం జూన్ 5వ తేదీన కృష్ణా డెల్టాకు నీరు వదలగా ఈ సంవత్సరం జూన్ 1 నుండే నీరు వదిలారు. జూన్, 1 నుండి 21 వరకు సరఫరా చేసిన నీటి పరిమాణం గత సంవత్సరపు సరఫరా కంటే ఎక్కువే. అయితే జూన్ 22 నుంచి వదలిన నీరు క్రిందటి సంవత్సరం కంటె 10 నుంచి 15 శాతం దాకా తక్కువగా వున్నది. జూన్ 25 నుంచి సరఫరాలు అధికం చేశారు. ప్రస్తుతం 13,300 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతున్నది. వర్షపాతం తక్కువ కావడం. నాగార్జునసాగర్ లోకి సాగర్ దిగువన ప్రకాశం బ్యారేజి వద్ద నదిలోకి వచ్చే నీరు తక్కువ కావడం, ఇందుకు ప్రధాన కారణాలు,

1981లో నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర 6.7.81 తేదీన గల నీటిమట్టం +511.20, 7.7.81న, + 511.30 కాగా ఈ సంవత్సరం అవే తేదీలలో వున్న

నీటిమట్టం వరుసగా + 505.70, + 506.10 దీనికి తోడు, ఈ సంవత్సరం డెల్టా ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. రోజంతా వడగాల్పులు వీస్తు ఉష్ణోగ్రత 102 డిగ్రీల నుండి 104 డిగ్రీల వరకు వుంటూ వచ్చింది. 198 జూన్‌లో నగటు వర్షపాతం కృష్ణా జిల్లాలో 146 80 మిల్లీ మీటర్లు, గుంటూరు జిల్లా 100.50 మిల్లీ మీటర్లు వుండగా ఈ సంవత్సరం జూన్ నెలలో నగటు వర్షపాతం కృష్ణా జిల్లాలో 72.83 మిల్లీమీటర్లు మాత్రమేకాగా గుంటూరు జిల్లాలో 21.5( మి.మీటర్లే.

గత సంవత్సరంతో పోల్చి చూచినపుడు ఈ సంవత్సరం మొత్తం మీద నీటి సరఫరా పరిస్థితి 10 నుంచి 15 శాతం తక్కువగా వున్నది. దీనికి పెద్దగా ఆంద ళన చెందవలసిన పనిలేదు, నారుమళ్లను ఇదివరకే నాట్లు వేసిన ఆయకట్టను కాపాడ టానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందుకుగాను వ తులవారీ విధానం అములు జరుగుతున్నది. నీటి పారుదలశాఖకు చెందిన స్థానిక అధికార్లు ప్రధాన కాలువ, పంట కాలువలు, పంపిణి కాలువలపై తనిఖీలు జరుపుతున్నారు శ్రీశైలం నుంచి నీరు ఎక్కువ విడుదల చేయడంతో డెల్టా అవసరాలను తీర్చడం సాధ్యక కాగలదు, శ్రీశైలం వద్ద ఇప్పటికే విడుదలలను అధికం చేయడం జరిగింది కనుక ఒకటి, రెండు రోజుల్లో నీరు డెల్టా ప్రాంతానికి చేరగలదు. ప్రభుత్వం పరిస్థితి జాగ్రత్తగా కనిపెడు తూ వున్నది,

శ్రీ వి. శోభనాదీశ్వరరావు ; ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సా ఎంతవరకు అయిందో వివరాలు చెప్పినారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. అధికారులు కృష్ణా బేరేజ్ క్రింద ఉన్నటువంటి రైతాంగ యొక్క ప్రయో జనాలను తాకట్టు పెట్టి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే నాగార్జునసాగర్ ప్రాజెక్టు దగ్గర నుంచి అక్కడ నిల్వ చేయ వలసిన నీటిని వృధాగా సముద్రంలోకి పంపించడం వల్ల ఏర్పడిన సంక్షోభం అని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఇది మేమేదో ప్రతిపక్షంలో ఉన్నాము. ప్రభుత్వాన్ని విమ ర్శించడమే మా పని అని అనుకుంటే అది వాస్తవము కాదు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవద్దు అని మేము అనడంలేదు. కాని అసలు సుమారు 475 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నాగార్జునసాగర్ యెందుకు కట్టినారు అన్నది మనము దృష్టిలో పెట్టుకుంటె ఆ నాగార్జునసాగర్ దగ్గర మనము అవసరం అయిన నీటిని నిల్వచేసుకొని అది కూడా లెఫ్ట్ కెనాల్ ద్వారా కాని, రైట్ కెనాల్ ద్వారా కాని నాగార్జునసాగర్ క్రింద ఆయకట్టు యివ్వడమే కాకుండా అంతకు ముందు 120 ఏండ్ల క్రిందట కాటన్ దొర కృష్ణా ఆనకట్ట క్రిందవున్న ఓల్డు డెల్టాని స్థిరికరణ చేయడానికి,దానికి తప్పనిసరిగా నీటి సప్లయిచేయడా నికి ఉద్దేశించిన ప్రాజెక్టులో వున్న నీటిని డిపార్టుమెంటు అధికారులు మోస్టు రెస్పాన్సి

బుల్‌గా సముద్రములోకి వదిలివేశారు. నాకు తెలిసినంతవరకు వచ్చిన సమాచారమేమి టంటె మే నెలలో సుమారుగా 585 అడుగులున్న నీటి మట్టము, జూన్ నెల వచ్చే సరికి 505 అడుగులకు తగ్గిపోయింది. ఈ పరిస్థితికి బాధ్యతా రాహిత్యముతోటి, విజయవాడలో ప్రకాశం బ్యారేజి దగ్గర నీటిని థర్మల్ ప్రాజెక్టు కోసము 10.5 అడుగులు నీటిమట్టాన్ని ఎప్పుడూ కూడా మెయిన్‌టెయిన్ చేస్తే, దానికి నీరు వదులుతున్నారు. దానికి దాదాపు 300 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి పి.టి.సిస్. కట్టారు. అక్కడ 10.5 అడుగుల నీటిని ఎప్పుడూ కూడా మెయిన్‌టెయిన్ చేయాలని అంటున్నారు, పి.టి.సిస్ రు. 300 కోట్లు ఖర్చుపెట్టి, కట్టారు. కొన్ని లక్షల రూపాయలు ఖర్చుచేసి, ఒక మోటార్ ఫిక్స్ చెస్తె దానికి కావలసిన నీటిని తోడుకునే పని చేయకుండా బ్యారేజి దగ్గర 10.5 అడుగుల నీరు తప్పనిసరిగా వుంచాలని అన్నప్పుడు అక్కడ ఏమవుతుందని అంటే ఒకవేళ నాగార్జునసాగర్‌నుండి తగినంత కావలసిన నీటిని కృష్ణా బ్యారేజికి పంపించలేక పోయి నపుడు, ఇప్పుడున్న నీటిని కుషన్‌లాగా వాడుకొని అక్కడవచ్చే వాటికి ఇక్కడ కూడా కొంత నీటిని తోడు చేసి, డెల్టాకు అందించడానికి అవకాశము లేకుండా రెస్ట్రిక్టు అయి పోతున్నది. 105. అడుగుల కన్నా తక్కువ వస్తే పి.టి.ఎస్. ఆగిపోతున్నవి. అందువల్ల తప్పనిసరిగా ఆ లెవెల్ మెయిన్‌టెయిన్ చేయాలని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి అటువంటి అండర్‌స్టాండింగ్ ఇచ్చారని అంటున్నారు. 13 లక్షల, 33 వేల ఎకరాలలో వున్న ఆయకట్టు దారుల యొక్క ప్రయోజనాన్ని రైతుల దృష్టిలో పెట్టి పి.టి.ఎస్. చేత అక్కడ మోటార్‌ను ఫిక్స్‌చేసి, రైతులకు రావలసిన నీటిని సప్లయి చేయడంలో ఎంత మాత్రము బాగుచేయ కూడదని మనివి చేస్తున్నాను. 10.5 అడుగుల నీటి మట్టమును మెయిన్‌టెయిన్ చేయాలనే రెస్ట్రిక్షన్ లేకపోతే బేర్ మినిమమ్ నీటిని ఒక అడుగునకు కూడా తీసుకొని పోవచ్చు. అంటే కృష్ణా బ్యారేజి దగ్గర నిలువవున్న జలాశయములో 9 అడుగుల నీటిని మొత్తాన్ని రైతుల చేలల్లోకి ఇవ్వవచ్చు. అది ఆగిపోతున్నది. ముఖ్యమంత్రిగారు ఏమీ ప్రమాదం లేదని అన్నారు. వారే చెప్పారు. 13 లక్షల 33 వేల ఎకరాల ఆయకట్టు మొత్తము 1.7.82 నాటికి నాటు వేసింది ఎంత అంటే 56 వేల ఎకరాలు 65 వేల ఎకరాలు పూడ్పు చేశారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గత సంవత్సరములో ఇదే కాలములో వేసిన మాగాణికి, వారు వేసిన దానికి అసలు ఏమీ సంబంధము లేదు. కనీసము 56 లక్షల ఎకరాలు అదనపు పూడుపుపడాలి. పడలేదు ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వోద్యోగుల యొక్క బాధ్యతారహిత్య వైఖరి మూలంగా, రైతులపట్ల వున్న ఉదాసీన వైఖరి మూలాన కనీసము 50—40 కోట్లు రూపాయలు నష్టాన్ని కృష్ణా డెల్టాకు చేకూర్చిన వారయ్యారు. ఈ విషయం చాలా బాధతో చెబుతున్నాను. ఇప్పటి కైనా శ్రీశైలం ప్రాజెక్టు నుండి యిస్తారో, మీరు ఏ రకంగా యిస్తారో తెలియదు.

వెంటనే కృష్ణా డెల్టాకు కావలసిన 25 క్యూసెక్కుల నీరు ఇచ్చి, జులై నెలాఖరులో అయిపోయేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) ; శోభనాద్రీశ్వర రావు గారు చెప్పిన దానిలో చాలా వరకు నిజమైన విషయాలు. అందులో సందేహము ఏ మాత్రము లేదు, ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేటుమెంట్‌లో ఒక పిల్లవాన్ని ఎందుకు తప్పావని అంటే నేనే కాదు చాలా మంది తప్పారని అన్నట్లుంది. వారిని ఆఫీసర్లు మోసముచేసి తప్పుడు స్టేట్‌మెంటు ఇచ్చారు. ముఖ్యమంత్రి గారితో నేను ఆరోపణ చేస్తున్నాను. రుజువు చేస్తున్నాను. దీనికి కారణము అక్కడున్న ఎస్. ఇ.ఇ,ఇ ఏప్రిల్ నెలలో కాలువలలోని నీటిని పూరికే సముద్రములోకి వదిలివేశారు అక్కడున్న థర్మల్ స్టేషన్‌ను 200 క్యూసెక్కుల నీరు, కృష్ణా నదిలో ఎటువంటి పరిస్థితిలోను 10.5 అడుగుల నీరు వుంటే, వారికి నీరు సరఫరా అవుతుంది. వారు చెప్పినట్లు రు. 300 కోట్లు ఖర్చుపెట్టి లిఫ్ట్ చేసుకొంటే నదిలో నీరు క్రిందా వున్నా, లెవెల్‌తో నిమిత్తం లేకుండా వారికి నీరు సరఫరా అవుతుంది. థర్మల్ స్టేషన్ దెబ్బతినకుండా వుండాలంటే కృష్ణా కాలువలకు 10,5 అడుగులకు పైన నీరు వుంటేనే వదులుతారు. వాస్తవంగా చూస్తే నీరు అంతా సముద్రముపాలు చేశారు. రిపేర్స్ ఎంతవరకు జరిగాయో మేము చెప్పేదానికంటే శంకర సత్యనారాయణగారు ఇచ్చిన స్టేటుమెంటు చూడండి. అంతా పచ్చి మోసం. దానికి అపుడు రు. 50 లక్షలు ఖర్చుచేసి, పంట కాలువలు ఒకటి కూడా మరమ్మత్తు చెయలేదు, దండకారణ్యంలాగా వుంటాయి. ఈ పరిస్థితిలో పూరాతమైన డెల్టా 150 సంవత్సరాల నుండి వున్న డెల్టా పైన ప్రాజెక్టులు కట్టుతూ వుంటే దానివల్ల నష్టపడుతూ వుంటే అధికారుల జాప్యమువల్ల, నిర్లక్ష్యమువల్ల ఇది ఏర్పడుతున్నది, సామాన్యంగా అధికారులు ఒకచోట 2 సంవత్సరాల కంటే ఎక్కువ వుండదు. ఒక్కొక్క చోట 4 సంవత్సరాల నుండి వుంటున్నారు. కృష్ణా ఈష్టరన్ డివిజన్‌లో క్రిందికి పోయి చూడలేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఎస్. సుందరయ్య గారు ?

శ్రీ. బి. నిరంజనరావు:— పాయింటాఫ్ ఆర్డరా లేక నేను చెప్పేదానికి చెప్పబోతున్నారా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— లేదు.

శ్రీ పి. సుందరయ్య:— పాయింటాప్ ఆర్డరు ఎందుకు లేదు ? మీరు చెప్పేది వాస్తవానికి విరుద్ధంగా వుంది కాబట్టి పాయింటాప్ రెయిజ్ చేస్తున్నారు.

SRI B. NIRANJANA RAO : That point of order should not interfere my speech.

నేను మాట్లడిన తరువాత చెప్పాలి. మధ్యలో అడ్డు రావద్దు. నేను మాట్లడాలా వద్దా ?

మిస్టరు డిప్యూటి స్పీకర్ ;- నిరంజన రావు గారు వారు మాట్లడిన తరువాత లేటర్ యు కెన్ రెయిజ్—అనే పాయింట్ వారు చెపుతున్నారు, సుందరయ్యగారు. మీరు మాట్లడవచ్చు.

శ్రీ పి. సుందరయ్య ;- పాయింటాప్ అర్డరు అనేది ఒక వ్యక్తి, శాసన సభ్యుడు, ఒక మంత్రి గాని మాట్లడిన తరువాతనే పాయింటాప్ అర్డరు రెయిజ్ చేయాలని వారు రూలింగ్ ఇస్తే అపుడు నేను అంగీకరిస్తాను. పాయింటాప్ ఆర్డరు సహజంగా ఈ సభలో గత నాలుగు సంవత్సరాలనుండి పాటిస్తున్నారు ఎపుడు పాటిస్తారంటే ఒక మనిషి న్యాయంగా మాట్లాడినా, అన్యాయంగా మాట్లాడినా దానికి అడ్డు పెట్టడమే పాయింటాప్ ఆర్డరు అవుతుంది. నేను ఆ దృష్టితో కాదు. ఇప్పుడు వచ్చిన పాయింట్స్‌కు ఏ మాత్రము సంబంధము లేకుండా మాటాడుతున్నారు. అటువంటి ప్రసంగము చేయడం తప్పని నేను పాయింటాప్ ఆర్డరు రెయిజ్ చేస్తున్నాను

శ్రీ బి. నిరంజనరావు ; నేను మాటాడిన సందర్భమా ఆ సందర్భమా అది తమరు నిర్ణయం చేయాలి. వారు కాదు.

SRI P. SUNDARAIAH : I have got every right to comment

నా పాయింట్ ఏమిటంటే..... (బెల్)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; మీరు చెప్పేది మీరు చెప్పండి. వారు చెప్పేది వారు చెబుతారు.

శ్రీ పి. సుందరయ్య ; నా పాయింటాప్ ఆర్డరు ఏమిటంటే ఎందుకు రెయిజ్ చేస్తున్నానంటే కృష్ణా జిల్లా డెల్టాకు నీరు అవసరము. నీరు రాకపోవడానికి కారణాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం అనేది కాలింగ్ నోటీసు. మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంట్ మీద శోభనాద్రీశ్వరరావుగారు మాట్లాడుతూ కృష్ణా డెల్టాలో 10.5 అడుగుల నీరు ప్రవాహం బ్యారేజి దగ్గర వుంచేతప్ప. థర్మల్ స్టేషన్‌కు నీరు పోదు. కాబట్టి ఆ రకమైన లెవెల్‌లో మెయిన్‌టెయిన్ చేయడంవల్ల క్రిందికి నీరు ఇవ్వడం సాధ్యము కాకుండా పోతున్నది. అందువల్ల థర్మల్ స్టేషన్‌కు ఇంకోరకంగా చేసుకోవలెనని అనుకొన్నప్పుడు, ఆ సందర్భములో మీరు సూచన చేయండి. అంతేగాని ఇంకో

కటి ఏమో చేస్తారనేది వేరే సమస్య. అందువల్ల వారు ఎస్.ఇ. మీద ఇ.ఇ. మీద అవసరమైన నిందారోపణ చేస్తున్నారు. కృష్ణా జిల్లా ఇర్రిగేషన్ బోర్డు మీటింగులో మేమందరము తీసుకొన్న నిర్ణయాన్ని వారు అమలు చేశారేతప్ప, ఒక ఇంజినీరు చేసిన పని కానే కాదు. ఆ ఇంజినీరుకు, ఆయనకు దెబ్బలాట వుంటే వుండవచ్చు, శాసనసభా వేదిక మీద ఈ రకంగా సందర్భ శుద్ధి లేకుండా ఒక ఇంజినీరు మీద నిందారోపణ చేస్తూ వుంటే మేము చూస్తూ వూరక వుండడం శాసనసభకు మర్యాద కాదు. ఆఫీసరు మీద కోపము వుంటే . . .

శ్రీ బి. నిరంజనరావు ; ఆయన మీద వారికి అభిమానముంటే ఆ విధంగా నే తరువాత మాట్లాడండి. వారి సంగతి నాకు తెలుసు.

శ్రీ పి. సుందరయ్య ; వారిఇష్టము వచ్చినట్లు మాటలాడితే చూచి సహించడానికి మేము ఇక్కడ లేము.

(బెల్)

**I have got every right to protect the interest of the persons who are not here, if you unnecessarly allege any thing against them.**

శ్రీ బి. నిరంజనరావు ; రూల్సుకు వ్యతిరేకంగా ఆఫీసర్లను ఒకే చోట తిష్ట వేస్తే వచ్చిన పరిస్థితి గురించి చెబుతున్నాను. నారు మళ్లు చచ్చిపోతున్నాయి. ఒక పంట కాలువ చూడలేదు ఇంజినీర్లు లెక్కలు సరిగ్గాలేవు. మంచినీరు లేదు త్రాగడానికి, ఏప్రిల్—మే నెలల్లో కాలువల్లోని నీరంతా సముద్రములోకి వదిలివేశారు. కావాలంటే ఎంక్వైరి చేయించండి. నేను అబద్ధము చెప్పడం లేదు నిన్న అనేక గ్రామాలు తిరిగి వచ్చాను. ఎక్కువ కాలం ఒకే చోట వుండడంవల్ల వచ్చిన ఇబ్బందుల గురించి చెప్పాను. ఆయన డబ్బులు తీసుకొన్నారని అనలేదు. ప్రతిపక్షములో కూర్చొని, అధికార పక్షము నుండి పోటీ లేకుండా నిడుమోలులో సీటుకు పోటీ పెట్టకుండా తెచ్చుకొన్న ఈ ప్రతిపక్షము ఒక నాయకత్వమా ?

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) ; ఏ కారణం లేకుండా ఏపని లేకుండా మాటలాడుతున్నవారికి అవకాశం ఇస్తున్నారు కాని నాకు ఒక్కసారైనా అవకాశము మాటలాడడానికి దొరకడంలేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; సభ్యులు ఏమైనా మాటాడాలంటే ముందుగా నోటీసు ఇవ్వాలి కదా ?

It may be increased by another 4,000 cusecs. Again, unnecessarily, I am going into the controversy. Still, it is my duty to go into the controversy : because our Hon'ble Member has raised some issues about the Superintending Engineer. It is not correct, sir. They have done their best.

(BELL)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : అనుమతి లేకుండా సభ్యులు సభలో పెద్ద స్పీచ్‌లు ఇస్తే ఎట్లాగు ?

శ్రీ కె. బాపిరాజు : వాస్తవాలు దేశానికి, ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత నాకు కూడా ఉంది. శ్రీ నీరంజనరావుగారు కృష్ణా జిల్లాలో ఎన్.ఇ ఇ.ఇ ల మీద మాట్లాడుతున్నారు. కాని వారు చేయగలిగింది చేసారు, వారిలో తప్పు ఉంటే కరక్టు చేయాలి కాని వారిమీద కోపం చూపించడం ఎందుకు ? రెగ్యులేటర్‌ను ఇంజనీర్లు క్రమ పద్దతిలోనే వారి పరిధిలో మైన్‌టెన్డు చేస్తున్నారు. అందువల్ల నిరంజనరావు గారు ఇంజనీర్లమీద కోపంతో మాట్లాడడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రంగారావు ; ఇపుడు ఈ నీటి సమస్య కృష్ణా జిల్లాలో చాలా ఆందోళన కలిగిస్తున్నది. నా ఏరియా అంతా కూడా సముద్రం ఉండే ప్రాంతం. మా ప్రాంతంలో మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఇపుడు ఉంది. అంతే కాకుండా రైతులు కూడా నారు పోసుకోవడానికి నీరులేక చాలా ఇబ్బందిపడుతున్నారు. కృష్ణా జిల్లాలో ప్రకాశం బారేజి దగ్గర 10.5 అడుగుల కంటే ఎక్కువ కెపాసిటీ నీరు రిజర్వాయరు నిల్వ చేయగలిగితే థర్మల్ స్టేషన్‌కు నీరు అందుతుంది. (కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి థర్మల్ స్టేషన్‌కు నీరు అందుతుంది.) కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి థర్మలు స్టేషన్ ఏర్పాటు చేసుకున్నప్పుడు దానికి తప్పకుండా నీరు ఇవ్వవలసి ఉంది,

శ్రీ జి. లచ్చన్న : ఆయకట్టు ప్రాంతంలో సరిగా రైతులకు నీరు ప్రభుత్వం వారు అందించలేని పక్షంలో రైతులు ఎంత అయితే పంట నష్ట పోతున్నారో అంతా కూడా నష్ట పరిహారం క్రింద ప్రభుత్వం ఇవ్వవలసిన నీరు సప్లయి అవుతుందని కూడా ప్రభుత్వం హామీ ఇవ్వాలి.

శ్రీ బి. వెంకట్రాం : గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు అన్ని కూడా నేను నోట్ చేసుకున్నాను. ఈ సంవత్సరం ఈ దురదృష్టకరమైన పరిస్థితి రావడానికి గల కారణం రిజర్వాయర్‌లో ఏటా వచ్చే ఇన్‌ఫ్లో రాకపోవడం, వర్షాలు ఆలస్యంగా పడడంవల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఇపుడు ప్రకాశం బ్యారెజి దగ్గర రిజర్వాయర్‌లో

10.5 అడుగులు మైటుడ్రైన్ చేస్తున్నారు. థర్మలు స్టేషన్‌కు ఈ నీరు అందించిన తరువాత ఆ థర్మలు స్టేషన్‌లో వారు వాడిన నీరును మరల కెనాల్సుకు వదలడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలుసు. అయితే ఉన్న ఇబ్బంది ఏమిటంటే రావలిసిన నీరు సకాలంలో రిజర్వాయర్‌లోకి రానందువల్ల రైతులకు నీరు ఇవ్వలేకపోవడం జరిగింది. ఈ పరిస్థితిని తొలగించడానికి గాను 25 వేల క్యూసెక్కుల నీటిని శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వదలడం జరిగింది. ఆ నీరు రెండు రోజులలోగా అనగా రేపో ఎల్లుండో కృష్ణా డెల్టా ఏరియాకు చేరుకుని పరిస్థితి బాగు పడుతుందనే నమ్మకం నాకు ఉంది. అంతే కాకుండా ఇపుడు గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని కూడా ఆలోచన చేస్తానని మనవిచేస్తున్నాను. ఎవరో ఇంజనీర్లు సముద్రంలోకి నీరును అనవసరంగా వదిలివేస్తున్నారనే మాటతో నేను ఏకీభవించలేక పోతున్నాను. సముద్రంలోకి నీరును వదిలితే ఇంజనీర్లకు లాభం ఏమి ఉంటుంది ? ఇంజనీర్లకు సముద్రంలోకి నీరు వదిలితే లాభం ఏమీ ఉండదని ఇక్కడ అందరికీ తెలుసు.

ఏది ఏమైనప్పటికి, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని కూడా, సౌకల్యంగా పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చెయ్యడానికి తగు ప్రయత్నం చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

SRI B. NIRANJANA RAO : I am prepared to resing for two months water was let into the sea Let the Chief Minister appoint a Committee and let them go and enquire.

SRI B. VENKATRAM : I am not ready to dony what you have said. I would like to go into the facts. You have stated a particulars fact. Although you met me earlier you did not bring it to my notice, otherwise I would have done.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, ఇంజనీర్లు కావాలని వృధాగా నీరు సముద్రములోకి వదిలివేశారని కాదు. కృష్ణా బరాజ్ దగ్గర విత్‌హోల్డింగ్ కెపాసిటీ లేదు. నాగార్జునసాగర్ పవర్ జనరేషన్‌కు వచ్చిన నీరు - కృష్ణా బరాజ్ దగ్గర 12 పీట్ దాటితే సముద్ర లోకైనా వెళ్లాలి. లేక కెనాల్సులోకయినా వెళ్లాలి, అక్కడ విత్‌హోల్డింగ్ కెపాసిటీ లేదు. అందువలన, అక్కడ పని చేసిన యస్.ఇ – వన్ ఆప్ ది బెస్టు పర్సన్స్ వుయ్ హేవ్ సీన్ — మా జిల్లాలో డ్రెయినేజ్ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారమే పారు చేశారు. ఆయనంతట ఆయన చేసినది కాదు. ఆయన బెస్టు ఇంజనీర్, విషయం అది కాదు, ఇప్పుడు అక్కడ నీళ్ళు సరిగా అందక పోవడం వల్ల మాకు ఇబ్బంది వచ్చింది తప్ప అయనపై వ్యక్తిగతంగా ద్వేషంతో

అసెంబ్లీ ఫోరమ్‌ను వుపయోగించుకుని చెబుతున్న మాటలు కావు. ఇప్పుడు కలిగిన అనుభవాన్ని దృష్టిలోకి తీసుకుని, ముఖ్యమంత్రిగారు పులిచింతల రిజర్వాయరు విషయం తప్పనిసరిగా పరిశీలించి నాగార్జునసాగర్ వద్ద నుంచి - షస్టు స్టోరేజ్ నుంచి వదిలితే ఆ వాటర్ కృష్ణ ఎగువలో – 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు దెబ్బ తగలకుండా, ఆ వాటర్ వుపయోగపడే విధంగా వుండేందుకు పులిచింతల రిజర్వాయర్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ఆ పనులు చేపట్టడానికి మన ప్రభుత్వం సిద్ధంగా వున్నది లేనిది చెప్పవలసిందిగా' క్లారిఫై చెయ్యవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

SRI B. VENKATRAM : He has anyway gone to a great extent. I will assure you that all necessary steps will be taken. As far as the other points are concerned I will take note of both the appreciation of the engineers and the criticism on the engineers and we will take an objective view of every matter.

శ్రీ ఎం. ఓంకార్ ; ఇది నానఫీషియల్ డే కాబట్టి, గవర్నమెంటు బిజినెస్‌ను వాయిదా వేసి, నానఫీషియల్ బిజినెసు టేకప్ చెయ్యండి.

శ్రీ గౌతు లచ్చన్న ; నేను, రూలు 329 క్రింద ఒక నోటీసు ఇచ్చాను.. ..

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ; దానిని నేను కన్సిడర్ చేయవలసి వుంటుంది.

శ్రీ గౌతు లచ్చన్న : ఈ సమావేశం ఎన్నాళ్లు జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : బి.ఎ.సి లో మీరు సభ్యులు, అక్కడ తెలుస్తుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : అదీ నా దృష్టికి ఇంకా రాలేదు, ఇప్పుడు పేపర్స్ లెయిడ్ ఆన్ ది టేబుల్ ఆఫ్ ధి హౌసు ఐటెం తీసుకుందాము . ...

## POINT OF ORDER

re : Placing of ordinances on the table.

శ్రీ వెంకయ్యనాయుడు : అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు గురించి చెప్పేముందు, గతంలో స్పీకరు గారు ఇచ్చిన రూలింగ్ మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అలాగే అంతకు ముందు స్పీకర్ బి.వి. సుబ్బారెడ్డి గారు ఇచ్చిన రూలింగు కూడా వుంది. ఈ సభ సమావేశం ఫలానా తేదీ నుంచి జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ప్రకటించిన తరు

వాత ఈ ఆర్డినెన్సును ప్రభుత్వం జారీ చెయ్యడం జరిగింది. వారం రోజులలో అసెంబ్లీ జరుగుతుంది. ప్రకటించిన తరువాత ఆర్డినెన్సును ఇస్యూ చెయ్యవలసినంత ఎమర్జెన్సీ పరిస్థితి ఏమి వచ్చింది ? అటువంటి పరిస్థితులేమీ లేవు. ముఖ్యమంత్రిగారు కనీస సాంప్రదాయాన్ని కూడా పాటించకుండా ఈ విధ గా చేశారు, ఇప్పుడు పేపర్స్ ప్లేసుడ్ ఆన్ ది టేబుల్ అఫ్ ది హౌసు అంటూ ఇదొక చాలా సింపుల్ ఇస్యూలాగా పెట్టేస్తున్నారు వారం రోజులలో అసెంబ్లి సమావేశం అవుతుండగా, ఆర్డినెన్సును జారి చెయ్యడానికిగల కారణమేమిటి ? అనే దానిని వారు ముందు విచారించాలి, ఆ తరువాతనే దీనిని సభ టేబుల్ పైన పెట్టవలసి వుంటుంది. అది ఇంతకుముందు వున్న సాంప్రదాయం కూడా.

At the time of presentation itself he must explain.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : డిస్కషన్ సమయంలో వారు ఎందుకు ఆర్డినెన్సు తీసుకువచ్చింది వివరించవచ్చు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ; ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్సులో చెప్పడంకాదు. వారం రోజుల్లో అసెంబ్లీ సమావేశం జరుగుతుండగా ఆర్డినెన్సు ఇస్యూ చెయ్యవలసిన అవసరం ఏమొచ్చిందో చెప్పాలి, అది మా పాయింటు.

I am not going into the merits of the case.

SRI G. SUNDARA RAMAIAH : He has raised the point under presumption. He has raised the point of order presuming that there will not be all these things. How has be come to that conclusion and how he raised the point of order with the presumption as his basis. It is not a correct procedure for the House to take cognizance of.

MR. DEPUTY SPEAKER : He is also equally a Member of the House like you and it is quite relevant.

SRI G. SUNDARA RAMAIAH : It is not relevent I am not questioning the Chair. We are only submitting that the hon'ble Member has presumed things though there are no such things.

SRI M. VENKAIAH NAIDU : I am not presuming. Because the Minister was about to lay the papers on the Table of the House without explaining the reasons.

SRI N JANARDHANA REDDY : According to the provisions I had to lay on the Table.

ఈ విషయంలో వెంకయ్యనాయుడు గారికి ఎంత ఆదుర్దా వుందో, ఇందాక ముఖ్యమంత్రి 6-30 p.m
గారు చెప్పినట్లుగా, ఈ విషయంలో చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి కూడా అంతే ఆదుర్దా వుంది, దీనికి సంబంధించి అయి నా బిల్లు తీసుకురావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రావాలి. ఇవాళ బిల్లు ప్రవేశ పెడితే, దానికి ప్రెసిడెంటు ఎసెంట్ వచ్చేటప్పటికి చాలా డిలే అవుతుందని ఆర్డినెన్సు ఇస్యూ చెయ్యడం జరిగింది, టైము సేవ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఆర్డినెన్సు ఇస్యూ చెయ్యడం జరిగింది అంతేగాని, ఇందులో హౌసుకు అగౌరవపరచాలని గాని, మరొకటి గాని కాదు.

We are with open mind. We are going to adopt any suggestion which is going to help this. We are going to adopt, we are not closing.

ఆర్డినెన్సు ఇస్యూ చేసిన తరువాత అయ్యపురెడ్డిగారు ఒక నోట్ పంపించారు. దానిని కూడా పరిశీలిస్తున్నాం, ఆ విధంగానే వారి వద్ద కూడా ఏమైనా వుంటే పంపించండి, వారి అభిప్రాయాలు కూడా పరిశీలించడం జరుగుతుంది. ఈ సమస్య వచ్చినప్పుడు రాష్ట్రంయొక్క ప్రతిష్ట దెబ్బ తగలకుండా వుండాలని వెంటనే చర్య తీసుకొవడం జరిగింది. దీని వలన టైము సేవ్ అయిందితప్ప, నష్టమేమీ జరగలేదని మనవి జేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఈ ట్రిబ్యునల్ గురించి కాబినెటులో ఎప్రూవల్ అయింది. 21 జూన్‌న, ఆ తరువాత యీ ఆర్డినెన్సు ప్రమాల్‌గమేట్ చెయ్యడానికి పది రోజులు పట్టింది. అప్పటికి శాసనసభ సమావేశం యింకోవారం రోజుల్లో జరుగనున్నది. ఆ సందర్భంలోనే మేమొక సూచన చెయ్యడం జరిగింది. ఈ ట్రిబ్యునలు యొక్క ప్రొవిజన్స్ విషయంలో మీరు ప్రతిపక్షాన్ని సంప్రదించమని, మేమొక విషయమై అనుమాన పడ్డాము కూడా, అదేమంటే — అసెంబ్లిలో బిల్లు ప్రవేశపెట్టకుండా చెయ్యడమంటే

'It is a part of the plot to transact the business behind the back of the House,

వారంరోజుల్లో ఏమి జరిగింది ? టైమ్ సెవ్ అయింది అంటున్నారు....
మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— శాసనసభపై గౌరవం చూపించమని నేను కూడా రూలింగు పార్టీ వారికి చెప్పదలచుకున్నాను.

SRI S. JAIPAL REDDY : Any Bill which suffers from the infirmity of grave impropriety should not be allowed to place on the Table of the House.

MR. DEPUTY SPEAKER : They say that they had to do it under extraordinary circumstances.

శ్రీ పి. సుందరయ్య :– అధ్యక్షా, దురదృష్టవశాత్తూ శాసనసభను ప్రక్కకు నెట్టి ప్రవర్తించే పద్ధతి, సాంప్రదాయం ఏర్పడింది మన దేశంలో, ఈ పద్ధతికి మేము ప్రొటెస్టు చెస్తున్నాం, శాసనసభ సమావేశం జరుగపోతుండగా, శాసనసభలో చర్చించె అవకాశం లేకుండా, శాసనసభలో ప్రవేశపెట్టకుండా ఆర్డినెన్సు తీసుకురావడం సరియైన దికాదు. లాండ్‌గ్రాబింగ్ విషయమై, అధికారంలో వున్నవారు, పెద్దవారు పట్టణాలలో పేదల, ప్రభుత్వ భూములను అక్రమించు కోవడం గురించి మేము గత నాలుగు సంవత్సరాలుగా పదేపదే చెబుతున్నాము. మేముఎన్ని పర్యాయాలు యీ విషయాన్ని గురించి చెప్పింది అసెంబ్లీ రికార్డ్సు చూస్తే తెలుస్తుంది. కాని, మే నెలలో ఇబ్రహీంఖాన్ అరెస్టు, ఆ తరువాత అతని స్టేట్‌మెంట్, అంజయ్యగారి స్టేటుమెంటు యిచ్చివచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు దాని గురించి తాము చర్య తీసుకుంటామని, అర్డినెన్సు కూడా తీసుకువస్తామని మే నెలలోనే చెప్పారు. జూన్‌లోకాదు. ఆ తరువాత. మే నుంచి జూన్ 29దాక వారి దృష్టి ఎమి అయినప్పటికి, ఏమీ చర్య తీసుకోలేదు. డబ్బు వున్న వారు, పలుకుబడి వున్న వారు పదవిలో వున్నవారు భూములు అక్రమించుకుంటూ వుంటే–దానిపై మేమంతా తోడుదొంగలమని అందులో ఒక దొంగ చెప్పినప్పుడు, వెంటనే శాసనసభను పిలిచి, చర్చించి తగినచర్య తీసుకోవడానికి ప్రయత్నిస్తే బాగుండేది. అట్లా చెయ్యకుండా. శాసనసభ ఒక వారం రోజుల్లో సమావేశమవుతుండగా, యిప్పుడు ఆర్డినెన్స తీసుకువచ్చారు. శాసనసభను అప్పుడే పిలిచి, బిల్లు ప్రవేశపెడితే అవసరమైతే రాత్రింబవళ్లు కూర్చుని ఒక్కరోజులో పాసు చెసేవారం; ప్రతిపక్షాలకున్నంత అదుర్దా వారికి కూడా వున్న దంటున్నారువారు. నాకు రూల్సు తెలిసి నంతవరకు, కంకరెంటు బిల్స తప్ప ప్రెసిడెంటు ఎసెంటుకు వెళ్లవలసినవాటి విషయంలో. శాసనసభ పరిధిలో వున్న విషయాలపై చట్టాలుచెయ్యడానికిగాని, ఆర్డినెన్సు యిస్యూ చెయ్యడానికి గాని ప్రభుత్వానికి అధికారం వుంది. ప్రతి అర్డినెన్సు కెంద్రప్రభుత్వానికి పోవలసిన అవసరం లేదు. అది కంకరెంట్ ఇస్యూఅయి.

Where the Governor can reserve it for the approval of the President ...........

అంతే తప్ప, ప్రతిది పోవలసిన అవసరం లేదు. ఐతే, ఇష్టమొచ్చినప్పుడు అర్డినెన్సు ఇస్యూచెయ్యటం, రూల్సు ఆవ్ ప్రొసీజర్‌ను ఆధారం చేసుకొని టేబుల్‌పై పెడుతున్నా మనడం, ఆ విషయంలోకి పోవద్దనడం, ఇది శాసనసభను గౌరవించడం కాదు. కనీసం చర్చకూడా యీ రోజు అరంభించకుండా, శాసనసభను పిలవకుండా,యీ విషయం చర్చించకుండా సాంప్రదాయానికి వ్యతిరేకంగా, టేబుల్‌పై పెడుతున్నామనడం సరియైనదికాదు. ఇది శాసనసభను అగౌరవపరచడమే అవుతుందని నేను చెబుతున్నాను.

MR. DEPUTY SPEAKER : I am afraid I may have to rule out all the objections.

SRI K. VENKATARAMAIAH : For placing on the Table why so much discussion.

శ్రీ గౌతు లచ్చన్న :— మంత్రిగారు యుక్తాయుక్తంగా, అర్జెన్సీ వచ్చిందని, క్రైము సేవ్ చెయ్యడానికి అర్డినెన్సు ఇస్యూచేశామంటున్నారు. మొదటనే శాసన సభను పిలిచి బిల్లు ప్రవేశపెట్టవచ్చును కదా, ఆ కాగితాన్ని టేబుల్‌పై పారేసి పోవడానికి యిప్పుడు యి విధంగా చేశారు ? ఇప్పుడు చర్చిద్దామంటే మీరు కాదు అన్నారు. ఈ విధంగా చెయ్యటం ఒక అలవాటు అయిపోయింది. మాట్లాడితే, ప్రతిదానికి ప్రొరోగ్ చెయ్యడం, అర్డినెన్సులు ఇస్యూచెయ్యడం, ఇది అర్డినెన్సుల పరిపాలన తప్ప మరొకటి కాదు. రెండు రోజులకొరకు సమావేశం పిలచారా ? రేపు సోమవారం ఎడ్జర్న్ చేస్తామంటున్నారు. ఎన్నాళ్లు యీ విధంగా పరిపాలించ దలచుకున్నారు ?

మిష్టరు డెప్యూటీ స్పీకర్ :— దీన్ని గూర్చి బి.ఎ.సి. లో చర్చిద్దాము.

శ్రీ గౌతు లచ్చన్న :— అట్లా అయితే టేబుల్‌పైన పెట్టడానికి అర్జెన్సి వుందని చెప్పుకోవడము ఏమిటి ?

SRI A. MADAN MOHAN : Sir, what has prompted the Government to come out with an Ordinance has been told to this House in this Session by my colleague, the Hon'ble Revenue Minister. Now the only question that remains before this House is whether it has to be placed on the Table of the House or not. It is basically a Constitutional requirement and a Constitutional obligation. Whether the reasons were justifiable in trying to bring an Ordinance especially when the Assembly is meeting is a depatable point. This of course they can discuss at the time when this is introduced in the form of a Bill. But here the Constitutional requirement and obligation is not only an obligation but is mandatory. There is no other alternative. For any ordinance once decision is commenced, it has to be placed on the Table of the House. So, in order to meet the Constitutional requirement of the House, this has been placed on the Table of the House.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— వారు చెప్పినట్టు ఆల్టర్‌నేటివ్ లేదు కను కనే ఇక్కడ టేబుల్ పైన పెట్టవలసిన అవసరం వచ్చింది. అలాంటి పరిసితికి డ్రైవ్

చేయడానికే ప్రభుత్వం ప్రయత్నించినది. అది వారికి ఒక అలవాటు అయిపోయింది. అనేక రాజకీయాలు సాగుతున్నాయి. ఈ ఆర్డినెన్సులో వ్రాయబడిన అంశాలకు ఏ మాత్రము వ్యతిరేకము కాదు. కాని ఆల్టర్‌నేటివ్ అని చెప్పి దురాక్రమణ దారులను తప్పించ డానికి పెద్ద ప్రయత్నము చేశారు. ఇది ఒక బ్లాక్ అక్టు, దొంగలను పట్టుకొనే అవకాశం లేకుండా చేశారు. ఎనిమిదివేల మంది 18,000 ఎకరాలను ఆక్రమించుకొని వుంటే ఇద్దరితో కూడిన ట్రిబ్యునలు విచారించడానికి సమయం సరిపోతుందా ?

Sri S. Jaipal Reddy : Sir, it has become a compulsive habit.

MR. DY. SPEAKER : No, because there is no alternative but to place it on the table of the House.

Sri CH. Rajeswara Rao : It is a black Act to save the culprits.

MR. DY. SPEAKER : Don't be harsh.

SRI CH. RAJESWARA RAO : I must be harsh with these people. They are never for the point.

ఈ స్టేజిలో సింపుల్‌గా టేబుల్ పైన పెడుతున్నామని అమాయకముగా చెప్పే పరిస్థితి కాదు. దీని వెనుక వున్న దొంగతనాన్ని స్పష్టము చేయదలచాను.

SRI A. MADAN MOHAN : Sir, you are allowing them to go into merits. I only tried to explain the Constitutional requirements.

SRI CH, RAJESWARA RAO : Sir, the Constitttution is a lively document. It is a living document. It helps the functioning of the democracy but it cannot be misused.

MR. DY. SPEAKAR : It is quite relevant. They have placed it and I am allowing them, as the Leader of the House said that there was no other alternative. It is in order.

శ్రీ యం ఓంకార్ :– నాన్ అఫిషియలు బిజినెస్ డిస్కషన్‌కు రెండు గంటల టైము వుండాలి. మధ్యలో గవర్నమెంటు బిజినెస్‌ని వాయిదా వేసినట్లు ప్రొసీడింగ్స్ వున్నాయి వెంటనే నాన్ అఫిషియలు బిజినెస్‌ని టేక్ అప్ చెయ్యాలని కోరుతున్నాను.

MR. DY. SPEAKER : Yes. we take the han official business after "Papers laid on the Table of the House."

PAPERS LAID ON THE TABLE.

1 re- A-P. Land Grabbing (prohibition) Ordinance, 1982.

SRI N. Janardhan Reddy (Minister for Revenue and power) Sir, I beg to lay on the Table of the House, a copy of the Andhra Pradesh Land Grabbing (prohibition) Ordinance, 1982 (Andhra pradesh Ordinance No. 9 of 1982) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

2. re-A.P. Gram Panchayats (Amendment) Ordinance, 1982.

SRI Ch. RamBhupal Reddy (Minister for Panchayati Raj):

Sir, I beg to lay onthe Table of the House, a copy of the Andhra pradesh Gram panchayats (Amendment) Ordinance, 1982(Andhra pradesh Ordinance No. 10 of 1982) as required under sub-clause (a) of chause (2) of Article 213 of the Constitution of India.

3. re- A.P, panchayat Sami this and X.ps., Ordinance, 1982.

Sri Ch.Ram Bhupal Reddy: Sir, I also beg to lay on the table of the House, a copy of the Andhra pradesh Panchayat Sami this and Zilla parishads (Second Amendment) Ordinance, 1982 (Andhra pradesh Ordinance No. 11 of 1982) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

4 re- Hyderabad Municipal Corporations (Amendment) Ordinance 1982.

SMT. B. Sarojini Pulla Reddy (Minister for Mun., Adm):

Sir, I beg to lay onthe Table of the House, a copy of the Hyderabad Municipal Corporatians (Amendment) Ordinance, 1982 (Andhra Pradesh Ordinance No 8 of 1982) as required ueder Sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

MR. DY.SPEAKER : Papers laid.

## GOVERNMENT BILL.
## THE HYDERABAD MUNICIPAL CORPORATIONS (AMENDMENT) BILL, 1982.

SMT. B. SAROJINI PULLA REDDY : Sir, I beg to move that leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1982.

Mr' Dy. Speaker : Motion moved.

The question is ;

That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1982.

Motion was adopted and the Bill was introduced.

Mr. Dy. Speaker : Now let us take up the Non-official Resolution please.

(Interruptions)

Sri M. Venkaiah Naidu : Sir, where is the Bill ?

## BUSINESS OF THE HOUSE

(Interruptions Bell)

Sri V. Sobhanadreeswara Rao : Sir, what about my privilege Motion.

Mr. Dy. Speaker : I have ruled it out as there is no privilege involved. It cannot be taken as a sort of privilege, as there is no privilege involved in it. When my rulling is given, please don't question it. I am not allowing any discussion about it.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :— జిల్లా పరిషత్తు అధ్యక్షుల పదవికి సంబంధించి ఇంక ఎంతమాత్రము ఎక్స్‌టెన్షన్ యివ్వడం అని హౌస్‌లో ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీ వుంది. ఆ సందర్భములో జనార్ధనరెడ్డిగారు యిచ్చిన ప్రివిలేజ్ మోషన్ ఏమి అయినది ?

Mr. Deputy Speaker : I have already ruled it out as there is no privilege involved in it.

శ్రీ పి, శోభనాద్రీశ్వరరావు ;— ఇక పొడగించము అని ఈ హౌస్‌లో చెప్పారు.

**Mr. Deputy Speaker :** I have given my Ruling, and hence no discussion on this please. Now let us take up non-official Resolutikd.

అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్,

శ్రీ గౌతు లచ్చన్న : జిల్లా పరిషత్తు చైర్మన్‌ల పదవీ కాలం నెల రోజులు పొడిగించే ఆర్డినెన్సు మీద పెట్టారు. దానికి సంబంధించిన విషయం మాటాడటానికి అవకాశం ఇవ్వరా ?

**Mr. Deputy Speaker :** When the point of order is raised, I cannot say "No" to him

శ్రీ గౌతులచ్చన్న : టేబుల్ మీద పెట్టిన ఆర్డినెన్సు గురించి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడగటానికి అవకాశం లేకపోవడం సాంప్రదాయమా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ప్రతి సారి పులి పులి అన్నట్లుగా ప్రతి దానికీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే ఏమిటి :

శ్రీ గౌతులచ్చన్న ; ఇప్పుడు మేక వస్తె పులి టేబుల్ మీదకు వచ్చింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ; సబబు అయిన పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేస్తే హౌసుకు హెల్పుపులుగా వుంటుంది

శ్రీ గౌతు లచ్చన్న : ఈ సభలోనే పెంచము, పెంచము అని చెప్పారు కదా. ఇప్పుడు నెల రోజులు పెంచుతుంటే ప్రజలు నవ్వుతారని అయిన అనుకోకపోతే ఎలా ? రెండవసారి పెంచుతూ ఈ సభలో బిల్లు తెచ్చినప్పుడు ఇక పెంచము, పెంచం అని చెప్పి ఇప్పుడు నెల రోజులు పెంచారు.

శ్రీ పి. జనార్థనరెడ్డి : పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు, రెవెన్యూ మంత్రి గారు ఇక్కడే వున్నారు. పెంచము, పెంచము అని చెప్పారో లేదో వారినే అడగండి.

**Mr. Deputy Speaker :** Now I am going to take up Non-official Resolution.

శ్రీ పి. జనార్దనరెడ్డి : అధ్యక్షా, నేను ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.....,

**Mr. Deputy Speaker :** It is over. I have already given my Ruling on that.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ఇంత ప్రాముఖ్యంగల విషయంలో తమరు నన్ను

హాంబర్లోనికి పిలువకుండా విషయం తీసుకొంటే ఎలా ? మా రైట్స్ తీసుకునే అధికారక మీకు లేదు.

Mr. Deputy Speaker : I am not a time grabber. I have not taken your right. I have to regulate the business of the House also.

శ్రీ పి. జనార్థనరెడ్డి : మంత్రిగారు కేటగారికలుగా ఎక్స్టెండ్ చేయుము అని చెప్పినప్పుడు.....,

Mr. Deputy Speaker : Please don't raise that topic. That is already over.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : రైట్ లేదని అంటారు.

According to Rule 163, I have moved this.

ఈ మధ్య గవర్నరుగారికి ఒక మెమొరాండం ఇచ్చాను. స్పీకర్ ఎన్నిక జరపడం లేదు. డిప్యూటి స్పీకర్‌ను ఎక్స్ప్లాయింటు చేసి......

Mr. Deputy Speaker : Don't attribute such motives to the chair please... .........

Mr. M. Omkar, please you move the Non-official Resolution.

## NON-OFFICIAL RESOLUTION

Streamlining the Police mechinery to meet the objectives of Welfare State."

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, నేను ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

I peg to move that this House recommends to the Government to take immediate appropriate steps to streamline the entire police machinery in such a way as to meet the objectives of Welfare State.

MR. DEPUTY SPEAKER : Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన తీర్మానం, సమాజం లో ప్రజలయొక్క చావు బ్రతుకుల జీవిత సమస్యకు సంబంధించిన తీర్మానం.

శ్రీ కె. గోవిందరావు ఇన్, ది చైర్

రాజ్యాంగ యంత్రం అనేది పాలక వర్గాల ప్రయోజనాలను కాపాడే రక్షక పనిముట్లు రాజ్యాంగ యంత్రంలో పోలీసు అనేక కీలకమైన పాత్ర వహిస్తున్నది. ఈనాడు పోలీసు డిపార్టుమెంటు చేస్తున్న పని ఏమిటి, ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు ఏమిటి అనేవి అనేవి మనం చూస్తే ప్రభుత్వం తన లక్ష్యాలలో క్షేమ రాజ్యం అన్నారు. డెమోక్రసీ అన్నారు. సోషలిజం అన్నారు. సెక్యులరిజం అన్నారు బలహీన, దళిత, హరిజన, గిరిజన, మహిళలకు మాన, ప్రాణ, ధన రక్షణ కలుగచేస్తామన్నారు. దానికి కావలసిన చట్టం చేశామని అన్నారు. చట్టం అమలు జరుపుతున్నామని చెబుతున్నారు. కాని ఈనాడు ఆ చట్టాలను దిక్కరిస్తున్నది ఎవరు ? ప్రజల ధన, ప్రాణ, మానములకు రక్షణ లేకుండా చేస్తున్నదెవరు ? ఈ విషయాలను మనం జాగ్రత్తగా ఆలోచించవలసివుంది. నేను వివరాలలోనికి వెళ్లేముందు ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాను. రాజ్యాంగ యంత్రంలో పోలీసు ఒక భాగమైనప్పుడు మామూలు కానిస్టేబులు పరిస్థితి ఎట్లా వున్నదో చూడాలి. వారికి సరైన వేతనాలు ఇవ్వడంలో, రిక్రూట్‌మెంటు విషయంలో ట్రాన్స్‌ఫర్ విషయంలో, ప్రమోషన్ విషయంలో ఎలాటి పక్షపాతం లేకుండా న్యాయం జరిగేటట్లు చూడాలి, వారికి గృహ వసతి, వారి పిల్లలకు విద్యా వైద్య సౌకర్యాలు కలుగచేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది. వారు చేసే ఆందోళనను ప్రభుత్వం సానుభూతిలో అర్థం చేసుకోవలసివుంది. కానిస్టేబుల్సు ఎసోసియేషన్ పెట్టు కోవచ్చు. గెజిటెడ్ ఆఫీసర్సువేరే పెట్టుకోవచ్చు. ఐ.పి.ఎస్. అధికారులు వేరే పెట్టుకో వచ్చునన్నారు. కొద్ది మంది ఉన్నతాధికారులు కానిస్టేబుల్సును ఏడిపించి, వెట్టి చాకిరి చేయించుకుంటూ వున్నవారు. తమ అలవాటును కొనసాగించుకొటానికి కానిస్టేబుల్సు ఏర్పాటు చేసుకున్న ఎసోసియేషన్‌ను బద్దలు కొట్టించారు. వారి నాయ కులను జైల్లో పెటారు, 50 మందిని సస్పెండ్ చేశారు నాకు అందిన సమాచారం ఇట్టి షుమారు 80 మంది సస్పెన్షన్‌లో గాని, డిస్మిస్ లో కాని వున్నట్లు తెలుస్తున్నది. దిఇన్స్‌స్టేటు చేసిన వారికి కూడా షోకాజ్ నోటీసు ఇచ్చి ఏడిపిస్తున్నారు, ఇదివరకు హోంమంత్రిగా వున్న ప్రభాకరరెడ్డిగారు, ఇప్పటి మంత్రి జగన్నాధరావుగారు వారి సమస్యలను మానవతా దృష్టితో పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. కక్ష సాధింపు చర్యలు తీసుకోకుండా మీరు చేసిన వాగ్దానాలను నిలుపుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగావారి సమస్యలపైఒక పాలసీ ప్రకటించారు. వారు ప్రకటించిన పాలసీలను అమలు జరుపవలసిందిగా కోరుతున్నాను. అంతకన్నా ఎక్కువ అధనంగా కోరడం లేదు. అంతేకాదు, సెట్సురీ ఆర్గనైజేషను సందర్భములో సైటు

రీఆర్గనైజేషను కమీషను ఒక హామీ ఇచ్చింది. ఆ హామీ ప్రకారం 1,11.1956 కు పూర్వము ఎవరైతే ఎపాయింటు చేయబడి వున్నారో అటువంటి వారందరు కూడా ఒక స్టేజీ అప్ ప్రమోషను పొందడానికి లేక దానితో సమానమైనటువంటి ఆర్థిక లాభం పొందడానికి గాని అర్హులు అవుతారని వుంది. అది కేవలం ఒక పోలీసు డిపార్టు మెంటుకే కాదు. మొత్తం ప్రభుత్వములోని అన్ని అంగాలకు వర్తిస్తుంది. అయితే కొన్ని అంగాలలో అమలుపరిచారు. పోలీసు డిపార్టుమెంటులోని కొన్ని సెక్షన్సులో అమలు జరిపారు, అంతటా అమలు జరుపలేదు. అది అమలు జరపాలనేది కోరిక అదీ సామాన్యమైన కానిస్టేబుళ్లకు సంబంధించిన విషయము. వారి స్థితిగతుల విషయములో సమాజం, ప్రభుత్వం సానుభూతితో చూచి వాటిని పరిష్కరించవలసిందే. దానిలో ఎవరికి ఎటువంటి అభిప్రాయభేధం లేదు.

ఇక శాంతి భద్రతల నిర్వహణ సమస్య వస్తుంది. నిజానికి పోలీసు డిపార్టు మెంటును సరిగా పరిశీలిస్తే కోర్టు తీర్పులను అమలుజరుపవలసిన డిపార్టుమెంటే వాటిని ధిక్కరిస్తున్నది. ఉదాహరణకు చెప్పాలంటే అనేక చోట్ల భూముల విషయమైఇంజక్షను ఆర్డర్సుజారీ చేస్తున్నారు. పోలీసువారిని సహాయం చేయమంటున్నారు. నిజమైన హక్కు దారులకు సహాయం చేయుమంటే - కోర్టు ఆర్డరు వున్నప్పటికీ — సహాయం చేయకుండా కేవలం ఎవరైతే డబ్బు ఇస్తారో అవతలివైపు నుండి వారి ప్రక్కన చేరి అసలు హక్కు- దారునకు భంగం కలిగిస్తున్నారు తాజా వుదాహరణ. నర్సంపేట తాలూకాలో చింద పల్లి లక్ష్మీపురం గ్రామములో కోర్టు ఆర్డరును ధికరించి, లంచాలు తీసుకొని భూస్వా ముల కనుగుణంగా ఒక రక్షితకౌలుదారుకు వ్యతిరేకంగా 38 (ఇ) క్రింద పట్టా ఇచ్చి నటువంటి హక్కుదారుకు వ్యతిరేకంగా కబ్జాలో వున్న భూమి నుండి తొలగించి అతనికి అన్యాయం చేస్తున్నారు. గత సంవత్సరం ఆ భూమిలో వున్న సుమారు మూడు వేల రూపాయల పంటను దోచుకున్నారు. ఈ రోజువరకు రక్షణలేక వారికి వూళ్లువదిలిపెట్టి పారిపోవలసిన పరిస్థితి వచ్చింది. అదే విధంగా కోర్టు నుండి, ఎక్కడైనా అక్రమంగా పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెడుతున్నారని ఎవరైనా సర్చ్‌వారంటు తెస్తే అది అమలు జరుగకుండా నానా యిబ్బందుల పాలు చేస్తున్నారు. తమకు తెలుసు, ఇదే నర్సంపేట తాలూకాలో ఇంతకుముందున్న డి ఎస్.పి రామమోహనరావు గారి మీద కోర్టు ధిక్కరణ నేరం క్రింద కేసు పెడితే హైకోర్టులో శిక్ష పడింది. నిజంగా ఉన్నతాధికార్ల బాధ్యత ఏమంటే చట్టం ధిక్కరించిన పోలీసు ఆఫీసరును శిక్షించాలి, అది ప్రభుత్వ బాధ్యత కూడ. ఒక డి.ఎస్.పి. తప్పు చేశాడని, లేక ఒక ఎస్. ఐ. తప్పు చేశాడుగదా అని పోలీసుల్లో డీమోరలైజేషను రాకుండా వుండాలంటే ఏమి చేయా లని చెప్పి ప్రభుత్వ ప్లీడర్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్సును, యీ చట్టాలను ధిక్కరించే

కోర్టు అర్డర్లను దిక్కరించే పోలీసు అధికారులకు మద్దతుగా వుంచుతూ నడుపుతూ వస్తున్నారు. చివరకు ఈ రోజు ఆయన సుప్రీంకోర్టుకు పోవడానికి ప్రభుత్వం తన ఖర్చుతో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌నే గాకుండా ఎటార్ని జనరల్‌కు వ్రాయడం జరిగిందంటే ఇదేమి పద్ధతియో ఆలోచించండి. అంతే కాదు, రాజయ్యా అనే వ్యక్తి పోలీసు కస్టడిలో వున్నందున అతని భార్య వెళ్లి కంటెంప్టు ఆప్ కోర్టు క్రిందనో లేక సర్చ్ వారంటో తీసుకుని వస్తే నీవు నాకు వ్యతిరేకంగా వెళ్లి తీసుకువస్తావా అని చంపి వేసిన వుదాహరణలు మనవద్ద వున్నవి. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే ఒక యాస్పెక్టుకు సంబంధించినవే అనేకం వున్నవి. రాజ్యాంగ చట్టంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరు సమానులే. ఒక పోలీసు ఆఫీసరు సామాన్య వ్యక్తినికొడుతాడు, చిత్రహింసలు పెడతాడు. ఆ వ్యక్తి కోర్టుకు ప్రైవేటు కంప్లేంటు పెట్టడానికి వెడతాడు, ప్రవేటు కంప్లేంటు పెట్టగానే మెజిస్ట్రేటు ఏమి చేస్తాడు, హాజరు కావలసిందని సమ్మన్లు జారీ చేస్తాడు. రెండున్నర సంవత్సరాలు అవుతుంది ప్రతి 15 రోజులకొకసారి పది రోజులకొకసారి సమ్మన్లు జారీ అవుతూ వుంటాయి, సమ్మన్లు జారీ అవడమేకాదు. నాన్‌బేలిబుల్ వారంట్లు కూడ జారీచేస్తూ వుంటారు.అవి అమలు పరచడం త్రూ ఎస్.పి. ద్వారా చేస్తూ వుంటారు. కాని రెండున్నర సంవత్సరాలు అయినా ఈ రోజు వరకు ఆ సమ్మన్సు తామీలు కావు. ఇంతవరకు ఆ నోటీసులు సర్వ్ కావే, ఏమిటి, ఎక్కడ పోతున్నవి ? ఎస్.ఐ. డ్యూటీలో వుంటాడు, పనిచేస్తూ వుంటాడు, జీతంఎత్తుతుంటాడు, కోర్టుకు పోతూ వుంటాడు. కానిఈ ప్రయివేటు కంప్లేంటులో హాజరు కావడానికి మాత్రం అయన పత్తా దొరకదు, నాట్‌సర్వ్‌డ్ అని వుంటుంది. కాని అదే ప్రైవేటు కాంప్లేంటు ఒకవేపిలో వాయిదాకుహాజరు కాలేకపోతే ఆ కేసు డిస్మిస్ అవుతుంది. ఏమిటి న్యాయం ? పోలీసు డిపార్టుమెంటు బాధ్యత ఇదేనా ? అంతేగాదు, ఇదే పోలీసు డిపార్టుమెంటు ఒక్క నర్సంపేట తాలూకాలోనే నాకు తెలిసినంతవరకు 14 సంఘటనలకు తగ్గకుండా 14 సందర్భాలలో ప్రైవేటు కంప్లైంటులను గాని వ్యక్తులను గాని పట్టుకొని చిత్రహింసలు పెట్టి గూండాలతో కొట్టించి కోర్టులకు హాజరుగాకుండా చెసి కేసులు లేకుండా చేశారు. చట్టాలను ధిక్కరించెది ఎవరు అనేసంగతి తెలుసుకోండి.ఇటీవలి గరిడేపల్లి పోలీసు స్టేషన్‌లో హుజూరునగరు తాలూకా క్రింద–ఒక కంప్లైంటు యివ్వడం జరిగింది. భూమి త్రవ్వుతుండగా బంగారం దొరికింది. ఆ బంగారమును గరిడేపల్లి ఎస్.ఐ.తీసుకున్నాడు. ఎఫ్.ఆర్ మాత్రం తహసిల్దారుకుపంపాడు. పంపించిన నెల రోజుల వరకు బంగారము దాఖలు చెయనందున విలేఖరులు వెళ్లి ఎస్.ఐ.ని అడిగితే పంపానన్నాడు. తహసిల్దారును అడిగితే నా వద్దకురాలేదన్నారు. ఆ తరువాత అసలు నగలు గాకుండా వేరే నాణాలు తీసుకుపోయి కుంభకోణం చెసి పెట్టారు. ఇప్పటికి ఆరు నెలలు దాటుతూ వుంది, ఈ రోజు వరకు ఆ ఎస్.ఐ. మీద చర్య తీసుకోలేదు, కనీస విచారణ జరుగలేదు, కొన్ని లక్షల రూపాయల విలువ

గల బంగారానికి సంబంధించిన నేరం, ఈ రకమైనటువంటి వుదాహరణలు కరీంనగరం, వరంగల్ జిల్లాల నుండి అనేకం వున్నవి. ఉన్నతాధికారులతో కలిసి తలా ఇంత పంచుకుంటారు తప్ప ప్రభుత్వానికి రావలిసిన పురాతన ద్రవ్యనిధిని ప్రభుత్వానికి దక్కకుండా చేస్తున్నారు. అంతకన్నా ఇంకేమి కావాలి? మరొక విషయం. ఈ రోజు హైదరాబాదు సిటీలో చూసే పోలీసులు, మేము ప్రజా సేవకులం మీకు సేవ చేయడానికి వున్నామని వ్రాసిపెడుతున్నారు పర్వాలేదు, ఆ మాత్రం మాటలు అన్నందుకు సంతోషమే ఆ బోర్డ్సు కట్టిస్తున్నందుకు. కాని వాస్తవం ఏమిటనేది మనవి చేస్తాను. మంత్రిగారికి తెలియనిది కాదు. బాగా తెలుసు, ఎవరికి వారు సేవకులు ? ఎవరికి వారు స్నేహితులు ? ఎవరైతే డబ్బు ఇస్తారో వారికి వారు స్నేహితులు. డబ్బు ఇచ్చేవాడు భూస్వామి కావచ్చు. పెట్టుబడిదారుడు కావచ్చు, ముండలను తార్చేవాడు కావచ్చు, జూద గృహాలు కావచ్చు; వ్యభిచార గృహాలు కావచ్చు, దొంగ సారాయి అమ్మేవారు కావచ్చు బ్లాకు మార్కెటీరు కావచ్చు, ఏదరైనా ఒక సంఘ వ్యతిరేకి కావచ్చు, గుండాకావచ్చు, హంతకుడు కావచ్చు, లంగ కావచ్చు, దొంగ కావచ్చు. ఎవరయితే డబ్బు ఇస్తారో వారికి మాత్రమే సేవకులు, వారికి మాత్రమే మిత్రులు, ఇవి ఈ రోజు వున్నటువంటి స్థితి. అది కాదంటారా? ఎన్నో ఉదాహరణలు ఇంతవరకు ఈసభ ముందు వచ్చాయి. ఏ రకంగా ప్రభుత్వ స్వరూపం, పోలీసు డిపార్టుమెంటు స్వరూపం మారిందనే విషయం చెప్పవలసి వుంటుంది, మీరు బయటకు వెళ్లిచూడండి. ఒక రైతు డబ్బు పిక్‌పాకెట్ అయినా లేక ఇంట్లో దొంగతనం జరిగినా లేక తన స్త్రీ మీద అత్యాచారం జరిగినా పోలీసు స్టేషనుకు వెళ్లి చెప్పగలుగుతాడా ? పోవడానికి భయపడుతాడు పోతే డబ్బు అదనంగా ఇచ్చుకోవాలి. రెండవది, అవతలి పార్టీ పలుకుబడి కలిగి వుంటే అదనంగా డబ్బు ఇచ్చినా కూడ ఆ తరవాత వీపు విమానం మ్రోగడం తప్ప న్యాయం మాత్రం జరుగదు. అందుకని చాలా మంది ఈ రోజు చెప్పాలంటే నూటికి 50, 60 మంది బాధితులు పోలీసు డిపార్టుమెంటు దృష్టికి తీసుకురావడం లేదు. రికార్డు మీద వుండడం లేదనే సంగతి గమనములో వుంచుకుంటే రేటు ఆవ్ క్రయిం ఆర్ అఫెన్స్ లెక్కలోకి వచ్చేది 40 వర్సంటు మాత్రమె అనేదస్పష్టమౌతుంది, అందుకని మొత్తంగా చూచినప్పుడు నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది అదొక వైపు అట్లా వుండగా మరొక వైపు శ్రేయోరాజ్యం అన్నారు, సోషలిజం అన్నారు. కాని నిర్మించేది ఎవరి రాజ్యం ? గుత్త పెట్టుబడిదారీ నాయకత్వంలో జమిందారీ పెట్టుబడిదారీ ప్రభుత్వం ఇది, ఆ వర్గాలను పెంచి పోషిస్తున్నారు. ఆ వర్గాలను బలపరుస్తున్నారు. మీరు చేసే చట్టాలు వారికి అనుకూలంగా వుండేటట్లు తీర్చిదిద్దుతున్నారు. భూ సంస్కరణం చట్టం, అర్బన్ ల్యాండు సీలింగు చట్టం వారి కొరకు తీర్చిదిద్దబడింది. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలకు సంబంధించింది అదే విధంగా తీర్చి దిద్దబడింది, అన్‌టచబుల్ యాక్టు ఆ విధం

గానే తీర్చిదిద్దబడింది మీరు మంచి కోసం చేశామని చెబుతున్న సర్వ చట్టాలు స్వార్థ పరులకు, భూస్వాములకు, పెట్టుబడి దారులకు, దోపిడీ దార్లకు వినియోగపడే విధంగా మలుస్తున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ : ఈ పోలీసు డిపార్టుమెంటునంతా ఆ వర్గాలకు ఉపయోగ పడే విధంగా మీరు మలుస్తున్నారు, ఆ వర్గాల సంరక్షణ కోసం ఆ డిపార్టుమెంటును ఒక వాలంటరీ వింగుగా తయారుచేసి ఉంచుతున్నారు. ఈ రోజున ఏమి జరుగుతున్నది దోపిడి వర్గాలు తమ స్వంత సైన్యాన్ని నిర్మించుకొంటున్నాయి. దొంగ సారా కంట్రాక్టర్లు తమ స్వంత సైన్యాన్ని నిర్మించుకొంటున్నారు. జూద గృహాలవారు తమ స్వంత సైన్యాన్ని నిర్మించుకొంటున్నారు ఎవరికి వారికే గుండా గ్యాంగులు ఉన్నాయి. ఆ గుండా గ్యాంగులకు ఈ పోలీసు డిపార్టుమెంటు అండ ఉంటుంది. అటువంటప్పుడు పోలీసు డిపార్టుమెంటుకు గూండా గ్యాంగులకు తేడా ఏమిటి ? మీరు సామాన్య ప్రజల లోకి పోయి అడగండి. ఏమీ తేడా లేదని చెబుతారు. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవిచెస్తాను. పోలీసు డిపార్టుమెంటులో నీతినిజాయితీగల అధికారులు లేరని నా ఉద్దేశం కాదు. లేదా నీతికి నిజాయితీకి కట్టుబడి పనిచెసేవారు ఎవరూ లేరని నేను అనడం లేదు. వారి సంఖ్య బహు స్వల్పం. అటువంటివారిని మీరు ఏడిపంచుకొని తింటున్నారు. వారిని ట్రాన్స్‌ఫర్సులో ఇబ్బంది పెడుతున్నారు. వారికి జీతాలు ఇచ్చె దగ్గర ఇబ్బంది పెడుతున్నారు. వారికి రావసిన ప్రమోషన్సులో ఇబ్బంది పెడుతున్నారు. జిల్లాలలో, తాలూకాలలో శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించె వారిని తీసుకొని వచ్చి ఇక్కడ ఆఫీసులో పెడుతున్నారు. లేకపోతే మందుల కల్తీ నిరోధానికి వెదతారు. ఈ విధంగా పోలీసు డిపార్టుమెంటుకు ఉన్నటువంటి కొద్ది గౌరవాన్ని పోగొట్టవద్దని మనవి చెస్తున్నాను. ఏ రోజు పత్రిక విప్పినా రాష్ట్రంలో మానభంగాలు లేనటువంటి రోజు ఏదైనా ఉంటున్నదా? దొంగతనాలు జరుగనటువంటి రోజు ఏమైనా ఉందా ? రైళ్లలో దోపిడి, లేనటువంటి రోజు ఏమైనా ఉందా ? చివరకు హత్యలు జరుగని రోజు ఏమైనా ఉంటున్నదా ? కొట్లాటలు జరుగని రోజు ఉంటున్నదా ? ఎందుకు ఈ రకంగా బహిరంగంగా జరుగుతున్నాయి ? మీరు కొన్ని లెక్కల గారడి చెప్పవచ్చు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం మెరుగు, గతాన్ని పోలిస్తే ఇప్పుడు తక్కువ అని చెబుతారు. నేను ఆ అంకెల గారడిలోకి పోవడంలేదు. హోంశాఖ మంత్రిగా ఉన్నటువంటి శ్రీ జగన్నాధ రావుగారు ఒక రాజకీయ నాయకుడు కనుక ఆలోచిస్తారనే ఆశతో నేను అప్పీల్ చేస్తున్నాను. రాజకీయ నాయకుడుగా చూడవలసింది లెక్కలా లేక జనరల్ ట్రెండా ? జనరల్ ట్రెండు మాత్రమే చూడవలసి ఉంటుంది మనం చూడవలసింది లెక్కలు కాదు. అఖిల భారతస్థాయిలో ఇటీవల జరిగినటువంటి మల్కాసింగ్ ఉదంతం ఏమిటి ?

మల్కాసింగ్ గజ దొంగ హంతకుడు. అనేక హత్యలతో, అనేక లూటీలతో, మానభంగాలతో సంబంధం కలిగినటువంటి మహా నేరస్థుడు. మల్కాసింగ్ సరండర్ అవుతున్నాడని చెప్పి ఒక ఉన్నతాధికారి తన జీపులో కూర్చో బెట్టుకొని తోలుకొస్తాడు. ఒక ముఖ్యమంత్రి తనుఎక్కడికో పోయే ప్రయాణాన్ని కాన్సిల్ చేసుకొని విమానంలో వస్తాడు. 50, 60 వేలమంది జనాన్ని సమీకరిస్తారు. ముఖ్యమంత్రితోబాటు కుర్చీ వేసి కూర్చోబెడతారు, పూలదండలు వేస్తారు. అతను రాజకీయ ఉపన్యాసం ఇచ్చినట్లు ఉపన్యాసం ఇస్తాడు. ఆ ఉపన్యాసం సారాంశం ఏమిటంటే నేను ఎప్పుడూ ప్రజలకు నష్టం చేయలేదు, నేను చేసింది అంతా ప్రజా సేవ అన్నాడు. ఖద్దరు గుడ్డ ముఖ్యమంత్రితో సహా అందరూ చప్పట్లు కొడతారు. అతను వేసుకున్నందుకా ? ఉర్దూలో ఒక సామెత ఉంది.

سو سو چوہے کھا کے بلی حج کو چلی

వెయ్యి ఎలుకలకు తిని పిల్లి ముస్లిమ్సుయొక్క పవిత్ర స్థలానికి పోతే చేసిన పాపాలు పోతాయన్న మాట. ఖదరు గుడ్డ వేసుకుంటే చాలు ఎన్ని హత్యలు చేసినా పరవాలేదు. ఎన్ని మానభంగాలు చేసినా పరవాలేదు. ఎన్ని లూటీలు చేసినా ఫరవాలేదు అన్న మాట. ఇంతకన్నా సిగ్గుచేటైన విషయం ఏమైనా ఉంటుందా ? ఈ సంఘటనలను నేను విడిగా చూడటం లేదు ఈ దొంగలతో పాలక పక్షానికి, పోలీసు డిపార్టుమెంటుకు ఉన్నటువంటి అవినాభావ సంబంధం ఏమిటి ? ఈనాడు మీరు ఈ దొంగలను ఉపయోగించు కొంటున్నారు. మీ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించు కొంటున్నారు. శ్రీ వినోబాభావే, శ్రీ జయప్రకాశ్ నారాయణగారు చేసినటువంటి సంఘటన లాంటిది కాదు ఇది. అంతకు ముందు వినోభాభావే, జయప్రకాశ్ నారాయణగారు చంబల్ లోయలో దొంగలను సరండర్ చేసినప్పుడు బేషరతుగా చేశారు. పోలీసు కేసులను నడిపారు. ఇక్కడ ఏమి చేశారు. కేసులన్నీ ఎత్తివేసారు. జనరల్ ఏమినాసీ అతనికి ప్రకటించారు. ఈనాడు మీ గవర్నమెంటు ఎవరిమీద ఆధారపడుతున్నది ? గుండాలమీద, దొంగల మీద. ఈ మధ్య ఈనాడు పత్రికలో ఒక చక్కటి కార్టూన్ వచ్చింది. ఈనాడు పత్రికతో ఎవరికైనా బేధాభిప్రాయాలు ఉండవచ్చు. ఒక దొంగ ఒక తుపాకి వేసుకొని కూర్చుంది. ఫోను తీసుకొని మాటాడేది ఇందిరాగాంధియేనా ? ఈసారి అయినా మా గ్రూప్ వారికి ముఖ్యమంత్రి పదవి ఇస్తారా లేదా అని. ఈనాడు ఇటువంటి హంతకులను శాసనసభ్యులుగా తీసుకొని వస్తున్నారు. 35 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత

అధికార పార్టీ ఎటువంటి సరుకును తయారు చేస్తున్నది ? రాజకీయ రంగంలోకి ఎవరిని తీసుకొని వస్తున్నది ? గుండాలను, హంతకులను, దొంగలను, ఖూనీ కోరులను, మాన భంగాలు చేసే నీచులను, బ్లాకుమార్కెటీర్సును, ఇటువంటి వారినందరిని తీసుకొని వస్తున్నారు. దీనిని బట్టి అర్థమవుతున్నది ఏమిటి ? వారి పతనాన్ని సూచిస్తున్నది. ఈనాడు పెట్టుబడిదారీ, జమిందారీ ఆర్థిక వ్యవస్థ ఏ రకమైన సంక్షోభంలోపడి క్రుస్సి కంపు కొడుతున్నదో దానియొక్క ప్రతిబింబమే ఈ పోలీసు డిపార్టుమెంటులో ఉందని మీకు తెలుస్తుంది. వీటన్నింటికి పరాకాష్టకు చెందింది నరసంపేట తాలూకా నేను ఇక్కడ ఒక విషయం మనవిచేస్తాను. నేను శాసన సభ్యుడిగా, మార్కిస్టు కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన ప్రతినిధిగా మొదటినుంచి ఒక విషయం చెబుతున్నాను. ఎవరిని ఎవరు కొట్టినా తప్పే, ఎవరిని ఎవరు చంపినా తప్పే. తప్పును తప్పుగా చూడండి. నేరాన్ని నేరంగా చూడండి. నేరస్థులకు ఇవ్వవలసిన శిక్ష ఇవ్వండి. కాని కాంగ్రెస్–ఐ పేరుతో ఉన్నటువంటివాడు ఏ తప్పు చేసినా పరవాలేదనే లైసెన్సు ఇవ్వడం అనేది చెడ్డది. అది కనుక వారు ఇస్తూ పోతే రెండవ పక్షాన్ని ఆపడం కష్టమని మనవి చేస్తూ వస్తున్నాను. నరసంపేటలో ఇటీవల జరిగిన రెండు సంఘటనలు చెబుతాను. జూన్ నెల 2వ తేదీ నుంచి జూన్ నెల 15వ తేదీవరకు నాలుగు హత్యలు జరిగాయి, ఇందులో మహమ్మదాపురంలో జూన్ 2వ తేదీన జరిగినటువంటి హత్యలు మీరు చూస్తే తెలుస్తుంది.

శ్రీ మారెళ్ల కుమారస్వామి మా యువజన సంఘానికి కార్యదర్శి, బొడిగె సాలెయ్య మా తాలూకా గీత సంఘానికి ఉపాధ్యక్షుడు. వారిద్దరూ మీటింగులో ఉంటే రాత్రి 9 గంటలకు వచ్చి తుపాకులతో, బాంబులతో కొట్టివేశారు. గొడ్డళ్లతో నరికారు. ఎవరు నరికింది ? ఎట్లాగ నరికారు ? మే 31 న నరసంపేట నుంచి ఈ గ్యాంగులు కత్తులు, తుపాకులు తీసుకొని బహిరంగంగా రాత్రి 9 గంటల నుంచి బజారులో పోతూ ఉంటే డి.ఎస్.పి. జీపు డ్రైవరు భార్య చూసింది. ఇంత బహిరంగంగా పోతున్నారేమిటి అంటే అప ఎవరూ లెక్కలోకి తీసుకోలేదు. అప్పుడు కుమారస్వామి, సాలెయ్య గ్రామ ములో లేరు, కనుక హంతకులు ఆ ప్రకారం ఉన్న కమ్మపల్లి గ్రామంలో దాక్కొన్నారు 31వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో డి ఐ జి గారి ఆదేశం ప్రకారం ఇదే మహమ్మదాపురంకు, సమీపంలో పశ్చిమ దిశనున్న వెంకటాపురం, దుగ్గొంటి గ్రామాల లో పడి బాంబులు, కత్తులు ఉన్నాయని మార్కిస్టు కార్యకర్తల ఇళ్ళమీద పడి ఊరిలో మగవారు లేకుండా తరిమివేసారు.

ఏమిటండి దీనికి దానికి లింకు ? అటునుంచి చూస్తేనేమో 31వ తేదీ రాత్రి నరసంపేట నుంచి గుండాలు పోతారు, అదే 31 రాత్రేమో గుండాలు తూర్పు నుంచి వస్తె పోలీసులు

పడమర ప్రక్కనుంచి పోతారు అన్నమాట. అంతే కాదు మే నెల 29వ తారీకు నాడు వక్కల సాంబయ్య అనే మా అభిమానుడిని పట్టుకొని పోలీసు కష్టడిలో పెట్టుకొని పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు చెప్పిన మాట ఏమిటి ? అరే నువ్వు కుమారస్వామి ఉండడం వల్లనే ఈ నల్లబెల్లి ప్రాంతంలో అలజడులు జరుగుతు ఉన్నవి. మీరిద్దరు చచ్చి పోతే ఈ ప్రాంతం పీడ పోతుందిరా అని ఆ రకంగా అంటూకుఅన్నమాట, 29వ తారీకు నాడు ఆయన అన్నమాట, 31వ తారీకు నాడు ఈ పోలీసు దాడి, గుండాల ప్రయత్నం తరువాత రెండవ తారీకు నాడు రాత్రి చంపివేశారు 3వ తారీకు నాడు పోలీసు డి.ఐ,జి. గ్రామానికి వెళ్లి చేసిన పని ఏమిటీ ? గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో చంపారు అని ప్రెసు స్టేటుమెంటు ఇస్తారు, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో చంపారు అని ఎఫ్.ఐ.ఆర్. పంపుతారు. ఏమిటండీ ? కనీసం ఎవరైనా ప్రక్క ఇంటీ వారినైనా ఆలోచి చారా ? ఆధారాలతో సహా ఇస్తే దరఖాస్తు ఇచ్చినటువంటి వాడిని చచ్చిపోయిన వాడి మేనల్లుడిని జైలులో పెడతాము అని బెదిరించి అతనితో ఈ దరఖాస్తు నేను వ్రాయలేదు అని అనిపిస్తారు అన్నమాట. ఇది మీ పోలీసు డిపార్టుమెంటు యొక్క న్యాయం, నిష్పాక్షికత అంతే కాదు, ఇంకొక విషయం మనవి చేస్తున్నాను, 3వ తారీఖు నాడు ఉదయం మా వరంగల్లు టౌన్ పార్టీ కార్యదర్శి జి. రాములుగారు వరంగల్లు తాలూకా అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు బాబూరావు గారిని ఏమిటండి రెండవ తారీకు రాత్రి అంత ఘోరము జరిగింది మహమ్మదాపురంలో అంటే వారు అంటారు అరెరే ఇప్పుడే జరిగిందయ్యా మేము నిన్ననే అనుకున్నాము ఏదో జరిగిపోతుందని, నేను, డి.ఐ.జి. ఎడిషనల్ సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు మేము ముగ్గురము కలసి అనుకున్నాము, నిన్ననే, అని, నిన్ననే అంటే ఏమి అన్నమాట : 2వ తారీకు, 2వ తారీకు ఉదయం ఈ పోలీసు అధికారులు అనుకుంటారు అన్నమాట. ఈ రకంగా ఇంత దగ్గరగా సంబంధం ఉన్నది, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో వచ్చి చంపారు అంటారు, తుపాకులు ఉపయోగిస్తారు. బాంబులు ఉపయోగిస్తారు, డ్రెస్సులు కుట్టిన వాడికి తెలుసు. అంతేకాదు, ఇంకా ఆశ్చర్యమైన విషయం ఏమిటంటే ఒక్కనాడు ఒక్క కాంగ్రెసు (ఐ) గాని ఒక్క నక్సలైటుకి గాని వాళ్ళకి సంబంధించిన ఇళ్ళను చూడడమో వాళ్ళను వెదకడమో ఏమైనా జరిగిందా ? అది ఏమీ జరగలేదు. ఈ రోజువరకు జరగలేదు. అదే విధంగా-జూన్ నెల 12వ తారీకు నాడు ఇదే ఇక్కడ మహమ్మదాపురంలో దాడిచేసిన గాంగులలో మరికొంత మంది మిగతా వారు సుమారు 60 మంది అడవి ప్రాంతానికి వెళ్లారు. పోతూ పోతూ 12వ తారీకు నాడు రాత్రి అశోక్‌నగర్‌మీద దాడి కోసము కొంత బాచ్ ఉంది మిగతా బాచ్ అవతలకి వెళ్లింది, చంద్రన్న దళము దేవన్న దళము ఉన్నాయి అక్కడ. వాళ్ళతోటి సంబంధాలు పెట్టుకున్నారు. 13, 14 తారీకున బహిరంగంగా తిరిగారు. 15వ తారీకు నాడు వారేమో తండ్రి కొడుకు ఇద్దరు కోయలను తీసుకువెళ్లి చంపివేశారు

కొడుకు ఈనం రాజేశ్వరరావు. ఆతను మా పార్టీ కార్యకర్త. అతని తండ్రి ఈనం రామస్వామి, నిర్బంధాలకు తట్టుకోలేక మీతోనే ఉంటాను అని కాంగ్రెసు వాళ్ల కాళ్లు పట్టుకున్నప్పటికీ కూడా అతనిని బ్రతికించలేదు. చంపేశారు. ఈ రోజు వరకు కనీసం ఏ యే గ్రామంనుంచి ఎక్కడెక్కడ తిరిగారు, ఎవరు అన్నము పెట్టారు, ఎవరు రక్షణ ఇచ్చారు మనుషులు ఏమిటి అని అన్ని వివరాలు తెలిసినప్పటికి కూడా ఈ రోజు వరకు ఎవరిని ముట్టుకోవడం లేదు. ఏమిటండీ దీనికి భావము ? అంతే కాదు,ఎక్కడన్న ఒక్క కాంగ్రెసు (ఐ) నాయకుడో కార్యకర్తో చచ్చిపోతే వారు వారి గ్రూపు తగాదాలతో చచ్చినా మాకే అంటకడతారు, ఎవరయినా దొంగ వచ్చి చంపినా మాకే అంటగట్టారు, అంట కట్టి చేసిన పని ఏమిటి? ఊళ్ళమీద పడుతున్నారు, జిల్లాలో మొన్న జరిగిన సంఘటన కాంగ్రెసు గ్రూపుల మధ్యను జరిగిన తగాదా. దీనిని మా కమ్యూనిస్టు పార్టీకి అంటకట్టి – ఇప్పుడు ఈ వేళ ఉదయం నాకు వచ్చిన సమాచారం ప్రకారం చుట్టు 15 ఊళ్ళమీద పోలీసులు గూండాలు కలిసి దాడి చేస్తున్నారు, నిన్నటి రోజున జల్లి గ్రామంలో పోలీసుల సమక్షంలోనే కొన్ని ఇళ్ళు లూటీ చేశారు, కొంత మందిని దెబ్బలు కొట్టారు, కొందరికి తలకాయలు కూడా పగిలినాయి. ఎవరూ ఆదుపు పెట్టరు, జనం ఉండలేక పోతున్నారు, తిరగలేకపోతున్నారు, నేను మొదటి నుంచి మొత్తుకుంటున్నాము. గత 2 1/2 సంవత్సరాల నుంచి నర్సంపేట తాలూకా, ఆ ఏరియా నక్సలైట్లు, కాంగ్రెసు (ఐ) పోలీసులు కలిసి సాగిస్తున్న మారణ కాండతో పౌర హక్కులు పోయి నవి, నర్సంపేటలో దాడులు జరుగుతున్నవి, భయానక వాతావరణం ఉన్నది అని చెబుతూ వస్తున్నాను. ఆ తాలూకా రెవిన్యూ గ్రామాలు 190. 168 గ్రామాల మీద దాడులు జరుగుతాయి. కొన్ని కొన్ని గ్రామాల మీద 60 సార్లు దాడులు జరుగుతాయి, ఈ దాడులు పోలీసులు గుండాలు చేస్తారు. ఇప్పటికి 34 మందిని చంపారు 15 లక్షల రూపాయల ఆస్తిని దోచుకోవడం. ధ్వంసం చేయడం చేశారు, కోర్టుల చుట్టూ త్రిప్పు తున్నారు. 3000 మంది ప్రజలను చిత్ర హింసలకు గురిచేశారు. 4000, 3000 మంది ప్రజలను గ్రామాల నుంచి తరిమివేశారు. ఈ రోజుకి కూడా నర్సంపేట టౌనుకి పోయే పరిస్థితిలేదు ఊళ్ళలో కూడా వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదు. తాడి చెట్టు ఎక్కే స్థితిలేదు. గుండాలు ఒక వైపున, కాంగ్రెసు (ఐ) పక్షం మరొక వైపున, ఒక వైపున కొండపల్లి సీతారామయ్యకు సంబంధించిన రేడికల్సు, లింబియావో గ్రూపు ఇంకొక వైపునుంచి, చంద్రపుల్లారెడ్డి గ్రూపు, ఇవి అన్ని గ్రూపులకు సంబంధించినటు వంటి నక్సలైట్లు, ఈ కాంగ్రెసు (ఐ) వీరు కలిసి సాయుధులుగా మా పైన ఇటువంటి దాడులు చేస్తున్నారు. గ్రామాలలో, అడవులలో కాంగ్రెస్సు వారు హాయిగా ఉండవచ్చు. వారి వ్యవసాయాలకు నష్టము ఉండదు. వారి బిజినెసుకి నష్టము ఉండదు, వారి కల్లు గీత కార్మికుల వృత్తికి నష్టము ఉండదు. వారు ఒంటరిగా తిరగవచ్చు. స్వేచ్ఛగా తిరగవచ్చు కాని మార్క్సిస్టు కమ్యూనిస్టు అనుకున్నవాడు మాత్రం ఉండలేడు.

టౌనులో తిరగలేదు. బస్సులలో ప్రయాణం చేయలేదు అన్నామాట. నెలల తరబడి, ఏండ్ల తరబడి భార్యా పిల్లలను వదులుకొని మా కార్యకర్తలు ఊళ్లు వదిలిపెట్టి నానా అవస్థలు పడుతున్నారే. మేము ఒక రోజు కాదు, రెండురోజులు కాదు, చెబుతూ వస్తున్నాము. నేను అప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడికి 1978 సెప్టెంబర్ 26వ తారీకు నాడే అప్పటికి వస్తున్న మార్పులు, పరిస్థితులు అన్ని కూడా వారి దృష్టికి తీసుకువచ్చాను. వారికి నేను చెప్పినటువంటి విషయం ఇది :

If the present state of affairs is allowed to continue the Law and Order situation in Narsampet Taluk would become from bad to worse. The joint attacks of the Congress (I) and the so called extremists would develop into blood bath. The Police would become a mere tool in the hands of unsocial elements acting in the name of Congress (I).

ఇది నేను 1978 సెప్టెంబరు 26వ తారీకు నాడు ఇచ్చినటువంటి లేటరు. నాలుగు పేజీల లెటరు. వివరాలతో సహా. ఏ యే రోజున ఎక్కడ జరిగింది సంఘటన అని చెప్పాను. అదే లెటరులో ఒక మాట కూడా చెప్పాను. 1978 ఎన్నికలు తరువాత ఆ జిల్లాలో ఉన్న ఒక మంత్రిగారు కావాలి అని ఈ పని చేయిస్తున్నాడు అనే విషయాన్ని కూడా ఇందులో దృష్టికి తీసుకువచ్చాను. అంతే కాదు ఆ తరువాత 1979 జులై నెలలో అప్పటి ఇన్స్‌పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు అక్కడికి వచ్చిన సందర్భంలో వారికి ఒక దరఖాస్తు ఇచ్చాను. ఆ దరఖాస్తు నకలు ముఖ్యమంత్రికి కూడా ఇచ్చాను. అందులో నేను చెప్పినటువంటిది ఏమిటంటే ;

"Noteworthy is that large scale manufacturing of crude bombs is taking place in the so called joint ventures of Congress (I) and Naxalites. Fire arms licenced and unlicenced are being used in their attacks along with the crude bombs."

Further it is to be noted that the Congress (I) and Naxalites have been planning and attempting to kill almost all important workers and leaders of C P I (M) in Narsampet, Warangal, Mahaboobabad, Parkal and Mulug taluks.

............Thus there is a great danger to the lives of CPI (M) by the Congress (I) and Naxalites.

ఈ విషయం 1979లో చెప్పాము. నేను ఇది చెప్పిన తరువాత ఈ దారుణమైన దాడులు అన్నీ పెరుగుతూ వచ్చినాయి. బహుశ : ఎవరయినా చూస్తే తెలుస్తుంది, ఒక దర

ఖాస్తులో నేను 15, 20 సంఘటనలు పెట్టాను. ఆదే రకంగా ఇది రెండవ వాల్యూమ్. ఇంకా ఇంత వాల్యూముకు సంబంధించిన కాగితాలు మళ్ళీ వేరే ఉన్నాయి. అంటే దా దాపు విస్తారంగా బహిరంగంగా జరుగుతున్న సంఘటన నేను చెబుతూ ఉంటే లా అండ్ ఆర్డరు చూసే బాధ్యత గలిగిన పోలీసు అధికారుల పని ఏమిటి ? ఇది తప్పో ఒప్పో ఏమి ఉన్నది అనే విచారణ చేయాలా ? ఒక శాసన సభ్యుడుగా నేను ఇస్తున్న దరఖాస్తులకు విలువ లేదన్న మాట. కాని ఒక కాంగ్రెసు (ఐ) నాయకుడో, ఒక కాంగ్రెస్ (ఐ) కార్యకర్తో ఒక గుండాయో వచ్చి ఖద్దరు వేషము వేసుకుని చెప్పినంత మాత్రాన సరిపోతుంది అన్నమాట. నేను ఇంకొక మాట చెప్పాను. అంతకు ముందు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెప్పాను. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత చెప్పాను తరువాత వెంకట్రామరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన ప్పుడు చెప్పాను, ప్రభాకరరెడ్డిగారు హోం మినిష్టరుగా ఉన్నప్పుడు చెప్పాను. జగన్నా ధరావుగారు హోంమినిష్టరుగా వచ్చినప్పుడు చెప్పాను. అయ్యా మేము దౌర్జన్యాలు చెస్తున్నామని కాంగ్రెసు నాయకులు అంటున్నారు. అటువంటప్పుడు దానికి ఒకటే పరి ష్కార మార్గము. ఓపెన్ జుడిషియల్ ఎంక్వాయిరీ మీరు పెట్టండి, బహిరంగ న్యాయ విచారణ జరపండి. నాది తప్పు అయితే నేను సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడమే కాదు. రాజీనామా ఇవ్వడంతో బాటు, క్రిమినల్ ప్రొసీజర్ కోడు ఇండియన్ పీనల్ కోడు క్రింద ఏ రకమైన శిక్షలు అయిన అనుభవించడానికి నేను సిద్ధముగా ఉన్నాను అని నేను చాలెంజీ చేస్తున్నాను. నాతో బాటు మీ మంత్రులను కూడా బోనులో ఎక్కించండి. మీ నాయకులను కూడా బోనులో ఎక్కించండి విచారించండి. నా తాప్పో మీ నాయకుల తప్పో లేక మీ పోలీసు డిపార్టు మెంట్ తప్పో తేల్చండి అంటున్నాను. నేను చెస్తున్న ఆరోపణలు చాల నిర్దుష్టముగా ఉన్నాయి. 1. నక్సలైట్లు, కాంగ్రెసు (ఐ) పోలీసులు ముగ్గురు కలిసి మా మీద దాడులు చెస్తున్నారు. పోలీసులకు ఇందులో ప్రత్య క్షమైనపాత్ర ఉన్నది అని నేను చెబుతూ వచ్చాను. ఇందులో అబద్ధము ఉంటే తేల్చండి అని అంటున్నాను. అది మీ చెతిలో ఉంది. ఆర్డరు లేయవలసిన వారు మీరు. ఆర్డరు నేను వేయలేను మీ ఇష్టము వచ్చిన అధికారిని వేయండి. ఓపెన్ ఎంక్వాయిరీ జరిపించండి. ఏ శిక్షకైనా నేను సిద్ధము అని అంటున్నాను.

ఈ రోజు యిదే నేను పునరుద్ఘాటిస్తున్నాను. అది చెయండి. లేకపోతే బాగు పడదు. ఈ నాడు కూడా బస్సులలో తిరగలేము. రైళ్ళలో ప్రయాణం చెసే పరిస్థితి లేదు, వరంగల్లు టౌన్‌లో కూడా తిరగలేని పరిస్థితి యేర్పడింది. సెషన్స్ కోర్టుతో కత్తులు, బాంబులు, పిస్టల్స్ చూపిస్తారు. కేసులు యేక పక్షంగా పెడతారు. పెట్టక పెట్టక వారి మీద కేసులు పెడితె హంతకులనె ప్రత్యక్ష సాక్షులుగా పెడతారు ఎక్క డయినా ఇట్లా ఉంటుందా ? మాకు వ్యతిరేకంగా ఉన్న కేసులు అన్నింటిలో సాక్షులను

తీసుకువచ్చి వారికి పాఠం నేర్పి మాకు శిక్షలు పడేటట్లు చేస్తారు. కోర్టులో ఏదో వకీలు చాకచక్యం వల్లనో లేక జడ్జి యొక్క విచక్షణా పుణ్యాన యేమైనా వదిలితే మేము బయటపడాలి, తప్ప మమ్ములను యిరికించడానికి పోలీసువారు చేయవలసిన ప్రయత్నం అంతా చేస్తారు, అదే సమయంలో రెండవ వైపున కేసులు కనుక ఉన్నట్లయితే పట్టించుకునే దిక్కులేదు. మొన్న 3 రోజులు క్రిందట మా కార్యకర్తయొక్క కేసు స్టేషన్స్ కోర్టులో విచారణ జరుగుతూ ఉండగా నలవెల్లి సబ్ ఇన్స్పెక్టర్ అక్కడ ఉండగా ఆయన ముందే సాక్షులకు ఈ గుండాలు కత్తులు చూపించి బెదిరిస్తూ ఉంటే ఆ సబ్ ఇన్స్పెక్టరు యేమన్నాడు అంటే ఇక్కడ మా ముందరనే కోర్టులో కత్తులు చూపించి బెదిరిస్తూ ఉంటే యిక నీవు బయటకు పోయి ఎటూ బ్రతుకుతావు అని సాక్షిని లేదు. యేమీ లేదు వెళ్లిపో అని సాక్షిని అంటారు, ఇధి బహిరంగంగా జరుగుతోంధి. నేను ఒక్కొక్క పోలీసు స్టేషన్‌లో పోలీసు అధికారి ఎవరెవరు యే రోజున యేమి చేసినారనేది వ్రాస్తున్నాను. నేను ఇప్పటికి చెబుతున్నాను. అధికారంలో ఉన్నటువంటి వారిని ప్రతిపక్షంలో ఉన్నటువంటి నేను చాలెంజ్ చేసి చేయగల్గేది ఏమిలేదు. కాని వాస్తవాన్ని చెబుతున్నాను. వ్యక్తులుగా ఈ నాడు ఓంకార్ చచ్చిపోవచ్చును, జగన్నాధరావుగారు బ్రతికి ఉండవచ్చును. చరిత్ర మాత్రం ఉంటుంది. ఎవరి హయాంలో యేమి జరిగిందనేది ఉంటుంది, నేను తీసుకువచ్చిన యే ఒక సంఘటన అబద్ధమో రుజువు పరచండి, రుజువు పరచి నాకు శిక్ష వేయండి. నన్ను అబద్దాలకోరు, దగాకోరు అనండి. ఆ పని ఎందుకు చేయరు ? నేను ఇప్పటికి బల్లగుద్ది చెబుతున్నాను. వారి పోలీసులే పక్షపాతంగా ఉంటున్నారు, నక్సలైట్లు, కాంగ్రెసు (ఐ) ఇద్దరి పేర్లతో వ్యవహరిస్తూ రాజకీయ కక్షతో మా ఉద్యమం లెకుండా నర్సంపేట యేరియాలో మా నాయకులు మిగలకుండా చంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికి 34 మందిని రెండున్నర సంవత్సరాలలో చంపినారు. 3 వేల మందిని చిత్రహింస పెట్టారు, ఇది ఒక లా అండ్ ఆర్డరేనా ? అక్కడ ఒక చోటనే కాదు. నల్గొండ పరిస్థితి యేమిటి ? మిర్యాలగూడెం తాలూకాలో అనేక గ్రామాలలో గుండాలు పోలీసులు ఇద్దరు కలిసి ఇల్లు దోచుకుంటున్నారు, ఆడవారు, ముసలివారిమీద దౌర్జన్యాలు చేస్తున్నారు. అంతే కాకుండా చిత్రహింసలు పెడుతున్నారు. రాయనపాడు, కొనగోడు ఇట్లా ఒకటి, రెండు గ్రామాలు యేమిటి అనేక గ్రామాలలో యిదే జరుగుతుంది అశ్చర్యకరమైన, లజ్జాకరమైన విషయం ఇంకొకటి ఉంది నల్గొండ బస్సు స్టేషన్‌లో పట్టపగలు మా జిల్లా నాయకుడు శ్రీనివాసరెడ్డి బస్సు యెక్కుతూ ఉంటే జనం అంతా చూస్తూ ఉండగా గొడ్డళ్ళతో నరకడం ఇధి చాలా అన్యాయం అని ఆ జిల్లా కాంగ్రెసు—(ఐ) వారిలో ఒక

సెక్షన్ వాదు అనడం, మరొక సెక్షన్ కాం|గెసు—ఐ వారు యెవరయితే యీ పని చేయించినారో వారిని గురించి పోలీసువారు నామ మా|తంకూడా విచారణ చేంయి చరు. ఇదేమిటి ? అంతే కాదు తుంగతు_ర్తి తాలూకా తొండ |గామంలో ఒక రై_తు తన కుటుంబంతో చేను పనికి పోతే అతని భార్యను ఒక దుర్మార్గుడు చెరచడానికి |పయత్నిం చినాడు. అప్పుడు ఆమె |పతిఘటించుచూ అల్లరి చేసింది. ఆమె భ_ర్త ఆ అల్లరి విని కోపం మీద ఆ దుండగుని 4 దెబ్బలు వేసినాడు. ఆ దుండ౯ లు మరి కొందరు దుండ గులను తీసుకొని వచ్చి ఆ రై_తును కొట్టించినాడు. ఆ కొట్టిన దుండగులే పోలీసు స్టేషనుకు పోయి రిపోర్టు ఇచ్చినారు. పోలీసు స్టేషన్‌కు రిపోర్టు వచ్చినప్పుడు పోలీసు వారి బాధ్యత యేమిటంటే యెవరు తప్పు చేశారు, ఆ తప్పుకు తగినట్లుగా కేసులు పెట్టి విచారణ చేయిస్తే బాగుంటుంది. అట్లా కాకుండా యెవరయితే అత్యాచారానికిగురి అయి నారో ఆయనను పట్టుకొని తుక్కు తుక్కుగా కొడతారు. ఆతని పైన హత్యా |పయ త్నం కేసు మోపటం జరిగింది. తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులలో ఉన్నటువంటి వారిని కూడా ఆ కేసులో పెట్టి వారి కోసం గాలింపులు జరుపుతూ ఉంటారు. ఇదేనా పోలీసుల నీతి ? అంతే కాదు యీ నాడు మా శాసన సభ్యులుగా ఉన్నటువంటి రాఘవ రెడ్డి గారికి యెప్పుడు మూడుతుందో యేమి జరుగుతుందో తెలియదు. హరిబండ లక్ష్మి నారాయణకు యెప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు. మల్లు స్వరాజ్యం మా ఎం.ఎల్ ఏ ఆమెను యెప్పుడు చంపుతారో తేలియకుండా ఉంది. వారికి ఇంకొక పని లేదు. జీపులలోను, కార్లలోను తుపాకులు, కత్తులు, గం|డగొడ్డళ్లు పట్టుకొని బహిరంగంగా తిరుగుతున్నారు. ఏ రోజుకు ఆ రోజు సమాచారం అందిస్తాము. కాని యెవరూ చర్య తీసుకోరు, నా అనుభవం చెబుతున్నాను. ఒక ఉన్నత పోలీసు అధికారి దగ్గరకు నేను, మల్లు స్వరాజ్యం వెళ్లి ఫలానా చోట ఒక గుండా గేంగ్ ఉంది, ఈ పోలీసులకు కనుక తెలిసినట్లయితే యీ వా_ర్త వారికి పోయి తెలుస్తుంది, కాబట్టి వెంటనే అక్కడకు పోయి వారిని పట్టుకొండి అని చెప్పినాము. కాని ఆశ్చర్యం యేమిటంటే వారిని పట్టుకోవడం దేవుడు ఎరుగు, మేము చెప్పిన సంగతి వారికి తెలిసింది. అది యెట్లా తెలిసినది ? వారికి వైర్‌లెస్ ఉందా? లేకపోతే వారికేమైన టేలివిజన్ ఉందా? అంతేకాదు నేను కూడా నర్సంపేట తాలూకాలో ముఖ్యమైన దుండగులు గురించి రహస్య సమాచారం అందిస్తే నేను అందించిన సమాచారం తీసుకుపోలు. ఆ దుండగులకు అందచేస్తారన్న మాట—పోలీసుఅధికారులు. శవాన్ని బావిలో వేస్తారు పోస్టుమార్టమ్ చేయరుపోస్టుమార్టమ్ చెయకుండా బావిలో వేశారు అని అంటే దానికి సంబంధించిన కేసును హుష్‌చేసి పార వేస్తారు. ఇటువంటివి చెప్పుకుంటూ పొతే అనేకం వున్నాయి, బహుశ ఇవి కొంతమందికి నవ్వులాటకావచ్చును. అవుతుంది. ఎందుకు కాదు? ఏ మా|తంఅయినా శాస్త్రోహస్తో మాన వత్వం కలిగి ఉండాలి ఖద్దరు గుడ్డ కాదు. మానవత్వం ఉండాలి. ఎవరయినా

నర్సంపేట వెళ్లి విచారణ చేయించండి. కాంగ్రెసు—ఐ గుండాలె, కాంగ్రెసు—ఐ నాయకుల కర్త ను, భార్యలనుయెంతమందిని చెరచారు ? కాంగ్రెసు ఐ కు సంబంధించిన ఒక ముఖ్య మైన కార్యకర్తను ఒకగుంజకు కట్టివేసి అతని ముందు అతనిభార్యను 4,5 గురు సీచులు చెరచారు, ఈ రోజు వరకు ఆయన ఒక ఫిర్యాదు కూడా చేయలేదు. పైగా ఆ నేరాన్ని మా సి.పి.ఎం. మీదకు పెట్టిండని ఇంకొకరు అంటె చాలు. నాకు బుద్ధి వచ్చింది. మన కాంగ్రెసు—ఐ వారు నా కళ్లముందే పట్టపగలు చేసిన సి.పి.ఎం మీదకు యెందుకు కేసు పెట్టాలి అని ఆయన కేసు పెట్టలేదు. వారి కాం[illegible] ఇంద్లే లూటీ చేస్తున్నారు. బిజినెస్‌లు దెబ్బతింటున్నాయి. ఈ నాడు యెవర[illegible] జేబులో 10 రూపాయలు పెట్టు కొని సాయంత్రం 6 గంటల తర్వాత బయటకు వెళ్లుతారా ? అంతే కాదు బహుశ జగన్నాధరావుగారు దూరదృష్టి కలిగిన రాజకీయ వేత్తగా ఉంటారనే ఆశతో చెబుతు న్నాను మరొక విషయం కూడా చేబుతున్నాను. రాజ్యాంగంలో యేమని ఉంది, ఏ వ్యక్తి అయినా యెక్కడికయి నా పోవచ్చును. తనకు నచ్చిన పని చేసుకోవచ్చునని అన్నారు. ఆంధ్ర ప్రాంతంలో డాక్టర్ కళాధర్, ఆయన భార్య భువనేశ్వరి వీరు గొప్ప నర్జన్లు, వీరు ప్రజలకు గొప్ప సేవ చేయడానికి ప్రజా వైద్యశాల పెట్టి వడు పుతూ ఉంటే ఒకటిన్నర సంవత్సరం తర్వాత వారు అక్కడ ఉండలేక వారి ప్రాణా లకు ముప్పు వచ్చింది. రాత్రి పూట ఆ ఆసుపత్రి నుంచి ప్రసవించిన పేషేంట్లు వస్తూ ఉంటే వారి ముఖాన టార్చి, వారి వెనుక పిరుదలను వీపుకు టార్చి వేస్తూ ఉంటారు. ఇదేనా మనుష్యులు చేసే పని ? చివరకు వారు ఆ ఆసుపత్రి ఎత్తివేసి ఇప్పుడు గుంటూరులో ఉంటున్నారు, ఇది నిజం కాదా ? ఇది యెందుకు జరుగుతోంది. తాలూకా హెడ్ క్వార్టర్‌లో పోలీసులు ఉండగా యీ సంఘటనను విచారించండి. దీనికి యెవరు బాధ్యులు అంతేకాదు కొంతమంది బిజినెస్‌ను వదలి వెళ్లిపోతున్నారు. ఇండస్ట్రీస్ పెట్టు కోవడానికి వచ్చిన వారు యీ గుండాయి జాన్ని తట్టుకోలేకపోతున్నారు. ఇంకొక విషయం యేమిటంటే బోధన్‌లో డాక్టరు, వారి పిల్లలను భార్యను హత్య చేశారు. ఈ రోజు వరకు ఆ హంతకుల పత్తాలేద్దు ఇదే కనుక చచ్చినవారు కాంగ్రెసు వారు కనుక అయితే నిజామాబాద్‌లో మా మార్క్సిస్టు పార్టిలో వారిని ఒకరినే కాదు రాష్ట్ర స్థాయిలో ఉన్న వారిని అందరిని నిలువునా కాల్చివేసేవారు

నిలబెట్టి కాల్చేవారు అని నాకు తెలుసు పోలీసు డిపార్టుమెంటు అంటే ప్రభుత్వము అంటే లా ఎండ్ ఆర్డరు కాపాడబడాలంటే ఒక పక్షంగా గూండాలను ఎగేసి ప్రజాతంత్ర ఉద్యమాలను దెబ్బతీయడానికి చేసే భాగుండదు రెండు ఉదా హరణలు చెబుతున్నాను. కొండయ్య మొన్న చచ్చాడు, హయగ్రీవాచారి పెట్టుకొని ఈ హయగ్రీవాచారి సలహా ప్రకారం ఎన్నో లెఫ్టినెంట్ మొన్న పత్రికలలో కూడా వచ్చింది. ఈ కొండయ్యగారు సక్స లైట్లను దగ్గర హత్యలు చేశారు. అందరికి తెలుసు, ఎవరయి నా, ఏనాడైనా అనాడు పోలీసులు పట్టిం

చుకొన్నారో ? మనిషి కొక ఖానూనా ? అధికార పక్షానికి ఒక ఖానూను, ప్రతి పక్షానికి ఒక ఖానూనా ? ఓంకార్‌కు ఒక ఖానూను, హయగ్రీవాచారికొక ఖానూను, అన్న మాట, ఇదేమి పద్ధతి ? నామీద హత్యా ప్రయత్నము జరిగిన సంగతి వేరు. మాటి మాటికి నేను చెప్పవలసిన పనిలేదు. మొత్తము పోలీసు యొక్క వైఖరి ఏమిటి ? నక్సలైట్లను అణచాలంటారా ? కాని మీరు ఏమి చేస్తున్నారు ? సి.పి.ఎం. దెబ్బ తీయడానికి నక్సలైట్లను ప్రభుత్వం ముట్టుకోరు, ముట్టుకోకపోగా పోలీసు అన్ని విధాల వారికి రక్షణ ఇస్తున్నది. బహిరంగంగా తుపాకులతో తిరిగినా వారిని ప్రభుత్వం ముట్టుకోరు. కాని ఒక గ్రూపు కాంగ్రెసు వాళ్ల మాటలు విని, యింకో గ్రూపుకాంగ్రెస్ వాళ్ల మీద నక్సలైట్లే దాడి చేస్తే, వెంటనే ఆతన్ని పట్టుకొని కాల్చి పారేస్తుంటారు ఏమి ఈ పద్ధతి ? ఒకసారి ఒక గ్రూపుకు వ్యతిరేకంగా ఎగవేసి ఆ రకంగా చేసిన తరువాత దేశముంటుందా ? నేను మానుకోడు తాలూకాలో పెనుమర్తి జగన్నాథం మా జిల్లా నాయకుణ్ణి గురించి మారెళ్ళ కుమారస్వామి గురించి అనేక సారులు వీరు చావక ముందు అనేక సారులు వ్రాశాను అదే కుమారస్వామి గురించి మార్చి 8 నుండి జూన్ నెలలో 8 లెటర్స్ వ్రాశాను. మూడు నాలుగు సారులు నేను వెళ్లి చెప్పాను, "వారు చంపుతారు, వారు చంపుతారు" అని. అయినప్పటికి లాభము లేక పోయింది. .....,బెల్....... అధ్యక్షా మీకు యిష్టం లేకపోతే నన్ను ఏమి చేయమంటారండి ? నేను మీ యిష్టము వచ్చినట్లు చెప్పేదా ?

శ్రీ ఎం. వీరప్ప :— ఎవరున్నారక్కడ ?

శ్రీ ఎం. ఓంకారు :— వీరప్ప గారు నిజంగా వ్యక్తిగతంగా అక్కడ లేరు. నైతికంగా అక్కడున్నారు. వారు అధికారంలో వున్నారు. మంత్రి వర్గముతో వున్నారు. ఇద్దరు మంత్రులు ఆ జిల్లాలో వున్నారు. ఆ ఇద్దరి మంత్రులలో ఒక మంత్రి దీనికి ప్రత్యక్షంగా వున్నారు. బాధ్యత వహించి చేస్తున్నారని అన్నప్పుడు బాధ్యతను స్వీకరించవలసిన ధర్మం వారిమీదవున్నదని నేనుమనవి చేస్తున్నాను. ఇవన్ని చూచినప్పుడు మనకు తెలుస్తున్నది ఏమిటి ? విజయవాడలో పట్టపగలు గుండాయిజం జరుగుతున్నది. విజయవాడలో వారు పోత్సహిస్తున్న గ్యాంగ్స్ ఏమిటో మీరే ఆలోచన చేయండి. హైదరాబాదు సిటీలో క్షేమంగా వుందా ? లేదు, ప్రభుత్వం పోలీసు డిపార్టుమెంటు మొత్తాన్ని ప్రక్షాళన చేయాలి. మన శ్రేయో రాజ్యానికి తగినట్టుగా తీర్చిదిద్దాలి.

శ్రీ సి. జగన్నాథరావు : అధ్యక్షా, పోలీసు డిపార్టుమెంటును ప్రక్షాళనం చేయాలి అనే మాటపైన కన్‌ఫ్యుజన్ అవుతుందేమో బాగుండేది. వారు స్థానిక వ్యవహారాలకు పరిమితమైనారు. అక్కడ ఏమి జరుగుచున్నదో నేను తరువాత సమాధానము

చెబుతాను. కాని అసలు దీనికి అంటే పోలీసు డిపార్టుమెంటును ఏ విధంగా ప్రక్షాళన చేయాలో వారు ఏ విధంగా సూచనలిస్తారో సెలవిస్తే మంచిది.

శ్రీ ఎం ఓంకార్ : దానికే వస్తున్నాను, తెలియనిది కాదు కదా ? అట్లాగే ఒక రాగానికి పల్లవి వుండవలసి వస్తుంది. ఒక విషయానికి ఒక సూచన చేయాలంటే జరిగిన సంఘటన చెప్పవలసి వుంటుంది.

శ్రీ సి. జగన్నాధరావు : ఇప్పటికి ఒక గంట అయింది,

శ్రీ ఎం. ఓంకార్ ; నేను 2 ఏండ్ల నుండి బాధ పడుతున్నాను. నేను ఒకడిని కాదుకదా. మొత్తము ఖమ్మం, వరంగల్, నల్గొండజిల్లాలో ప్రజాతంత్ర ఉద్యమం ఎదుర్కొంటుంది మిగిలేది ఏమి లేదు. ఎన్నడయినా, ఎక్కడయినా పార్టీ ఎవరయినా మార్తారో తప్పలేను గాని, కనీసము అక్కడ న్యాయం కోసము, ధర్మము కొసము నిల బడే వాళ్ళను లేకుండా చేసుకొంటే దాని దుష్ఫలితాలు కాంగ్రెసు వారే అనుభవించవలసి వుంటుందని హెచ్చరిస్తున్నాను. ఏ రకంగా పోలీసు డిపార్టుమెంటును యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసుకోవలెను. మొట్టమొదట సంగతి ఏమి ? ఈ ప్రభుత్వ వైఖరి లోనే ఒక మార్పు రావలెను. కేవలము కాంగ్రెసు (ఐ) పార్టి యొక్క ప్రభుత్వాలను కాపాడ టం కోసము ఈ పోలీసు డిపార్టుమెంటును ఉపయోగించుకోవాలి అనే వైఖరి. వారిలో లేకుండా పోవాలి. కేవలము భూస్వాముల పనులకు వాళ్ళను అండగా నిలబెట్టి వైఖరి పోవాలి. అవి వుందా అని జగన్నాధరావుగారు అడుగుతారు. అది 100కి 100 పాళ్లు వుందని నేను అంటున్నాను. లేదని వారు అంటారు వారు నేను ఇద్దరం అనుకుంటే లాభంలేదు. వూరిలో జనం అంతా ఏమనుకొంటున్నారో చూడండి. ఫండమెంటల్‌గా ప్రభుత్వ వైఖరిలోనే, అవగాహనలోనే మార్పు రావలెను. పోలీసు డిపార్టుమెంటును ఇండిపెండెంటుగా వుంచండి, దానిమీద అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రజా కంట్రోల్ అనేది వుంచండి. చట్ట ప్రకారం పోలీసు డిపార్టుమెంటును స్వతంత్రంగా పనిచేసే అవకాశమివ్వండి. వాళ్ళ వ్యవహారాలలో, ట్రాన్స్‌ఫర్స్ విషయంలో, ప్రమోషన్స్‌లో ఇటు త్రిప్పడం, అటు త్రిప్పడంలో రాజకీయ ప్రమేయం లేకుండా వుంచాలి. వాళ్లను స్వతంత్రంగా తన్ని చెయించండి. మంత్రుల జోక్యము లేకుండా వుంచండి. వాళ్లు చట్టానికి వ్యతిరేకంగా దిక్కరించి పోతే వాళ్ళ జుట్టుపట్టుకొని చర్య తీసుకోండి. అనే సమయంలో చెక్స్ ఎండ్ బ్యాలెన్సెస్ వుంచవలసి వుంటుంది. రాజ్యాంగ చట్టము లో లేకపోతే క్రిమినల్ ప్రొసీజరు కోడ్ గాని, ఇండియన్ పీనల్ కోడ్‌లో గాని, వేయ దగ్గ అంశాలు ఏమి వున్నాయో లేకపోతే నిర్బంధాలు ఏమున్నాయో అవి కేవలము సాధారణ పౌరులకు మాత్రమే, సంబంధము కలవి కాదు. అది పోలీసు డిపార్టు

మెంటుకుకూడ వర్తిస్తుంది, అందువల్ల చట్టప్రకారం ఎవరు ఎక్కడ ఏమీ తప్పుచేస్తారో, ఆ తప్పు వల్ల నాకు శిక్ష వస్తుంది అనే భయం పోలీసుకు వుంటే, పోలీసు ఒళ్లు దగ్గర పెట్టుకుంటారు. గర్భాందగ్గర కాల్పులు జరిగాయి. ఎవరయినా ఇంగిత జ్ఞానమున్నవారు పరిజ్ఞానమున్నవారు కనీసము పోలీసు అధికారి ఎవరూ కూడా అటువంటి సందర్భంలో జనాన్ని కాల్చి చంపరు. నలుగురిని చంపారు. ఒక ప్రయివేటు బస్సు యజమానికి జనానికి వచ్చినా తగాదా. ప్రయివేటు బస్సు యజమానిని శిక్షిస్తారు, జనానికి కావలసిన రక్షణ ఇస్తారు. అవసరమైతే శాంతి—యుతంగా నలుగురు పెద్ద మనుషులను పిలిచి సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తారు తప్ప. ఏదో చేతిలో తుపాకి వుందని కాల్చి చంపరు. అటువంటి సందర్భములో జుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి. మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి పిలువలేదు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అంటే ఇండియన్ నేషనల్ పోలీసు కమీషనర్ మొక్క మాటల్లో చెప్పాలంటే పోలీసు చేసిన అక్రమాలను అన్నిటినీ కప్పిచ్చుకునే విచారణ అనేది వాడుకలో వుంది. దానికి విలువలేదు అటువంటప్పుడు బహిరంగ గా న్యాయ విచారణకు సిద్ధము కండి. తప్పు చేసిన పోలీసు అధికారులకు శిక్ష వేయండి. ఎవరు ఏ కంప్లయింట్ యిచ్చినా దానిని తీసుకొనే అవకాశము కల్పించాలి. కొన్ని గ్రూపుల వారిని పోలీసు స్టేషన్ ఎక్కనివ్వరు. సర్కిలు ఇన్స్పెక్టరు దగ్గరకు రానివ్వరు. కొంత మందని డి. యస్. పి. దక్కరకు రానివ్వరు. ఎస్. పి. తో మాట్లాడనివ్వరు. కార్లు వేసుకొని పోయిన వాళ్ళను, ఖద్దరు డ్రెస్ వేసుకొని పోయిన వాళ్ళను, డబ్బు సంచులను అందించగలిగే వాళ్ళను రానిస్తారు ఆ పద్ధతి లేకుండా చేయాలి. పోలీసు ప్రజలలో మెలగాలి ల్యాండు సీలింగ్ చట్టాన్ని అమలు జరిపే బాధ్యతను రెవిన్యూ అధికారులతో పాటు-డా పోలీసుకు యిచ్చి, వాళ్ళను ప్రజల తరపున నిలబడమనండి. బినామి ట్రాన్సాక్షన్ పేరుతో మిగులు భూములను వేల ఎకరాలు భూస్వాములు దాచిపెట్టుకున్నారు ఆలా చేసినట్లయితే నెల లోపల మొత్తము మార్పు వస్తుంది బ్లాక్ మార్కెటర్లను బయట పెట్టేదానిలో పోలీసు సహాయం ప్రజలకు యిచ్చే ఏర్పాటు చేయాలి. కాని ఈ మధ్య ఏమి జరిగింది ? మిర్యాలగూడెం తాలూకాలో ఒక మార్కెటిర్‌ను పట్టుకొన్నందుకు ఒక వ్యక్తిని పట్టుకొని కొడితే వీపు అంతా పగిలింది. ఇది నకిరేకలు దగ్గర జరిగింది, మీరు శ్రేయోరాజ్య మనిచెప్పి, బలహీన, గిరిజన వర్గాలకు సంబధించిన చట్టాలను ఏమి చేశారు ? ఆ చట్టాలను అమలు జరపడంలో ప్రభుత్వము ప్రజలకు అండగా పోలీసులను నిలబడే ట్లు బహిరంగ అర్డరు ఇవ్వ డి. 13 (ఇ) సెక్షన్ క్రింద రక్షణ కౌలుదారుకు పట్టా అయిన భూమిని దున్ను కోవటానికి రక్షణ యివ్వండి ప్రభుత్వం ఇచ్చిన బంజరు భూమిని దున్నుకోవడానికి, మీరు చెప్పిన ఇండ్లవో, ప్లాట్లలో వుండి నివశించడానికి కోర్టు ఇచ్చిన హక్కుల ప్రకారం అనుభవించడానికి అవకాశము కల్పించండి. కోర్టులకు పోయేటందుకు కల్పించిన వీలును తీసివేసుండి, ప్రజలక కూడా క్రిమినలు ప్రొసీజరు కోడ్

అంటే ఏమిటో, ఇండియన్ పినల్ కోడ్ అంటే ఏమిటో రాజ్యాంగ చట్టమంటే ఏమిటో, ఇతర చట్టాలంటే ఏమిటో కాస్త పోలీసు అధికారులనే చెప్పమనండి, పోలీసుకు ప్రజల తోటి నిత్య సంబంధాలున్నప్పుడే, పోలీసుపై ప్రజలకు విశ్వాసము కలుగుతుంది, ఆ ప్రజలలో ఎవరు దుర్మార్గుడో, ఎవరు నీచుడో ఎవరు గుండానో తెలుసుకొనుటకు వీలు కలుగుతుంది, అట్లాకాకుండా పాక్షికంగా పోతే అది బాగుపడదు. డిపార్టుమెంటులో ఉన్నతాధికారుల సంఖ్య పెరుగుతున్నది, పోలీసుల సంఖ్య తరుగుతున్నది, పెంచవలసిన అవసరమైతే పెంచండి. ఎంత మంది డి. ఎస్. పి. లేకపోతే సర్కిలు ఇన్స్పెక్టర్సు, లేకపోతే ఎస్.ఐ. లున్నారో వారిలో ఎంతమందికి ఈ రోజున మామూలు క్రిమినలు ప్రొసీజరు కోడ్ లేక ఇండియన్ పినలు కోడ్ లోని ప్రాదమికమైన విషయాలు తెలిసి వుంటాయో అర్థము చేసుకోండి. ఇక కానిస్టేబుల్సు సంగతి అడగవలసిన సంగతి లేదు. వారికి అడల్టు ఎడ్యుకేషన్ సిస్టమ్ ఎందుకు వారికి అమలు పరచకూడదు ? ఎందుకు కానిస్టేబుల్సుకు చదువు నేర్పరు ? ఎందుకు చట్టాల మీద గ్రిప్ కానిస్టేబుల్సుకు రానివ్వరు ? వారికి ఎందుకు ప్రత్యేకమైన తరగతులు పెట్టి కానిస్టేబుల్సుకు యీ చట్టాల విషయం తెలపరు? ప్రభుత్వం పోలీసు డిపార్టుమెంటులో ప్రత్యేకమైన ఎడ్యుకేషన్ వింగు ఒకటి పెట్టి పోలీసు కానిస్టేబుల్సుకు చదువురాని వారికి యీ చట్టాలు అమలుపరచవలసిన బాధ్యత గురించి ఏ విధంగా చేయాలో చెప్పండి అట్లాకాకుండా కానిస్టేబుల్సును కేవలం మీటింగులకు హాజరు అయిన ప్రజలను తన్నడానికి మాత్రం ఉపయోగిస్తున్నారు. అటా కాకుండా వారి విధులు ఎటాగు నిర్వర్తించాలి అనేది వారికి తెలవాలి. ఓల్డ్ సిటీలో తగాదా అవుతుంటే యిక్కడనుంచి 100 మందికో 200 మందినో ఒక బెటాలియన్ను పంపించాలన్నప్పుడు హడావిడిగా వారిని ఉరకమని చెప్పడం తప్ప పాత బస్తీలో పరిస్థితులు ఎలాగ ఉన్నాయి ? అక్కడ ఏ సెక్షన్సు ఉన్నాయి ? ఏ రకంగా అక్కడ తగాదాలు వస్తున్నాయి ? ఏ రకమైన గ్రూపులు పాత బస్తీలో ఉన్నాయి ఏ విధంగా కానిస్టేబుల్సు మెలగాలి అనే సూచనలు యీ పోలీసు డిపార్టుమెంటు ఇస్తున్నారా అంటే అది ఇవ్వడంలేదు, అసలు గూండాలుగా పనిచేసేవారు తప్పుకుంటున్నారు. బజారులో నిలబడ్డ జనం ఈ పోలీసులకు కనబడుతున్నారు. అపుడు వారిని తన్ని పారేస్తారు. అందువల్ల ఈ పోలీసు డిపార్టుమెంటు ప్రజలను అణచివేసే యంత్రాంగంగా మార్చకండి, ప్రజలకు సేవ చేసే పనిముట్లుగా ఆ డిపార్టుమెంటును తీర్చి దిద్దండి. నేను నర్సంపేట గురించి లోకల్ ఇస్యూగా చెప్పడంలేదు. అది మొత్తం పోలీసు డిపార్టుమెంటుకే ఒక ఛాలెంజీ, పోలీసు డిపార్టుమెంటు తలయెత్తుకొని తిరగలేని అప్రతిష్టకరమైన, దుర్మార్గమైన సంఘటనలకు, పోలీసు డిపార్టుమెంటు విఫలతకు అక్కడ సంఘటనలు ఒక ప్రతీకగా ఉన్నాయి అందుకోసమే నర్సంపేట తాలూకాలో జరుగుతున్న నిర్బంధ విధానం మొత్తం ఆంధ్ర ప్రదేశ్లో

జరుగుతున్న ప్రజాతంత్ర ఉద్యమం యొక్క నిర్బంధంగానే భావించాలి. అదీ కాంగ్రెసు కమ్యూనిష్టు సమస్య కాదు. పోలీసు డిపార్టుమెంటుయొక్క ప్రతిష్ట నిలబడాలంటే ఆ డిపార్టుమెంటు నిష్పాక్షికంగా పనిచేయాలని మనవి చేస్తున్నాను. అది ప్రజలకు వ్యతిరేకంగా కాకుండా ప్రజలకు సేవ చేసే పని ముట్టుగా ఉపయోగపడేటట్లు ఈ ప్రభుత్వం దానిని తీర్చిదిద్దడానికి కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : తెలుగుదేశం కార్యకర్తలు ప్రొసెషన్‌గా వచ్చి ఒక మెమొరాండంను ముఖ్యమంత్రిగారికి ఇవ్వాలని వచ్చినప్పుడు వారిని కొట్టడం జరుగుతోంది. బయట లారి చార్జి అవుతోంది. హోమ్ మినిష్టరుగారి ఇంటిముందు ఇది జరుగుతోంది కాబట్టి దీని విషయంలో హోమ్ మినిష్టరుగారు సభకు వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. జగన్నాధరావు : నేను యీ హవుస్‌లోనే కూర్చున్నాను. బయట ఏమి జరుగుతున్నదో నాకు యింతవరకూ తెలియదు, తరువాత ఏమి జరిగింది చెబుతాను.

శ్రీ వూల సుబ్బయ్య : అధ్యక్షా, ఈ పోలీసు డిపార్టుమెంటు ఎలా పని చేస్తున్నది దాని విధి విధానం ఎట్లాగు ఉన్నది నేను ఒక వాక్యంలో చదివి వినిపిస్తాను. ఈ రోజు పోలీసు డిపార్టుమెంటు ఎలా పనిచేస్తున్నది నా మాటలలో కాక పోలీసు వ్యవహారంమీద సర్వే చేసిన తరువాత వెల్లడి ఆయిన ఒక ప్రధాన అంశం నేను సన్‌డే మేగజైన్‌నుంచి చదివి వినిపిస్తాను

**77./' of the population blamed the police for protecting or shielding goondas from criminal elements in the country of malpractices, such as putting up false coses, non-registration of complaints, use of third degree methods, high-handadness and illegal detentions at Police Stations.**

అధ్యక్షా, నేను దీనిని వివరించే ముందుగా కాంగ్రెసువారు ఒకసారి స్వరాజ్యమునకు పూర్వము పోలీసు విధానం ఎలా వుంది, పోలీసు దౌర్జన్యకాండకు అపుడు ఏ విధంగా ప్రజలు బలి అయినారు అపుడు ఆ బ్రిటిష్‌వారిని ఎలా విమర్శించడం జరిగింది పరిశీలించి చూస్తే ఇపుడు స్వరాజ్యం వచ్చిన తరువాత కూడా దానికి భిన్నంగా కాకుండా ఆ రోజున జరిగిన కార్యక్రమమే ఈ రోజు కూడా జరుగుతున్నట్లు, పోలీసు ఈ విధానంలో ఏమీ మార్పు లేదని తెలుస్తుంది. ఇది చాలా విచారకరమైన పరిస్థితి, దీనిని శ్రేయోరాజ్యం అంటారా ? ఇది ఆలోచన చేయవలసిన అవసరం ఇప్పుడు ఉన్నది.

This House recommands to the Government to take immediate appropriate steps to streamline the entire Police machinery in such a way as to meet the objectives of welfare State.

స్వరాజ్యం సంపాదించుకున్న తరువాత ఈ దేశాన్ని, మన రాష్ట్రాన్ని వెల్ ఫేర్ స్టేట్ గా చేసుకోవాలనుకున్నాము.కాని ఈ శ్రేయో రాజ్యంలో అనేటువంటిది మన రాష్ట్రంలో ఎలా ఉందంటే ఈ పోలీసులు జరుపుతున్న పనులుబట్టి ఆలోచన చేస్తే పోలీసువారు ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేయడం పరిపాటిగా ఉంది. ఈ రోజున కాంగ్రెసువారు అధికారంలో ఉన్నారు. అందువల్ల కాంగ్రెసువారు ఏమి చెబితే అది యీ పోలీసు డిపార్టుమెంటువారు చేస్తున్నారు. గతంలో బ్రిటిష్ వారి చేతులలో పోలీసు పరిపాలన ఏ విధంగా ఉన్నదో ఆ రోజున ఉద్యమాలు అణచివేయడానికి వారు ఏ విధంగా పోలీసు డిపార్టుమెంటును ఉపయోగించుకున్నారో అదే విధంగా ఈ రోజున కూడా స్వరాజ్యం వచ్చిన తరువాత కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది శ్రేయో రాజ్యానికి పునాది వేయడం అనిపించుకోదు. ప్రభుత్వం ఇలా పోలీసువారిని ఉపయోగించుకోవడంవల్ల చాలా అనర్థాలు జరుగుతాయి. ఒకసారి దెయ్యాన్ని లేపడం సులభమే, కాని దానిని తరువాత కంట్రోలు చేయడం చాలా కష్టము. ఇప్పుడు మన రాజ్యము సంక్షేమ రాజ్యం అంటారా ? ఈ మట్కా వ్యాపారాన్ని చదువుతున్నది ఎవరు ? గ్రామాల్లో ఈ వ్యాపారానికి మద్దతు ఇస్తున్నది ఎవరు ? ఈ పోలీసు వారే ఆ మట్కా వ్యాపారులకు అండగా ఉంటున్నారు భూస్వాములకు అండగా పిలుస్తున్నప్పుడు ఈ పోలీసు వారు ఈ కౌలుదారులకు అండగా పిలవాలన్నప్పుడు దానికి వ్యతిరేకంగా జరుగుతూ ఉంటే ఈ పేదవారిని ఎవరు రక్షించాలి, ఇపుడు భూస్వాముల వద్దనుండి డబ్బులు తీసుకొని కౌలుదారులను తొలగించడం జరుగుతున్నది. ఈ పరిస్థితులలో ఇది ఎలా శ్రేయోరాజ్యం అవుతుంది ? ఇక పరిశ్రమలలోని కార్మికులను కూడా హింసించి వా మీద లాఠిచార్జీ చేయడం జరుగుతున్నది. పారిశ్రామికవేత్తలకు పోలీసువారు అండగా ఉంటున్నారు. భారత్ బంద్ జరిగినపుడు మార్కాపురంలో ఉన్న పోలీసువారు అక్కడ ఉన్న బ్లాక్ మార్కెట్ వారితో కలిసి 200 బియ్యం బస్తాలు పేదలకు పంచమంటేఆ రగ చేయకుండా బ్లాక్ మార్కెటు చేసే వారి దగ్గరనుంచి డబ్బు తీసుకొని మమ్ములను జైలులో పెడితే ఇది శ్రేయో రాజ్యము అవుతుందా ? అంతే కాదు, వాళ్లు కూలి రేట్లకు ఆందోళన చేస్తుంటే హర్తాల్, డిమాన్ స్ట్రేషన్స్ చేస్తుంటే అన్యాయంగా వారిపై లారి చార్జీ చెయ్యడం ఇది ఏక్కడి శ్రేయోరాజ్యం యొక్క లక్షణం ? అంతేకాదు విద్యార్థులు వారికి వున్న ఉత్సాహంతో, తమకు జరుగుతున్న అన్యాయాల గురించి, పాఠ్య పుస్తకాల సప్లయ్ గురించి, హాస్టల్ వసతి గురించి, ఇస్సు చార్జీలు పెంచడం గురించి తెలియజేస్తుంటే,

వారిపై కూడా ఈ విధంగా చేస్తున్నారు, గర్భాంలో ప్రైవేటు యజమానులకు అండగా వుండి వారిని కొట్టించడం శ్రేయోరాజ్య లక్షణమా ? అని నేను అడుగుతున్నాను.

చైర్మన్ : సభ ఇంతటితో వాయిదా పడుతున్నది, తిరిగి సోమవారం ఉదయం 8,30 గం.లకు సమావేశమవుదాము.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Monday, the 12th July, 1982)